ప్రజా కలం
https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక
బుధవారం | 16-04- 2025 సంపుటి: 16 , సంచిక: 16, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/-
◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆
Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526




## గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్

### కాగ్నిజెంట్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి దుద్దిళ్ల

హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాకలం ప్రతినిధి): గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ స్థానాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగంగా 2030 నాటికి రాష్ట్ర రాజధానిలో 200 మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్ ఏ కమర్షియల్ స్పేస్ అందుబాటులోకి తీసుకు రావడమే తమ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సంయుక్తంగా నానక్‌రాంగూడలో ఏర్పాటు చేసిన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ని మంత్రి శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ గ్లోబల్ బిజినెస్ హబ్‌గా మారిందని, అందుకు అనుగుణంగానే కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ పెరిగిందన్నారు. ఢిల్లీ, చెన్నై తదితర మెట్రో నగరాల్లో డిమాండ్ తగ్గుతుంటే హైదరాబాద్‌లో కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ పెరుగుతుందని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

### పార్టీ లైన్ దాటి ఎవరూ

# మాట్లాడవద్దు

### మంత్రివర్గ విస్తరణపై ఎవరు ఏమి మాట్లాడినా ఉపయోగం ఉండదు

ఏదైనా చెప్పుకోవాలంటే అధిష్ఠానం వద్దకు వెళ్లి చెప్పుకోండి
మే 1 నుంచి 15 రోజులపాటు ఎమ్మెల్యేలతో ముఖాముఖి
మళ్లీ గెలిచేందుకు ఏం చేయాలో నివేదికలు సిద్ధం చేసుకోండి
ప్రజల్లోకి తీసుకెళ్లండి.. సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాకలం ప్రతినిధి): "మంత్రివర్గ విస్తరణపై నిర్ణయాన్ని అధిష్ఠానం ఫ్రీజ్ చేసేసింది. ఇక, దీనిపై ఎవరు ఏమి మాట్లాడినా ఉపయోగం ఉండబోదు. ఏదైనా చెప్పుకోవాలంటే అధిష్ఠానం దగ్గరకు వెళ్లి చెప్పుకోండి. అంతే తప్ప.. పార్టీ లైన్ దాటి ఎవరూ మాట్లాడవద్దు" అని కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. పార్టీ లైన్ దాటకుండా ఓపిగ్గా ఉంటే.. సమీకరణాలు కలిసొచ్చి అవకాశాలు వాటంతట అవే వస్తాయని చెప్పారు. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ మేరకు ఆయన స్పష్టత ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలోని నోవాటెల్ హొటల్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష (సీఎల్పీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి



మాట్లాడుతూ.. "ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఎక్కడికి వెళితే అక్కడ కాబోయే మంత్రి ఎవరన్నది ప్రకటించి వస్తున్నాడు. అది ఆయన పరిధిలోని అంశం కాదు. అది ఆయన స్థాయీ కాదు" అని వ్యాఖ్యానిం చారు. క్రమశిక్షణ కలిగిన నాయకులుగా పార్టీ లైన్లోనే మాట్లాడాలని, పార్టీ బతికితేనే అందరమూ బతుకుతామని స్పష్టం చేశారు. మీరు ఎవరి గురించి మాట్లాడుతున్నారో.. వారు కూడా ఏమీ చేయలేరని పార్టీ నేతలకు చెప్పారు. తాను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం పార్టీ లైన్లోనే పని చేస్తామని, పార్టీని కాదని ఏమీ చేయలేమని తేల్చి చెప్పారు.

తరువాయి 2వ పేజీలో...



### నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీలపై

# ఈడీ చార్జిషీట్

### A1 సోనియా, A2 రాహుల్‌గాంధీ

సామ్ పిట్రోడా, సుమన్ దూబేపైనా అభియోగాలు
ఇది చట్టబద్ధ పాలన
ముసుగులో ప్రభుత్వ దాడి
విపక్షంపై రాజకీయ ప్రతీకారం: కేసీ వేణుగోపాల్
నేడు దేశవ్యాప్త ఆందోళనకు కాంగ్రెస్ పిలుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: నేషనల్ హెరాల్డ్ కేసు మరోమారు జాతీయ స్థాయిలో రాజకీయంగా ఓ కుదుపు కుదిపింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు మంగళవారం ఈ కేసులో రౌస్‌అవెన్యూ ప్రత్యేక కోర్టులో చార్జిషీటు(ప్రాసిక్యూషన్ కంప్లైంట్) దాఖలు చేశారు. ఆ అభియోగపత్రాల్లో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీని ఏ1గా, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని ఏ2గా పేర్కొంది.

తరువాయి 2వ పేజీలో...




### గ్రూప్-1 ఫలితాలపై

# ఆరోపణలన్నీ అబద్ధాలే

### రాజకీయ దురుద్దేశంతో వేసిన నిందలే

25 శాతం మంది మహిళలు మెయిన్స్ రాసింది కోఠి కాలేజీలోనే
ఉర్దూ మీడియంలో రాసిన 563 మందిలో ఒక్కరికే పిలుపు:టీజీపీఎస్సీ

హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాకలం ప్రతినిధి): బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఇతర నేతలు గ్రూప్-1 ఫలితాలపై చేసిన ఆరోపణలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఖండించింది. అన్నీ రాజకీయ దురుద్దేశంతో చేసిన ఆరోపణలేనని తేల్చిచెప్పింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ ఓ ప్రకటన విడుదల చేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్న ఉద్దేశంతోనే ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు వేర్వేరు హాల్ టికెట్లు ఇచ్చామని తెలిపారు. మెయిన్స్ పరీక్షలను జీహెచ్ఎంసీ పరిధిలోనే నిర్వహించినందున అభ్యర్థుల సౌకర్యార్థం వేర్వేరుగా హాల్ టికెట్లు ఇచ్చామని వివరించారు. కోఠి మహిళా కళాశాలలో రాసిన వారికే ఉద్యోగాలు వచ్చాయన్న ఆరోపణలపై స్పందిస్తూ.. అక్కడ మహిళలకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు ఉండటంతో ఎక్కువ మందికి కోఠి కళాశాలనే పరీక్ష కేంద్రంగా కేటాయించామని చెప్పారు. మొత్తం గ్రూప్-1 మెయిన్స్ మహిళా అభ్యర్థుల్లో 25శాతం మంది కోఠి కాలేజీలోనే పరీక్షలు రాశారని వివరించారు. ఉర్దూ మీడియంలో 9మంది పరీక్ష రాస్తే ఏడుగురికి ఉద్యోగాలు వచ్చాయన్న ఆరోపణలూ అవాస్తవమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 563 మంది ఉర్దూ మీడియంలో పరీక్ష రాయగా అందులో 10 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారని చెప్పారు. వారిలో ఒక్కరినే ధృవపత్రాల పరిశీలనకు పిలిచామని కమిషన్ కార్యదర్శి స్పష్టం చేశారు. అభ్యర్థులకు ఏమైనా అనుమానాలుంటే 99667 00339 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని నవీన్ సూచించారు.

# కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యల వెనుక కుట్ర

### కేసీఆర్ సూచనలతోనే ఆ వ్యాఖ్యలు -దుబ్బాక ఎమ్మెల్యేపై కాంగ్రెస్ ఆగ్రహం

### ఎమ్మెల్యేలేమైనా సంతలో వస్తువులా? - విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం: పీసీసీ చీఫ్



హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాకలం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిందిగా బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు తమను కోరుతున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను.. ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్రకోణంగా భావిస్తున్నామని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకునే దిశగా ఆలోచిస్తామన్నారు. మంగళవారం నోవాటెల్ హొటల్‌లో నిర్వహించిన సీఎల్పీ సమావేశానికి ముందు వారు మాట్లాడారు. తొలుత పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. కొనుగోలు చేయడానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలేమైనా సంతలో వస్తువులా? అని మండిపడ్డారు. చోటా మోటా కాంట్రాక్టర్లు కూల్చితే కూలే ప్రభుత్వం తమది కాదని, ఇలాంటి వారికి భయపడబోమని చెప్పారు. తమ ఎమ్మెల్యేలకు ప్రజల సంపూర్ణ మద్దతు ఉందన్నారు. కాగా, కొత్త ప్రభాకర్‌రెడ్డి.. కేసీఆర్ ఆత్మ అని, ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో భాగంగానే ఆయన వ్యాఖ్యలు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కేసీఆర్, కేటీఆర్‌ల సూచనలతోనే ప్రభాకర్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. భూభారతిని తీసుకురావడంతోనే వారికి భయం పట్టుకుందని, గతంలో చేసిన అక్రమాలు ఎక్కడ బయటపడతాయోనని ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కాగా, తమ ప్రభుత్వంపై మొదటి నుంచీ కుట్రలు జరుగుతూనే ఉన్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి ట్రాన్స్‌పోర్టు వ్యాపారి అనుకున్నానని, కానీ.. ఆయన ఈ మధ్య జ్యోతిష్యం కూడా చెబుతున్నారని ఎద్దేవా చేశారు.

తరువాయి 2వ పేజీలో...

# అక్రమమని తెలిసీ ప్రోత్సాహం

### ఆ తర్వాత పథకాల పేరిట క్రమబద్ధీకరణ అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం, జీహెచ్ఎంసీ ప్రోత్సహిస్తున్నాయి.. హైకోర్టు ఆగ్రహం



హైదరాబాద్, ఏప్రిల్ 15: జీహెచ్ఎంసీ అధికారులు హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో చెడు సంప్రదాయానికి తెరలేపుతున్నారని.. అక్రమ నిర్మాణాల పూర్తికి అవకాశం ఇచ్చి.. ఆ తర్వాత వివిధ పథకాల పేరుతో వాటిని క్రమబద్ధీకరిస్తున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు అలాగే కొనసాగుతాయని.. ఈ విషయంలో ప్రభుత్వం, జీహెచ్ఎంసీ కొనసాగిస్తున్న విధానం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మణికొండ జాగీర్‌లో 203 నుంచి210 వరకూ ఉన్న వివిధ సర్వే నంబర్లలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని మణినగర్ కాలనీ ప్లాట్ ఓనర్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ సొసైటీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. యథాతథ స్థితి (స్టేటస్ కో) విధించింది. 2023 మార్చి 14 నాటికి సదరు భూముల్లో నిర్మాణాల పరిస్థితిపై ఫొటోలు, వీడియోలు సమర్పించాలని పేర్కొంది. అయితే, హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ అక్కడ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని.. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులు వాటిని అడ్డుకోవడం లేదని పేర్కొంటూ కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలైంది. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం తాజాగా విచారణ చేపట్టింది. కచ్చితమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ

తరువాయి 2వ పేజీలో...

### కృష్ణాలో 72 శాతం

# ఏపీకే..

### ఈ ఏడాది 715 టీఎంసీల నీటి వినియోగం

### తెలంగాణ వాడుకుంది 27.80 శాతమే



హైదరాబాద్, ఏప్రిల్ 15: కృష్ణా బేసిన్‌లో నీటి వినియోగం విషయంలో మరోసారి తెలంగాణకు మరోసారి తీవ్ర నష్టం జరిగింది. ఈ వాటర్ ఇయర్ (2024-2025)లో కూడా తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్ పెద్దఎత్తున నీటిని అధికంగా వినియోగించుకుంది. 2024 జూన్ 1 నుంచి ఈ నెల 14వ తేదీ రాత్రి వరకు రెండు తెలుగు రాష్ట్రాల నీటి వినియోగం 990.382 టీఎంసీలుగా ఉండగా.. ఇందులో 715.031 టీఎంసీలను (72.20 శాతం) ఏపీయే వాడుకున్నట్లు కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) గుర్తించింది.

తరువాయి 2వ పేజీలో...



### ప్రభుత్వాన్ని కూలిస్తే

# మాకేం వస్తుంది

- వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ.. అధికారం ఖాయం..
- త్వరలోనే రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడి నియామకం
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 15: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలిస్తే తమకేం వస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు ఉండాలని రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే స్పష్టం చేశామని, ఆ మాటకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో కిషన్‌రెడ్డి చిట్‌చాట్‌లో మాట్లాడారు. గుజరాత్ వ్యాపారులతో కలిసి బీజేపీ తమ ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర చేస్తోందంటూ కాంగ్రెస్ చేసిన ఆరోపణపై స్పందించారు.

తరువాయి 2వ పేజీలో...

### సీనియర్లను గౌరవించరా?

# కాంగ్రెస్‌లో నా స్థానమేంటి

### మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి



జగిత్యాల, ఏప్రిల్ 15 : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వంపై సీనియర్ నేత తాటిపర్తి జీవన్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. సీనియర్లను గౌరవించరా? అని ప్రశ్నించారు. 'పార్టీలో నా స్థానం ఏమిటి? సీనియారిటీకి గౌరవం పొందలేని పరిస్థితులున్నాయి. ఇది నాకు అసంతృప్తిగా ఉంది' అని ఆయన మంగళవారం జగిత్యాలలో మీడియా తో అన్నారు. 'రాష్ట్రంలో కాంగ్రెసలో రాజ్యసభ మాజీ సభ్యుడు వీ హన్మంత్‌రావు (వీహెచ్) తర్వాత నేనే సీనియర్ని.. జానారెడ్డి కూడా నా తర్వాత నాలుగేళ్లకు సభ్యత్వం తీసుకున్నారు' అని చెప్పారు. గతంలో టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి, శాసనసభాపక్ష నేతగా భట్టి విక్రమార్క స్థాయిలోనే తానూ శాసనమండలిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఒంటరిపోరాటం చేశానన్నారు. 4 దశాబ్దాలుగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని చెప్పారు. సీనియర్ నేతలు ప్రేమ్‌సాగర్‌రావు, రాజ్‌గోపాల్‌రెడ్డి పదవులు ఆశించడం తప్పుగా భావించొద్దన్నారు.

## పార్టీ లైన్ దాటి ఎవరూ

# మాట్లాడవద్దు

మొదటి పేజీ తరువాయి...

పదవి దక్కకపోయినా అద్దంకి దయాకర్ పార్టీ లైన్లోనే ఉంటూ వచ్చారని, అన్ని సమీకరణలు కలిసొచ్చి ఇటీవల ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయనకు అవకాశం దక్కిందని వివరించారు. పార్టీ లైన్లోనే ఓపిగ్గా ఉన్నందున.. ఆయనకు ఎమ్మెల్సీ ఇవ్వాలన్న భావనకు అందరూ వచ్చారని, ఆయనలాగే అందరూ పార్టీ లైన్ దాటకుండా ఓపిగ్గా ఉండాలని హితవు పలికారు.

**ఎమ్మెల్యేలను కలుస్తా..!**

వచ్చే నెల ఒకటో తేదీ నుంచి 15 రోజులపాటు పార్టీ ఎమ్మెల్యేలతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తానని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆయా నియోజక వర్గాల్లో మళ్లీ గెలవాలంటే ఏయే పనులు చేయాలో నివేదికను సిద్ధం చేసుకుని ఉండాలన్నారు. ముఖాముఖి భేటీల్లో ఆయా నివేదికలను పరిశీలించి పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. అలాగే, మే ఒకటో తేదీ నుంచి జూన్ 2 వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కార్యక్రమాలను నిర్వహించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. వాటికి తాను హాజరవుతానని, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దామని అన్నారు. ఇక, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.5 కోట్ల చొప్పున నిధులను విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సీఎల్పీ సమావేశంలో వెల్లడించినట్లు తెలిసింది. వచ్చే నెల నుంచి నిధుల విడుదల కార్యక్రమం ఉంటుందని చెప్పినట్లు సమాచారం. కాగా.. ఇటీవల ఎమ్మెల్సీలుగా ఎన్నికై సీఎల్పీ సమావేశంలో తొలిసారిగా పాల్గొన్న విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌లకు సన్మానం... అభినందన కార్యక్రమం జరిగింది. ఇక, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసలో చేరిన ఎమ్మెల్యేల్లో కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు మాత్రమే సీఎల్పీ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేషకుమార్‌గౌడ్, మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

**భారత్ సదస్సుకు రాహుల్, ప్రియాంక**

ఈనెల 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న భారత్ సదస్సుకు ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ హాజరు కానున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. సదస్సును విజయవంతం చేసే బాధ్యతను మంత్రులు తీసుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్న ఎమ్మెల్యేలకూ బాధ్యతలు అప్పగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సూచించారు.

**జపాన్‌కు రేవంత్ బృందం**

తెలంగాణకు విదేశీ కంపెనీల నుంచి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా పలు శాఖల అధికారులతో కలిసి ఆయన జపాన్ పర్యటనకు వెళ్లారు. బుధవారం నుంచి 22 వరకు ఈ బృందం జపాన్‌లో పర్యటించి, 23న ఉదయం రాష్ట్రానికి రానుంది. టోక్యో, మౌంట్ ఫుజీ, ఒసాకా, హిరోషిమాలో ముఖ్యమంత్రి బృందం పర్యటిస్తుంది. ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు, పలువురు ప్రతినిధులతో సమావేశమవుతుంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, పారిశ్రామిక సాంకేతిక సహకారంపై జపాన్ కంపెనీలతో సీఎం బృందం చర్చలు జరుపుతుంది. పర్యటనలో భాగంగా ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో–2025లో తెలంగాణ పెవెలియన్‌ను ప్రారంభిస్తారు.

**సీఎం షెడ్యూల్ ఇలా..**

జపాన్ వెళ్లేందుకు మంగళవారం సాయంత్రమే సీఎం బెంగళూరుకు వెళ్లారు. బుధవారం ఉదయానికి ఆయన జపాన్‌లోని నారిటా ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అనంతరం భారత రాయబారితో అతిథ్య భేటీలో పాల్గొంటారు.

ఏప్రిల్ 17: టోక్యోలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కో–ఆపరేషన్ ఏజెన్సీ, జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్, వివిధ సంస్థలతో నిర్వహించే సమావేశాల్లో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం తోషిబా ఫ్యాక్టరీని సందర్శిస్తారు.

ఏప్రిల్ 18: టోక్యోలో ఉన్న గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనంతరం టోక్యో గవర్నర్‌తో మర్యాదపూర్వక సమావేశమవుతారు. ఆ తర్వాత ఇండియన్ ఎంబసీ ఆధ్వర్యంలో పరిశ్రమల ప్రతినిధులతో భేటీ అవుతారు. అనంతరం టయోటా, తోషిబా, ఐసిన్, ఎన్టీటీ తదితర కంపెనీల సీఈవోలతో వేర్వేరుగా సమావేశమవుతారు. జపాన్ ఓవర్సీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టమెంట్ కార్పొరేషన్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రతినిధులతో సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సుమిదా రివర్ ఫ్రంట్‌ను సందర్శిస్తారు.

ఏప్రిల్ 19: టోక్యో నుంచి ఒసాకా వెళ్తారు. అక్కడ మౌంట్ ఫుజీ ప్రాంతాన్ని, అరకురయామా పార్క్‌ను సందర్శిస్తారు.

ఏప్రిల్ 20: ఒసాకాలోని కిటాక్యూషు సిటీకి వెళ్తారు. అక్కడి మేయర్‌తో సమావేశమవుతారు. ఎకో టౌన్ ప్రాజెక్టుకు సంబంధించిన సమావేశంలో పాల్గొంటారు. మురసాకకి రివర్ మ్యూజియం, ఎన్విరాన్‌మెంట్ మ్యూజియం అండ్ ఎకో టౌన్ సెంటర్లను సందర్శిస్తారు.

ఏప్రిల్ 21: ఒసాకాలోని యుమెషిమాలో వరల్డ్ ఎక్స్ పో–2025లో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభిస్తారు. ఆ తర్వాత బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం ఒసాకా రివర్ ఫ్రంట్‌ను సందర్శిస్తారు.

ఏప్రిల్ 22: ఒసాకా నుంచి హిరోషిమా చేరుకుంటారు. అక్కడ హిరోషిమా పీస్ మెమోరియల్‌ను సందర్శించి,గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు.ఆ తర్వాత హిరోషిమా వైస్ గవర్నర్, అసెంబ్లీ ఛైర్మన్లతో సమావేశాలు నిర్వహిస్తారు. అనంతరం హిరోషిమా జపాన్– ఇండియా చాప్టర్‌తో కలిసి బిజినెస్ లంచ్ చేస్తారు. అక్కడి నుంచి హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మజ్దా మోటార్స్ ఫ్యాక్టరీలను సందర్శిస్తారు. ఆ తర్వాత ఒసాకాలోని కాన్సాయ్ ఇంటర్నేషనల్ విమానాశ్రయంనుంచి తెలంగాణకు బయలుదేరి.. 23న ఉదయానికి హైదరాబాద్ చేరుకుంటారు.

**వడదెబ్బ మృతులకు 4 లక్షల పరిహారం**

వడగాల్పులు, వడదెబ్బల వల్ల మరణించిన వారికి రూ.4లక్షల చొప్పున పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వేసవిలో వడగాల్పులు, ఎండ తీవ్రతకు మృతి చెందే వారిని ప్రత్యేక విపత్తు కేటగిరి కింద పరిగణించి పరిహారం అందించాలని పేర్కొంటూ రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు రాష్ట్రంలో వేడి గాలుల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ఆ సమయంలో సంభవించిన మరణాలకే ఈ పరిహారం వర్తిస్తుంది. విపత్తు నిర్వహణ శాఖ మార్గదర్శకాల ప్రకారం.. కలెక్టర్, వైద్యాధికారులు.. మృతుని మరణానికి కారణాన్ని ధ్రువీకరించిన తర్వాతే బాధిత కుటుంబానికి పరిహారం మంజూరు అవుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రైతు బీమా పథకంలో నమోదైన వారు వడగాల్పుల ప్రభావం వల్ల మరణిస్తే.. ఏ పథకం కింద ఎక్కువ మొత్తం వస్తుందో దానినే అమలు చేస్తామని తెలిపారు. వాతావరణ విభాగం మార్గదర్శకాల ప్రకారం.. 45 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నా, సాధారణ ఉష్ణోగ్రతకు 5 నుంచి 7 డిగ్రీలు అదనంగా ఉష్ణోగ్రతలు నమోదైన సందర్భాల్లోనే వడదెబ్బ మరణాలుగా గుర్తిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీలపై

# ఈడీ చార్జిషీట్

మొదటి పేజీ తరువాయి...

దీనిపై కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి. కేంద్రంలోని బీజేపీ సర్కారు దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రతీకారాలకు వాడుకుంటోందని మండిపడ్డాయి. బుధవారం దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చాయి. సోనియా, రాహుల్‌పై ఏదైనా కేసులో చార్జిషీట్ దాఖలవ్వడం ఇదే మొదటిసారి. ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌ను స్వీకరించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి విశాల్‌గోగ్నే.. ఈనెల 25న అభియోగపత్రాలపై విచారణ చేపడతామని వ్యాఖ్యానించారు. ఈ చార్జిషీట్ విచారణార్హమా? కాదా? అన్నదానిపైనా ఈనెల 25న నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఇదే కేసుకు సంబంధించి ఈడీ శుక్రవారం అసోసియేట్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్)కు చెందిన రూ.700 కోట్లకు పైగా ఆస్తులను అటాచ్ చేయనున్నట్లు నోటీసులు జారీ చేసిన నాలుగు రోజుల్లోనే.. చార్జిషీట్ దాఖలు కావడం గమనార్హం..! నేషనల్ హెరాల్డ్‌ను యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తుండగా.. ఇందులో చెరో 38% చొప్పున షేర్లతో సోనియా, రాహుల్ మెజారిటీ వాటాదారులుగా ఉన్నారు. నేషనల్ హెరాల్డ్‌కు ఢిల్లీలోని బహదూర్‌షా జాఫర్ మార్గ్‌లోని ఐకానిక్ హెరాల్డ్‌హౌసతోపాటు.. ముంబై, లఖ్‌నవూల్లో ఆస్తులున్నాయి. నిజానికి భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కాలంలో ఏజేఎల్‌ను స్థాపించి, నేషనల్ హెరాల్డ్‌ను ప్రారంభించారు.

యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సోనియా, రాహుల్‌గాంధీలకు చెందినది. అయితే.. నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన ఆస్తులను సోనియా, రాహుల్ గాంధీ రూ.50 లక్షలకు యంగ్ ఇండియా కంపెనీకి బదిలీ చేశారు. ఆ ఆస్తుల వాస్తవ విలువ రూ.2 వేల కోట్లుగా ఉంటుంది. బీజేపీ మాజీ ఎంపీ సుబ్రమణ్యన్ స్వామి దీనిపై 2012లో పటియాలా హౌస్ కోర్టులో ఫిర్యాదు చేశారు. తొలుత ఐపీసీలోని సెక్షన్ల కింద కేసు నమోదైంది. 2021లో మనీల్యాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగింది. ఈడీ కంప్లైంట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్(ఈసీఐఆర్)ను నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించింది. 2022లో రాహుల్‌గాంధీ, సోనియాలకు సమన్లు జారీచేసి, విచారణను కొనసాగించింది. మంగళవారం కోర్టులో దాఖలు చేసిన అభియోగపత్రాల్లో సోనియాగాంధీని ఏ1గా, రాహుల్‌గాంధీని ఏ2గా పేర్కొంది. కాంగ్రెస్ నేత సామ్ పిట్రోడా, జర్నలిస్టు సుమన్ దూబే, యంగ్ ఇండియా కంపెనీని నిందితుల జాబితాలో చేర్చింది.

**విచారణకు హాజరైన వాద్రా**

హరియాణాలో జరిగిన భూఒప్పందంపై మనీల్యాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తున్న ఈడీ నుంచి సమన్లు రావడంతో.. రాబర్ట్‌వాద్రా మంగళవారం విచారణకు హాజరయ్యారు. ఈడీ ఆయనను దాదా పు 6 గంటల పాటు విచారించి, తిరిగి బుధవారం రావాలని ఆదేశించింది. ఈ సందర్భంగా వాద్రా మద్దతుదారులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈడీ విచారణకు ముందు వాద్రా మీడియాతో మాట్లాడుతూ.. 2008 భూలావాదేవీకి సంబంధించి ఎలాంటి అక్రమాలు లేవన్నారు.

**నేడు దేశవ్యాప్త ఆందోళనలు**

కేంద్రంలోని బీజేపీ.. దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రతీకారానికి దిగుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ మేరకు సీనియర్ నేత జైరాంరమేశ్ సహా.. పలువురు మంగళవారం ఎక్స్‌లో స్పందించగా.. బుధవారం దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనను విడుదల చేశారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై ఈడీ చార్జిషీట్‌ను దాఖలు చేయడాన్ని భారత జాతీయ కాంగ్రెస(ఐఎన్‌సీ) ముక్తకంఠంతో ఖండిస్తోందని కేసీ వేణుగోపాల్ అన్నారు. నేషనల్ హెరాల్డ్‌కు చెందిన ఆస్తులను ఏకపక్షంగా, అన్యాయంగా సీజ్ చేయడాన్ని ఖండించారు. “ఇది(తాము లేవనెత్తుతున్న అంశం) న్యాయ విధానానికి సంబంధించిన అంశం కాదు. ఈ చర్య చట్టబద్ధ పాలన(రూల్ ఆఫ్ లా)ను ముసుగుగా ధరించి, చేస్తున్న ప్రభుత్వ–ప్రాయోజిత నేరం. సోనియా, రాహుల్, ఇతర అగ్రనేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేయడమే” అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

ఈ చర్య.. ప్రజాస్వామ్యబద్ధమైన విపక్ష పార్టీపై దాడి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ చర్యలను చూస్తూ ఊరుకోబోదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యను నిరసిస్తూ బుధవారం దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టాలని ఆయన అన్ని పీసీసీలను ఆదేశించారు. అన్ని రాష్ట్రాల్లోని ఈడీ ఆఫీసులు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి...

గతేడాది దేశంలోనే అత్యధికంగా 56 శాతం వార్షిక వృద్ధి రేటు నమోదైందని శ్రీధర్‌బాబు చెప్పారు. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను వివిధ సంస్థలు లీజుకు తీసుకున్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో అమెజాన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియంట్, సిగ్నా తదితర అంతర్జాతీయ సంస్థలకు చెందిన 355 జీసీసీలు 3 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఏడాది వ్యవధిలో 70కి పైగా కొత్త జీసీసీలు హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయని అన్నారు. హైదరాబాద్‌ను జీసీసీలకు హబ్‌గా మార్చడమే కాకుండా.. వాటిని గ్లోబల్ వాల్యూ యాడెడ్ సెంటర్లుగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి.. యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

కొందరు కావాలనే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నప్పటికీ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారని వెల్లడించారు. కాగా, సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఏర్పాటు చేసిన జీసీసీలో ప్రస్తుతం 1000 మంది ఐటీ, డేటా నిపుణులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. రెండు, మూడేళ్ల వ్యవధిలో ఈ సంఖ్య రెట్టింపు అవుతుందని పేర్కొన్నారు.

# అక్రమమని తెలిసీ ప్రోత్సాహం

మొదటి పేజీ తరువాయి...

అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని.. ప్రభుత్వం, జీహెచ్ఎంసీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వ్యాఖ్యానించింది. స్టేటస్ కో విధించిన తర్వాత కూడా పలు నిర్మాణాలు పూర్తయినట్లు ఫొటోల ద్వారా స్పష్టమవుతోందని పేర్కొంది. అక్రమ నిర్మాణాలను సీజ్ చేయాలన్న ఉత్తర్వులను జీహెచ్ఎంసీ చిత్తశుద్ధితో అమలు చేయడం లేదని కోర్టు వ్యాఖ్యానించింది. అధికారులతో కుమ్మక్కై చట్టవిరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టినందుకు ‘సూపర్‌టెక్ లిమిటెడ్ వర్సెస్ ఎమరాల్డ్ కోర్ట్ ఓనర్స్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్’ కేసులో భారీ టవర్స్ కూల్చివేతకు సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేసింది. ప్రస్తుత కోర్టు ధిక్కరణ కేసులోని మణికొండ జాగీర్ భూముల్లో ఎన్ని నిర్మాణాలు ఉన్నాయి? ఎన్నింటికి అనుమతి ఉంది? అనుమతి లేకుండా ఎన్ని నిర్మాణాలు చేపట్టారు? ప్రణాళికకు విరుద్ధంగా ఎన్ని కట్టారు? అక్రమ నిర్మాణాలపై తీసుకున్న చర్యలేంటి? తాగునీరు, విద్యుత్ నిలిపివేతకు సంబంధించి ఎన్ని లేఖలు రాశారు? అక్రమ నిర్మాణాల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై ఎలాంటి చర్యలు చేపట్టారు? తదితర వివరాలు, ఫొటోలు, వీడియోలతో సమగ్ర నివేదిక సమర్పించాలని.. వచ్చే విచారణ తేదీలోపు ఈ నివేదిక సమర్పించపోతే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ కమిషనర్లు వ్యక్తిగతంగా హాజరు కావాలని ధర్మాసనం ఆదేశాలు జారీచేసింది. తదుపరి విచారణ జూలై 2కు వాయిదా వేసింది.

**కార్పొరేటర్ చెప్తే..నిర్మాణ అనుమతి నిలిపేస్తారా?: హైకోర్టు**

**కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌పై మండిపాటు**

కార్పొరేటర్ చెప్పారని నిర్మాణ అనుమతులు ఇవ్వకుండా నిలిపేయడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఓ కోర్టు ధిక్కరణ వ్యాజ్యంలో ప్రత్యక్షంగా హాజరైన కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్‌పై ఆగ్రహం వ్యక్తంచేసింది. నిబంధనల ప్రకారం ప్రాసెసింగ్ ఫీజు తీసుకుని బిల్డింగ్‌కు నిర్మాణ అనుమతి ఇవ్వాలని హైకోర్టు గతంలో ఆదేశాలు జారీచేసనప్పటికీ చర్యలు తీసుకోలేదని వీణారెడ్డి అనే మహిళ హైకోర్టులో ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు ధిక్కరణ కేసులో నోటీసులు ఇచ్చినా కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ స్పందించకపోవడంతో ప్రత్యక్షంగా హాజరుకావాలని హైకోర్టు నోటీసులు ఇచ్చింది. తాజాగా మంగళవారం ఈ పిటిషన్‌పై జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. కోర్టు ముందు హాజరైన కమిషనర్.. అందులో ప్రభుత్వ భూమి ఉందని కార్పొరేటర్ చెప్పడం వల్లే అనుమతి ఇవ్వలేదని పేర్కొనడంతో ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. కమిషనర్ వివరణకు సంతృప్తి చెందని ధర్మాసనం.. అనుమతి కోరుతున్న భూమిలో సర్వే చేపట్టి ప్రభుత్వ భూమి ఉందా? లేదా? తేల్చాలని స్పష్టంచేసింది. ఆ తర్వాత నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని ఆదేశాలు జారీచేసింది. తదుపరి విచారణ జూన్ నెలకు వాయిదా వేసింది.

# కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యల వెనుక కుట్ర

మొదటి పేజీ తరువాయి...

**ప్రభాకర్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదులు..**

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయన సొంత నియోజకవర్గం దుబ్బాకలోని తొగుటలో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ప్రభాకర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ప్రభాకర్‌రెడ్డిపై రాజద్రోహం కేసు నమోదు చేయాలంటూ తొగుట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చేగుంటలోనూ ఎమ్మెల్యేపై పోలీసులకు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. రాయపోల్‌లో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనంచేశారు. మరోవైపు ఎమ్మెల్యే కొత్త ప్రభాకరరెడ్డిని అరెస్టుచేసి విచారించాలని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు హైదరాబాద్‌లోని బేగంబజార్ పోలీ స స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**సీఎం రేవంత్‌రెడ్డికి తప్పిన ప్రమాదం**

సీఎల్పీ సమావేశానికి హాజరుకావడానికి ఎయిర్‌పోర్టులోని నోవాటెల్ హోటల్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి త్రుటిలో ప్రమాదం తప్పింది. ఆయన వెళుతున్న లిఫ్ట్ ఓవర్‌లోడ్ కారణంగా ఒక్కసారిగా కిందకు దిగింది. 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో అది మొరాయించింది. ఓవర్ లోడ్‌తో అలారం మోగడంతో అప్రమత్తమైన భద్రత , హోటల్ సిబ్బంది వెంటనే లిఫ్ట్‌లో నుంచి కొంతమంది ఎమ్మెల్యేలను కిందకి దించారు. సీఎంను వేరే లిఫ్ట్‌లో పంపించారు. కాగా, ఓవర్ లోడ్ కారణంగానే లిఫ్ట్ పైఫ్లోర్‌కు వెళ్లకుండా ఆగిపోయిందని పోలీసులు తెలిపారు. సీఎంకు, మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పారు.

# కృష్ణాలో 72 శాతం ఏపీకే..

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ కేవలం 275.350 టీఎంసీలు (27.80 శాతం) మాత్రమే వినియోగించుకున్నట్లు తేల్చింది. మరో 45 రోజుల్లో వాటర్ ఇయర్ ముగియనుండగా.. కృష్ణా బేసిన్‌లో ఎవరెంత మేర నీటిని వినియోగించారనే దానిపై కేఆర్ఎంబీ లెక్కలు తీసింది. వాస్తవానికి కృష్ణాలో చెరో 50 శాతం చొప్పున సమానంగా నీటిని పంచాలంటూ తెలంగాణ గత రెండేళ్లుగా పట్టుబడుతోంది. కానీ, దీనిపై తెలుగు రాష్ట్రాల మధ్య ఎలాంటి ఒప్పందాలు లేవు. కృష్ణా నీటి కేటాయింపులపై జస్టిస్ బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌లో విచారణ జరుగుతోంది. అయితే అప్పటిదాకా నీటి పంపిణీ అధికారాలను త్రిసభ్య కమిటీ (కృష్ణాబోర్డు సభ్య కార్యదర్శి, రెండు తెలుగు రాష్ట్రాల ఈఎన్‌సీలు)కి ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2015లో ఆ ఒక్క ఏడాదికే 63, 37% చొప్పున కృష్ణా జలాల పంపిణీకి తాత్కాలిక ఒప్పందం జరిగింది. అయితే రెండేళ్లపాటు వాటా మేరకు వినియోగం లేకపోవడంతో ఏపీ 66%, తెలంగాణ 34% చొప్పున నీటిని పంచుకున్నాయి. 2015 ఒప్పందం క్రమంగా 2022–23 దాకా కొనసాగింది. ఆ తరువాత 2023–24 వాటర్ ఇయర్‌లో నీటిని 50 శాతం చొప్పున పంచాలంటూ తెలంగాణ పట్టుబట్టింది. దీంతో నీటి వాటాను తేల్చే బాధ్యతను అపెక్స్ కౌన్సిల్ (కేంద్ర జలశక్తి శాఖ మంత్రి, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మండలి)కి కట్టబెడుతూ కృష్ణాబోర్డు తీర్మానం చేసింది. అయితే నీటి పంపిణీ బాధ్యత అపెక్స్ కౌన్సిల్‌కు లేదని, తెలుగు రాష్ట్రాలే తేల్చుకోవాలని జలశక్తి శాఖ పేర్కొంది. కానీ, త్రిసభ్య కమిటీ నిర్ణయం తీసుకోకముందే జలాశయాలు ఖాళీ అయ్యాయి.

**కేడీఎస్‌కు కొత్తగాకృష్ణా జలాల కేటాయింపు వద్దు**

కృష్ణా డెల్టా సిస్టమ్ (కేడీఎస)కు కొత్తగా కృష్ణా జలాలను కేటాయించాల్సిన అవసరం లేదని తెలంగాణ పేర్కొంది. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు నుంచి 80 టీఎంసీలు, పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా మరో 105 టీఎంసీలు, డ్రైన్లలో అదనంగా 42 టీఎంసీలు కేడీఎసకు అందుబాటులో ఉన్నాయని తెలిపింది. పైగా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తరువాత గోదావరి బేసిన్ నుంచి పెన్నా బేసిన్‌కు భారీగా నీటిని తరలించడానికి గోదావరి–బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును ఏపీ సర్కారు చేపట్టిందని నివేదించింది. ఈ మేరకు మంగళవారం జస్టిస్ బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌లో నీటి కేటాయింపులపై తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ వాదనలు వినిపించారు. పోలవరం ప్రాజెక్టు రెండు కాలువల నుంచి 10 వేల క్యూసెక్కుల దాకా నీటిని తరలించడానికి అనుమతినివ్వగా.. ఆ తర్వాత వీటి సామర్థ్యం పెంచుకున్నారని నివేదించారు. తాజాగా పోలవరం కుడి ప్రధాన కాలువ(ఆర్ఎంసీ) నుంచి రోజుకు 1.5 టీఎంసీల దాకా తరలించడానికి వీలుగా పనులు చేస్తున్నారని తెలిపారు. ఏకంగా 135 టీఎంసీలను పోలవరం నుంచి తరలించడానికి వీలుగా పనులు చేపట్టారని వివరించారు. కాగా, మరో రెండు రోజులపాటు తెలంగాణ వాదనలు వినిపించనుంది.

# ప్రభుత్వాన్ని కూలిస్తే మాకేం వస్తుంది

మొదటి పేజీ తరువాయి...

“ఇక్కడ ప్రభుత్వాన్ని కూలగొడితే మాకేం వస్తుంది? గుజరాత్ వ్యాపారులకు అక్కడేం పనిలేదా? అక్కడ వారు వ్యాపారాలు చేసుకోరా?” అని ప్రశ్నించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ కు ఘోర పరాజయం తప్పదన్నారు. భూములను అమ్మడం ద్వారానే ప్రభుత్వాన్ని నడిపే పద్ధతి తెలంగాణాలో మాత్రమే ఉందని విమర్శించారు. భూములు, మద్యం అమ్మకం, అప్పులు తీసుకురావడం ద్వారానే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని, గతంలో బీఆర్ఎస్ కూడా ఇలాగే చేసింద ని అన్నారు. మద్యం అమ్మకాల్లో దేశంలోనే మొదటిస్థానంలో తెలంగాణ ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అటవీ చట్టాలను ఉల్లంఘించి కంచ గచ్చిబౌలిలో చెట్లను నరికివేయించిందని ఆరోపించారు. అర్ధరాత్రి బుల్డోజర్లు పెట్టి చెట్లు నరికివేసిన ప్రభుత్వం తెలంగాణాలో తప్ప ఎక్కడా లేదని విమర్శించారు. తనది యంగ్ ఇండియా బ్రాండ్ అన్న సీఎం రేవంత్ ప్రకటనపై కిషన్‌రెడ్డి స్పందిస్తూ.. ఆయనది ఏ బ్రాండో వచ్చే ఎన్నికల్లో తెలుస్తుందన్నారు. తన బ్రాండ్ మాత్రం నేషనలిజమేనన్నారు. తమిళనాడులో ఎన్డీఏ కూటమి పునరుద్ధరణే తప్ప.. కొత్త పొత్తు కాదని స్పష్టం చేశారు.

**త్వరలోనే కొత్త అధ్యక్షుడు..**

రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడి నియామకం త్వరలోనే జరిగే అవకాశం ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. దక్షిణాదిన తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు కొత్త అధ్యక్షుల నియామకం జరిగిందని, ఇంకా తెలంగాణతోపాటు ఏపీ, కర్ణాటక, పుదుచ్చేరిలకు జరగాల్సి ఉందని పేర్కొన్నారు. జాతీయ పార్టీకి కూడా కొత్త అధ్యక్షుడు రానున్నారని, అయితే.. ఈ పదవికి తన పేరు మాత్రం ప్రతిపాదనలో లేదని చెప్పారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో తాము ఒంటరిగానే పోటీచేసి అధికారంలోకి వస్తామని ప్రకటించారు. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పొత్తులపై ఎలాంటి చర్చ జరగలేదని, ఈ ఎన్నికల్లో బీజేపీకి, మజ్లిస్‌కు మధ్యే పోటీ అని అన్నారు. మోదీ ప్రభుత్వం పేదలకు 5 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే దీనికి అదనంగా సన్నబియ్యం ఇవ్వాలని సవాల్ చేశారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి రాగానే సింగరేణి కార్మికుల ఆదాయ పన్నును రీయింబర్స్‌మెంట్ చేస్తామని చెప్పారు.

**ఆందోళనలు చేస్తున్నది భూ ఆక్రమణదారులే..**

భూ బకాసురులు, భూ ఆక్రమణదారులే వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. భూ ఆక్రమణదారులతోనే మజ్లిస్ పార్టీ ధర్నాలు చేయిస్తోందని మండిపడ్డారు. వక్ఫ్ బోర్డుతో ఒక్క పేద ముస్లిం కుటుంబానికైనా న్యాయం చేశారా? అని మజ్లిస్ నేతలను నిలదీశారు. వక్ఫ్ బోర్డు పేరుతో భూ దందాలు చేసేవారే ఇప్పుడు ఆందోళనలు చేస్తున్నారన్నారని అన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్లకు బిగ్‌బాస్ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ అని, ఆ రెండు పార్టీలను ఆయనే కంట్రోల్ చేస్తున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణాలో మజ్లిస్ విస్తరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, దేశమంతా ఒకవిధంగా, తెలంగాణాలో మరో విధంగా మజ్లిస్ వైఖరి ఉంటోందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో మజ్లిస్ ఎందుకు పోటీ చేయదని ప్రశ్నించారు.



## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆




# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

బుధవారం, ఏప్రిల్ 16, 2025



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మెట్ పల్లి: (కోరుట్ల) ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజాకలం) :కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో కోరుట్ల, కోరుట్ల మండలానికి సంబంధించిన రూ. 11,913,804 ఒక కోటి పంతొమ్మిది లక్షల పదమూడు వేల ఎనిమిది వందల నాలుగు రూపాయల విలువగల 119 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు వరం లాంటివి తెలిపారు. ఈ పథకాలను నిరుపేదలు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు పార్టీ కార్యకర్తలు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వరంగల్ రజతోత్సవ సభను సక్సెస్ చేయాలి

### - కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి: (కోరుట్ల) ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజాకలం): ఈ నెల 27వ తేదీన జరగబోయే రజతోత్సవ సభకు హాజరై సభను సక్సెస్ చేయాలని కోరుట్ల బీడీ కార్మికులను కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేసీఆర్ బీడీ కార్మికుల కష్టాన్ని గుర్తించి దేశంలోనే బీడీ కార్మికులకు జీవన భృతి ఇచ్చిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అని వారికి గుర్తు చేసారు.మొదట బీడీ మహిళలకు 1000 పెన్షన్ ఇచ్చుకున్నట్లు పేర్కొన్నారు. తరువాత 2000 చేసుకున్నట్లు వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వం వస్తే 4000 చేస్తుండే అని అన్నారు.కానీ దురదృష్టవశాత్తు కొందరి తప్పుడు ప్రచారాలతో కేసీఆర్ ప్రభుత్వం పోయిందని, మిగిలిన బీడీ కార్మికులకు కూడా పెన్షన్ అందించాలని ఇటీవల అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరినట్లు వివరించారు. వచ్చేది మనమే అని అందరిని ఆదుకునేది కేసీఆరే అని తెలిపారు. కోరుట్ల పట్టణంలో పలు కుల సంఘ సభ్యులను కలిసి కేసిఆర్ రజతోత్సవ హాజరై విజయవంతం చేయాలని కోరారు.మహిళలందరూ కేసీఆర్ గారిని ఆశీర్వదించడానికి ప్రతి ఒక్కరు ఈ నెల 27వ తేదీన జరగబోయే వరంగల్ సభకు రావాల్సిందిగా విన్నపించారు.

## దుబాయ్ వారధి సంఘం ఆధ్వర్యంలో పలు కుటుంబాలకు ఆర్థిక సాయం

(రాయికల్ ఏప్రిల్ 15 ప్రజా కలం ప్రతినిధి)
రాయికల్ మండలం లోని రామాజీపేట్ గ్రామానికి చెందిన పలువురి కుటుంబాలకు దుబాయ్ వారధి సంఘం అండగా నిలిచింది.గ్రామానికి చెందిన పలువురు యువకులు ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశంకి వెళ్లి కన్న ఉరికి సాయం చేయాలనే తపనతో సంఘం గా ఏర్పడి పలువురి కుటుంబాలకు, గ్రామానికి తమ వంతు సహకారం అందిస్తున్నారు. కాగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామానికి



చెందిన మైస ప్రశాంత్, మారంపెల్లి బాజయ్య అనే యువకులు మృతి చెందడంతో వారి కుటుంబానికి దుబాయ్ వారధి సంఘం సభ్యులు అండగా నిలిచారు.వారి కుటుంబ సభ్యులకు తలో 10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.కాగా గ్రామంలో సేవ,ఆద్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దుబాయ్ వారధి సంఘం సభ్యులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దశమందం వెంకటేశ్వర్లు,వాసరి రవి,మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, ఆర్మూరి నరేందర్,దుబాయ్ వారధి సంఘం సభ్యులు తోకల నరేష్,న్యవనంది రాజ్ కుమార్,న్యావనంది రవి,న్యావణంది రమేష్,తొట్లె విష్ణు యాదవ్ ,జుంబర్థి వసంత్,నాయకులు సుద్దాల నర్సయ్య,డీలర్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు.



## నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సభ్యులకు పోస్టల్ బీమా



మెట్ పల్లి: ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా కలం) పట్టణంలోని నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం కింద తపాలా శాఖ ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకున్నారు.అనంతరం ఆదిత్య బిర్లా కరీంనగర్ మేనేజర్ అనిల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ కేంద్ర ప్రభుత్వం తపాల శాఖ ద్వారా అందుబాటులోకి తెచ్చిందని వెల్లడించారు.18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల లోపు అందరికీ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఆదిత్యబిర్లా సహకారం గ్రూప్ పర్సనల్ విభాగం ఆరోగ్య బీమా పథకం కింద ఇన్సూరెన్స్ చేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రమాద బీమా 549 రూపాయలు కట్టిన వారికి పది లక్షల ఇన్సూరెన్స్ ?749 కట్టిన వారికి 15 లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ప్రమాద బీమా పథకం కింద అంగవైకల్యంతో అనారోగ్యం కు గురైన వారికి 60 వేల రూపాయలు వైద్య సహాయము ఎముకలతో కాళ్ళు యాక్సిడెంట్ విరిగితే లక్ష రూపాయల ఇన్సూరెన్స్ ఇస్తుందన్నారు.ఇన్సూరెన్స్ దారుడు అకారణంగా యాక్సిడెంట్లో మరణించిన వారి పిల్లలకు లక్ష రూపాయలు అదనంగా ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఈ ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమావేశంలో నాయి బ్రాహ్మణ సేవ సహకార సంఘం అధ్యక్షులు ముత్యాల రమేష్ మాట్లాడుతూ పోస్టల్ ఇన్సూరెన్స్ ద్వారా నిరుపేదలకు అతి తక్కువ డబ్బులతో ప్లాన్ గల ఇన్సూరెన్స్ ఉందని అందుకే మా సంఘ సభ్యులు అందుకే ఇన్సూరెన్స్ చేయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముత్యాల రమేష్ , నడికుడ పెద్ద సాయన్న , వెల్లుల సతీశ్ ,చిట్యాల సత్యనారాయణ, సమ్మెట గంగాధర్, కొదురుపాక నడిపి ముత్తయ్య , రాసమల్ల శ్రీహరి, చింతకుంట రాజ గంగారం, పసునూరి సత్యనారాయణ, మద్దూరి బాలగంగాధర్, రాచకొండ లక్ష్మణ్, చింతకుంట రవి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నిలకడగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి

### - గురుకులను సందర్శించిన జిల్లా వైద్యాధికారి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజాకలం): కోరుట్ల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మంగళవారం సందర్శించారు. కొంతమంది చిన్నారులు అస్వస్థతకు గురైన దృష్ట్యా కళాశాలలో పనిచేసి స్థానిక ఏ ఎస్ .ఎం. వారిని వెంట బెట్టుకుని అల్లమయగుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించింది.వైద్యాధికారి డాక్టర్ శివాని వారిని పరిశీలించి చికిత్స అందించారు. జ్వరంతో బాధపడుతున్న ముగ్గురు పిల్లలను కోరుట్ల ఏరియా హాస్పిటల్ కు రిఫర్ చేయగా అక్కడి వైద్యాధికారులు పరిశీలించి వారిని అడ్మిట్ చేసుకొని చికిత్స అందించారు. డాక్టర్ శివాని ఈ విషయాన్ని జిల్లా వైద్యాధికారికి తెలుపగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ కి ప్రమోద్ కుమార్ కళాశాలను సందర్శించి అక్కడ కళాశాల ప్రిన్సిపాల్ తో చర్చించి వెంటనే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయవలసిందిగా వైద్యాధికారులను ఆదేశించారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను పరీక్షించి చికిత్స అందజేశారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థుల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం టీ హబులోని ల్యాబ్ కు పంపించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకునే జాగ్రత్తల గురించి వివరించారు. పాఠశాల సెలవులు ముగిశాక విద్యార్థులు ఎండలో తిరుగకుండా పగటి సమయంలో ఆటలు ఆడకుండా ఉదయము, సాయంత్రం సమయాలలో మాత్రమే ఆటలు ఆడుకోవాల్సిందిగా సూచించారు. తప్పనిసరి పరిస్థితులలో ఎండలో వెళ్లాల్సి వచ్చినప్పుడు తలకు టోపీలు గాని, టవల్స్ గాని చుట్టుకోవాలని తెలిపాడు. వీలైనంత ఎక్కువగా మంచినీటిని తాగాలని సూచించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి కోరుట్ల లోని ఏరియా హాస్పిటల్ ను సందర్శించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత తో మాట్లాడే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపల్ అంకం సురేశ్, వైద్యాధికారులు డాక్టర్ సమీన, డాక్టర్ శివాని, హెల్త్ ఎడ్యుకేటర్ తులసి వెంకటరమణ, ఎపిడమాలజిస్ట్ వంశీ, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శ్రీధర్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్ట్ మండలంగా వెంకటాపూర్ (రామప్ప)

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### - భూభారతి చట్టం పైలెట్ ప్రాజెక్టులో భాగంగా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు



ములుగు జిల్లా ఏప్రిల్ 15 (ప్రజాకలం ప్రతినిధి)

వెంకటాపూర్(రామప్ప)మండలంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాలమేరకు ములుగు నియోజకవర్గంలోని, వెంకటాపూర్(రామప్ప) మండల కేంద్రంలో %వీ=వా% ఆఫీసు కార్యాలయం ముందు వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భూభారతి చట్టం పైలెట్ ప్రాజెక్టులో వెంకటాపూర్ మండలం ను కూడా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లామంత్రివర్యులు-సీతక్క, రెవెన్యూశాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయటం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా- %పూజజ% సభ్యులు-మల్లాడి రాంరెడ్డి,జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి లు రావడం జరిగింది. ధరణి చట్టం కారణంగా రైతులు మరియు పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు.అనవసరంగా రైతుబంధు వందల ఎకరాల భూ కబ్జాలు,అక్రమదందాలు చేస్తూ అమాయకపు ప్రజలను పిండి పిప్పిచేసిన చరిత్రను మూటకట్టుకున్నారు.కాబట్టి పేదప్రజల దృష్టిలో ఉంచుకుని పేదప్రజల అందుబాటులో ఉండేవిధంగా ఈ కొత్త చట్టాన్ని రూపొందించింది.ఇలాంటి గొప్ప నిర్ణయాన్ని తీసుకున్నందుకు ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శిలు వేముల చంద్రాకరెడ్డి,మిల్కూరి ఐలయ్య,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొంతరవేని కుమార్,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి,%చీూఖ×% జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి యూత్ మండల అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్ యాదవ్,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు-కాసిడి.శ్రీనివాస్ రెడ్డి,%జూ% సెల్ మండల అధ్యక్షులు మూడు.వీరేష్ మరియు మండలం లోని అన్ని గ్రామాల అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,బ్లాక్ నాయకులు,మండల నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లకొండ గ్రామస్తుడిని వరించిన దళిత రత్న అవార్డు....!

వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 15 ( ప్రజాకలం ప్రతినిధి:)

వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామానికి చెందిన బేగారి గాలయ్యకు దళిత రత్న అవార్డు వరించింది. సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలలో భాగంగా దళితులకు అందించిన సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రటించినట్లు బేగారి గాలయ్య మంగళవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఈ మెరకు రవీంద్రభారతిలో ఎస్సీ 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి



జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం,ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు,రామచంద్రం చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగిందన్నారు.ఈ అవార్డు తన యొక్క భాద్యతను మరింత పెంచిందని చెప్పారు.దళితులందరికి ఈ అవార్డు అంకితం చేస్తున్నట్లు వెల్లడించారు.వెనుకబడ్డ కులాల హక్కులకోసం నిరంతరం కృషిచేస్తానని చెప్పారు.నా సేవలను గుర్తించి దళిత అవార్డుకు ఎంపిక చేసి ప్రధానం చేసిన పెద్దలందరికీ, ఈ అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతిఒక్కరికి నా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## దావన్ పల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్

రాయికల్ ఏప్రిల్ 15 (ప్రజా కలం ప్రతినిధి)
రాయికల్ మండలం దావన్ పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో మంగళవారం రోజున పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బానోత్ జనని, శేఖర్



వాళ్ళ కూతురు మోక్ష శ్రీ అనే ఒక అతి తీవ్ర లోప పోషణతో గురి అవుతున్న పాప యొక్క బరువు, ఎత్తు కొలవడం జరిగింది. ఆ తర్వాత ఆ తల్లిని పాప బరువు తక్కువ ఉండడానికి కారణం తెలుసుకొని అలాంటివి మళ్లీ జరగకుండా చూడాలని సిడిపిఓ మమత తల్లులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. స్థానికంగా లభించే ఆకు కూరలు, కూరగాయలు, సీజన్ పండ్లు, చిరు దాన్యాలు, తృణ దాన్యాలు మొలకలు చేసుకొని తినాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీడీపీఓ మమత మేడం సూపర్వైసర్ సువర్ణ మేడం, పంచాయతీ సెక్రెటరీ గీతారాణి, అంగన్వాడీ టీచర్ రోజా, గర్భిణీ, బాలింతలు తల్లులు, ఇతరులు పాల్గొన్నారు.

## వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరాకి కృషి



రాయికల్ ఏప్రిల్ 15 (ప్రజా కలం ప్రతినిధి)
సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ మరియు చింతలూరు గ్రామాల్లో జగిత్యాల రూరల్ విద్యుత్ శాఖ ఏ.డి.ఈ. శ్రీ టి.సింధూర్ శర్మ మరియు వడ్డేలింగాపూర్ ఏ.ఏ.ఈ. సి. హెచ్. రాజేశం ఆధ్వర్యంలో రెండు సింగిల్ ఫేజ్ 25 కెవిఎ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ శ్రీనివాస్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ మల్లారెడ్డి, లైన్ మెన్ ఆంజనేయులు, అసిస్టెంట్ లైన్ మెన్ శ్రీనివాస్, మహేష్, వడ్డేలింగాపూర్ ప్రజా ప్రతినిధులు పాలకుర్తి రవి, రమేష్, మధు, చింతలూరు గ్రామ ప్రజా ప్రతినిధులు, అనుపురపు శ్రీనివాస్, ఓరుగంటి భూమ రావు, కదుర్ల రవి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు ను ఎన్నుకున్న సభ్యులు



గొల్లపెల్లి ఏప్రిల్ 15 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపెల్లి మండలం బీంరాజుపల్లి గ్రామంలో రెవెళ్ళ సాగర్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం కమిటీ వేశారు. ఈ కమిటీలో సంఘం అధ్యక్షులును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌడ్ సంఘం అధ్యక్షులు గా రేవెల్ల లింగయ్య గౌడ్ ఉపాధ్యక్షులు రేవెళ్ల రాయలింగు గౌడ్ కోశాధికారి రేవెల్ల నాని గౌడ్ ప్రధాన కార్యదర్శి రేవెల్ల సాగర్ గౌడ్ ఎన్నుకున్నారు.అద్యక్షుడు లింగన్న మాట్లాడుతూ గౌడ్ సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రేవెళ్ళ సత్యనారాయణ, రేవెల్ల అశోక్ గౌడ్ ,రేవెళ్ల మహేష్ గౌడ్ ,రేవెల్ల రాజు గౌడ్ , రేవెల్ల గంగయ్య గౌడ్, దాసరి తిరుపతి గౌడ్,రేవెల్ల వినోద్ గౌడ్ , రేవెల్ల గంగాధర్ గౌడ్ కాంతయ్య , రాములు గౌడ్ మల్లయ్య ,చంద్రశేఖర్ గౌడ్ లచ్చయ్య ,వెంకటేష్ గౌడ్ చందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ పాలక మండలి ఏకగ్రీవ ఎన్నిక

ఎండపల్లి, ఏప్రిల్ 15 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామం లో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి ఆలయ కమిటీని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెరవేణి రాజేశం (గురుస్వామి) ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు గా గోనె చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు గా సింహరాజు క్రాంతి, ప్రధాన కార్యదర్శి గా గంగాధరి రాజేశం, కోశాధికారి గా తీగుల్ల కృష్ణారెడ్డి,



కార్యదర్శి గా గాజుల శివలింగం, సంయుక్త కార్యదర్శి గా బూరగడ్డ లచ్చయ్య గౌడ్, ప్రచార కార్యదర్శి గా కొక్కిరాల గోపాలరావు కార్యవర్గ సభ్యులు గా గోపాల లచ్చయ్య, కుషనపెల్లి మల్లయ్య, కంది రవి, కోడిపుంజుల వెంకటేష్, పోతు రాజేందర్, పెద్ది రమేష్, ఉప్పుగండ్ల సత్యనారాయణ, వరమల్ల మల్లికార్జున్ యాదవ్, చింతల హరీష్, దుర్గం రాజమౌళి, మానుపాటి తిరుపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో గౌరవాధ్యక్షులు మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు శ్రీ అభయాంజనేయ ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మరవేణి రాజేశం గురుస్వామి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు న్యాతరి మల్లేశం తదితరులు పాల్గొన్నట్లు శ్రీ అభయాంజనేయ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజేశం తెలిపారు.

# ముర్షిదాబాద్‌లో ఏం జరుగుతోంది

వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. సెంట్రల్ బెంగాల్ జిల్లా అయిన ముర్షిదాబాద్‌లో పరిస్థితులు అదుపు తప్పాయి. ఈ హింసాత్మక ఘటనలో ముగ్గురు మరణించారు.మరణించిన వారిని ఎజాజ్ అహ్మద్ (17), హర్‌గోవింద్ దాస్ (65), చందన్ దాస్(35)గా గుర్తించినట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు చెప్పాయి.హర్‌గోవింద్, చందన్‌లు తండ్రికొడుకులని.. వీరు మేకల వ్యాపారం చేస్తూ చాలీచాలని సంపాదనతో జీవిస్తున్నారని పొరుగింటి వారు చెప్పారు.ఈ హింసాత్మక ఘర్షణల్లో పలువురికి గాయాలయ్యాయి. ఇప్పటి వరకు 150 మందిని పైగా అరెస్ట్ చేసినట్లు సీనియర్ పోలీసు అధికారి చెప్పినట్లు వార్తా సంస్థ పీటీఐ రిపోర్టు చేసింది.ప్రజలు శాంతియుతంగా ఉండాలంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోరారు. "రాజకీయ ప్రయోజనాల కోసం అల్లర్లను ప్రేరేపించవద్దు" అని తన ఎక్స్ హ్యాండిల్‌లో అభ్యర్థించారు.ఈ హింసాత్మక ఘర్షణల తర్వాత, రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని పార్టీలు మతాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఆరోపించింది.సుమారు 26 వేల మంది స్కూల్ టీచర్లు తమ ఉద్యోగాలను పోగొట్టుకున్న విషయం నుంచి ప్రజల దృష్టి మళ్లించి, ఓటు బ్యాంకును పొందేందుకు టీఎంసీనే ఈ హింసను ప్రేరేపిస్తుందని ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రత్యారోపణ చేసింది.బెంగాల్‌లో వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు.రాష్ట్రానికి తక్షణమే కేంద్ర భద్రత బలగాలను పంపించాలని కోల్‌కతా హైకోర్టు ఆదేశించింది.జిల్లాకు కేంద్ర భద్రతా బలగాలను పంపించాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి వేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది.బెంగాల్ ఉన్నతాధికారులతో కేంద్ర హోం శాఖ కార్యదర్శి మాట్లాడినట్లు వార్తా సంస్థ ఏఎన్ఐ రిపోర్టు చేసింది. అవసరమైన సాయమంతా అందిస్తామని హోం శాఖ కార్యదర్శి తెలిపినట్లు పేర్కొంది.ముర్షిదాబాద్‌లోనే 300 మంది బీఎస్ఎఫ్ సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు హోం శాఖ కార్యదర్శి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు అదనంగా బలగాలను అక్కడకు పంపించినట్లు తెలిపారు.వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ముర్షిదాబాద్ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి.ఉత్తర బెంగాల్‌ను దక్షిణ బెంగాల్‌తో అనుసంధానించే జాతీయ రహదారి 12పై ఉన్న సజూర్ మోర్ ప్రాంతంలో, ధులియాన్ మున్సిపాలిటీకి చెందిన జఫ్రాబాద్ పట్టణంలో నెలకొన్న హింసాత్మక ఘర్షణల్లో ముగ్గురు చనిపోయారు.ఈ రెండు ప్రాంతాలు బంగ్లాదేశ్ సరిహద్దులో ముర్షిదాబాద్ జంగీపూర్ సబ్‌డివిజన్‌లో ఉన్నాయి."17 ఏళ్ల ఎజాజ్ అహ్మద్‌కు సజూర్ మోర్‌లో బుల్లెట్ తగిలింది. వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. అహ్మద్ చనిపోయారు." అని బెంగాలీ వార్తా పత్రికకు ముర్షిదాబాద్‌కు చెందిన ఒక సీనియర్ జర్నలిస్ట్ చెప్పారు."శనివారం ఉదయం జఫ్రాబాద్‌లో తండ్రి, కొడుకు మృతదేహాలను గుర్తించారు. వారి శరీరాలపై గాయాల గుర్తులు ఉన్నాయి. ఈ గుర్తులు బట్టి వారు హత్యకు గురైనట్లు తెలుస్తోంది" అని తెలిపారు.అహ్మద్‌ను ఎవరు చంపారో ఇప్పటి వరకు పోలీసులు ధ్రువీకరించలేదు. దాస్ కుటుంబ సభ్యుల మరణంపైనా రకరకాల కథనాలు వస్తున్నాయి.స్వీట్ల తయారీదారు హేమంత్ దాస్ దిఘ్రీలో ఉంటుంటారు. ఇది జఫ్రాబాద్‌కు పక్కనే ఉంటుంది. తాను హర్‌గోవింద్ దాస్ ఇంటికి వెళ్లినట్లు హేమంత్ దాస్ చెప్పారు.తండ్రీకొడుకులను ఎందుకు హత్య చేశారో తెలియడం లేదని హేమంత్ దాస్ ఫోన్‌లో ఒక జర్నలిస్టుతో చెప్పారు." వారిది (దాస్ కుటుంబం) మేకల వ్యాపారం చేసే చిన్న కుటుంబం. ఎందుకు వారిని లక్ష్యంగా చేసుకున్నారో నాకు తెలియడం లేదు" అని హేమంత్ దాస్ అన్నారు.తొలుత రాళ్లు రువ్వారు. ఆ తర్వాత వారి ఇంటిపై కొందరు వ్యక్తులతో ఉన్న గుంపు దాడి చేసింది. వారిని దోచుకునేందుకు ప్రయత్నించింది. దాస్ కుటుంబం ప్రతిఘటించినప్పుడు, ఆ గుంపు వారిని కొట్టి చంపేసింది" అని హేమంత్ దాస్ చెప్పారు.రెండు వర్గాల మధ్య ఘర్షణల్లో తండ్రి, కొడుకు చనిపోయారని మరో స్థానిక జర్నలిస్టు చెబుతున్నారు.ప్రార్థనల తర్వాత నిరసనలు పెద్దఎత్తున జరిగినప్పటికీ ప్రశాంతంగా సాగాయి. జాతీయ రహదారి వైపు దాక్ బంగ్లా మోర్ వైపుగా యాంటీ-వక్ఫ్ ర్యాలీలు కొనసాగాయి. హిందువులు ఎక్కువగా ఉండే ఘోస్ పారాను దాటుతున్నప్పుడు ర్యాలీల్లో ఒకదానిలో చిన్నపాటి గొడవ జరిగింది.మొదట రాళ్లను అవతలి వర్గమే రువ్విందంటూ రెండు వర్గాలూ పరస్పరం ఆరోపించుకున్నాయి. జాతీయ రహదారిపై ఉన్న నిరసనకారులకు ఈ విషయం తెలియగానే, అల్లర్లు జరిగాయి. దుకాణాలను ధ్వంసం చేశారు." అని ఆయన చెప్పారు.ఘర్షణలలో చాలా వాహనాలు మంటల్లో కాలిపోయాయి. ఆస్తుల ధ్వంసమయ్యాయి. రతన్‌పూర్‌లోని ఆలయం, శివమందిర్ ప్రాంతంలోని మసీదును లక్ష్యంగా చేసుకుని ఈ అల్లర్లు జరిగాయి.జఫ్రాబాద్‌లో ఘర్షణలు నెలకొనడం దురదృష్టకరం. ఎందుకంటే, హిందువులు, ముస్లింలు ఇక్కడ ఎప్పుడూ శాంతియుతంగా జీవిస్తుంటారు. ఈ ఘర్షణల నుంచి ఆలయాన్ని రక్షించేందుకు రతన్‌పూర్‌లో శాంతి సమావేశాన్ని రెండు వర్గాలు ప్రతినిధులు నిర్వహించారు" అని ఒక టీచర్ తెలిపారు. 2011 జనగణన ప్రకారం, ముర్షిదాబాద్‌లో 66 శాతానికి పైగా ముస్లిం జనాభా. తాజాగా జరిగిన అన్ని ఎన్నికల్లో దాదాపు ప్రతి సీటును తృణమూల్ కాంగ్రెస్ చేజిక్కించుకుంది.ముర్షిదాబాద్‌లో ఉన్న ముగ్గురు ఎంపీలు కూడా అధికార పార్టీకి చెందినవారే. రాష్ట్ర అసెంబ్లీలో ముర్షిదాబాద్ నుంచి 22 సభ్యులు ఉండగా అందులో 20 మంది టీఎంసీకి చెందినవారే.ఉత్తర ముర్షిదాబాద్ ప్రాంతంలో ఈ హింసాత్మక ఘర్షణలు జరిగాయి. ఈ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలందరూ తృణమూల్ కాంగ్రెస్‌వారే. అంతేకాక, మొత్తం 8 మున్సిపాలిటీల్లో ఏడు ఈ పార్టీ నియంత్రణలో ఉన్నాయి. బీజేపీ ఉనికినే లేకుండా ఇంత ఎక్కువ మెజార్టీతో టీఎంసీ ఉన్నప్పటికీ, పరిస్థితి ఎలా అదుపు తప్పింది? అనేది ప్రస్తుతం మనం అడగాల్సిన ప్రశ్న" అని ముర్షిదాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు అన్నారు.'ఎందుకంటే, దుకాణాలను తగలపెట్టేటప్పుడు పోలీసులు చర్యలు తీసుకునేందుకు నిరాకరించారు. వారికి సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకోవడానికి స్థానిక అథారిటీలు నిరాకరించడంతోనే ఇలా జరిగిందని నాకు తెలిసింది." అని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల చెక్కుల పంపిణీ..

గోదావరిఖని, ఏప్రిల్ 15: (ప్రజా కలం ప్రతినిధి) హైదరాబాద్‌లోని శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర సహచర మంత్రులతో కలిసి రామగుండం శాసనసభ్యులు ఏం.ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ వర్గాలకు చెందిన మహిళా లబ్ధిదారులకు మొదటి విడతగా రూ.లక్ష విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# అధికారం లేక మతి స్థిమితం కోల్పోయి మట్లాడుతున్నారు

### - యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్



మంగపేట ఏప్రిల్ 15 (ప్రజా కలం ప్రతినిధి)

అధికారం లేక మతి స్థిమితం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ పై బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాట్లాడుతున్నారని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ అన్నారు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నరేందర్ మాట్లాడుతూ ఇటీవలే ప్రక్రుతి వైపరిత్యము వలన దురదృష్టవ శాత్తు కురిసిన వడగండ్ల వానకు మండలంలో మల్లూరు గ్రామ పంచాయతీ మొట్లగూడెం గ్రామానికి చెందిన యాలం నర్సింహారావు అనే రైతు మరణించడం చాలా బాధాకారం అని ఓ గిరిజన రైతు మరణాన్ని కూడా నిస్సిగ్గుగా రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మన్ రావు కి కొంచమైన ఆలోచన ఉండాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ అన్నారు సోమవారం విలేకరుల సమావేశములో లక్ష్మణ్ రావు ప్రభుత్వం పని తీరుపై మాట్లాడిన మాటలు సమంజసం కాదని అధికారం కోల్పోయి ఎం చేయాలో తెలియని పరిస్థితిలో మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతు ఈ విదంగా ప్రవర్తిస్తున్న మీరు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలి నాడు వరి వేస్తే ఉరి అన్న మీకు నేడు వరివేస్తే సిరి అనే మాకు చాలా తేడా ఉంధని ఆ తేడా మీకు కనపడటము లేదా అని అన్నారు నాడు మిర్చి రైతులకు జైల్లో వేసిన మీకు నేడు మిర్చి రైతులకు విత్తనాలకు సబ్సిడీలు ఇస్తున్న మాకు చాలా తేడా ఉంది అది కనపడటము లేదా అని ఇద్దేవ చేశారు ఇదే ప్రకృతి వైపరీత్యం వలన నాడు ములుగు జిల్లా లో జరిగిన సంఘటనలు గత పధేల్లు మీరు అధికారం లో ఉన్నప్పుడు కనీసం హెలికాప్టర్ పంపితే బ్రతుకుతారని మా ఆడబిడ్డ సీతక్క వేడుకున్న పంపకుండా వారి ప్రాణాలు పోవడానికి కారణమయిన మీరు అది మీరు చేసిన హత్యలుగా పరిగణిస్తారా? ఒప్పుకుంటారా..? యాలం నర్సింహారావు మరణించడం చాలా బాధాకారం అని కాని కాకులమర్రి లక్ష్మణ్ రావు చెప్పిన విదంగా అది ప్రభుత్వ హత్య ఎలా అవుద్దని నరేందర్ అన్నారు వడగండ్ల వాన వచ్చిన తెల్లారు జామునే మంత్రి సీతక్క ఆదెశాల మేరకు జిల్లా యంత్రాంగాన్ని పంపి పంట నష్టం వేసి పంట కోల్పోయినా ప్రతి ఒక్కరికి సహాయం పంట నష్టపరిహారం చేస్తామని మండల జిల్లా యంత్రాంగం మంత్రి సీతక్క చెప్పిన విషయం నిజం కాదా అని అన్నారు యాలం నర్సింహారావు ఆసుపత్రిల్లో ఉండగా వారిని పరామర్శించి దైర్యం చెప్పి వారి అన్ని ఖర్చులు ప్రభుత్వమే అధికారికంగా బరిస్తుందని చెప్పి 20 వేల ఆర్థిక సహాయం చేసిన మాట నిజం కాదా అని అన్నారు వారి మరణంతరం వారి కుటుంబానికి అంత్యక్రియలకు కొంత ఆర్థిక సహాయం చేసింది నిజం కాదా అని అన్నారు ఇవన్నీ మీ కంటికి కనపడుతలేధు ఎంతసేపు మంత్రి పేరు కాంగ్రెస్ ప్రభుత్వం పేరు తీస్కోచి ఈ తీరుగ నైనా పబ్లిసిటీ కావాలని చేస్తున్న దుష్ప్రచారాలు అని ఏద్దేవా చేశారు ఇకనైనా ఈ నీచ శవ రాజకీయాలు మానుకుంటే మంచిదని లేదంటె ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు ఈ కార్యక్రమములో మండల యూత్ ప్రదాకార్యదర్శులు చెట్టుపల్లి ,ముకుందం బాడిన ఆదినారాయణ గౌరవ అధ్యక్షులు జంగం భానుచందర్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోడ జయరాజ్ బసరికాని నాగార్జున గద్దల సాయి కప్ప ముకుందం ఎడ్ల నరేష్ మూగల చంటి కబ్బాక లక్ష్మణ్ బిలిపాటి నరేష్ నూతలకంటి రాజు భూక్య కుమార్ గోపాల నరేష్ మహేష్ లంజపల్లి రమేష్ ప్రియాకుమార్ రామచంద్రు పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ సాగులో పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ

### - జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనసూయ



మంగపేట ఏప్రిల్ 15 (ప్రజా కలం ప్రతినిధి)

మండలంలోని నర్సింహసాగర్ పామాయిల్ క్షేత్ర సమీపంలో కే ఎన్ బయోసైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో పామాయిల్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు అనసూయ, కే ఎన్ బయోసెన్స్ ఎండి సుధారెడ్డి హాజరై రైతులకు అవగాహన కల్పించారు ముందుగా పామాయిల్ తోటలో రైతులతో కలిసి క్షేత్ర పర్యటన చేసి శాస్త్రవేత్త రాజశేఖర్ రెడ్డి రైతులకు పలు చూచనలు చేశారు. ఎంత వయసులో గెలలు కత్తిరించాలి మొక్కకు సరిపడినంత నీరు అందించకపోతే వచ్చేటువంటి లోపాలు మరియు పోషకాల యాజమాన్య పద్ధతులపై ఆయన రైతులకు సవివరంగా వివరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు అనసూయ మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ రైతులకు పెద్ద ఎత్తున ప్రోత్సహకం అందిస్తుందని చిన్న పంటలతో పోలిస్తే ఆయిల్ ఫామ్ సాగు పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ అన్ని పంటలలో అయిల్ పామ్ బెస్ట్ అన్నారు. అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకొని రైతుకు లాభం చేకూర్చే పంట కావున ప్రస్తుతం సాగు రైతులు మెలకువలు పాటించి దిగుబడి పొందినట్లయితే తద్వారా ఇతర రైతులు సైతం ఇటువైపే మొగ్గుచూపుతారన్నారు. ములుగు జిల్లాలో ఆయిల్ ఫామ్ లీడింగ్ కంపెనీ ఐన కే ఎన్ బయోసైన్స్ యజమాని సుధారెడ్డి మాట్లాడుతూ పామ్ ఆయిల్ సాగులో రైతులు రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులతోనే మొక్కను పెంచాలన్నారు. ఎక్కువ ఎకరాలలో పామాయిల్ సాగయ్యేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తద్వారా ఫ్యాక్టరీ త్వరగా నెలకొల్పడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం హార్వెస్టింగ్ కి వచ్చిన గెలలను తామే కొంటామని అందుకు తగిన ఏర్పాట్లు త్వరితగతన చేయనున్నట్లు వివరించారు అనేక రకాల వ్యవసాయ పనిముట్లను సైతం తాము రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉద్యానవన శాఖ అధికారిని కోపిరి లావణ్య, కంపెనీ డైరెక్టర్ కుషల్ రెడ్డి,మేనేజర్ హేమంత్ రెడ్డి,కంపెనీ ప్రతినిధులు సాంబశివరావు అఖిల్,అనీరుద్ రైతులు ఆచంట శ్రీనివాస్,ఎట్టి పాపారావు, గంట సుబ్బారావు,ఆచంట రమేష్, ఈడుపుగంటి దేవేందర్, కడారి శ్రీను,దాట్ల శివాజీ రాజు, శ్రీరామ్ రామ్మోహన్,బాదావత్ నర్సయ్య, ఆచంట ప్రణయ్,మల్లేశం,సరెడ్డి వేణుగోపాల్, రాంబాబు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి అయ్యప్ప దేవాలయంలో ఘనంగా విషు పూజ మహొత్సవం..

గోదావరిఖని, ఏప్రిల్ 15 : (ప్రజా కలం ప్రతినిధి)

ఎన్ టి పి సి టౌన్ షిప్ హరి హర దేవాలయ ప్రాంగణం సోమవారం అయ్యప్ప నామ స్మరణతో మారుమోగింది అని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు. సోమవారం విషు సందర్భంగా శ్రీఅయ్యప్ప దేవాలయంలో రాంపల్లి వామన శర్మ ఆధ్వర్యంలో విశేషమైన పూజలు స్వామివారికి జరిగాయి అని తెలిపారు. ఉదయం గణపతి హొమం, అనంతరం అయ్యప్ప స్వామి తో పాటు ఆలయ ప్రాంగణం లోని అన్ని దేవుళ్ళకి పంచామృతాలతో అభిషేకం చేసి అలంకరణ చేశారని పేర్కొన్నారు. మధ్యాహ్నం మహా అన్న ప్రసాద వితరణ, సాయంత్రము దేవాలయ ప్రాంగణం దీపాలకరణ చేశారు. స్వామి వారిని పల్లకిలో శ్రీవేంకటేశ్వర దేవాలయం, శ్రీ దుర్గా మాత దేవాలయం గిరి ప్రదక్షణ చేసారని ఇక్కడ అర్చకులు వానమామలై రామా చార్యులు, పాపిట్ల రాజనరేంద్ర శర్మ మంగళహారతి తో స్వాగతం పలికారని తెలిపారు. అనంతరం భక్తులు సమర్పించిన రూపాయల బిళ్ళలతో శ్రీఅయ్యప్ప స్వామి కి కనకాభిషేకం జరిగింది అని, వీటి తో పాటు భక్తిశ్రద్ధలతో భజన, బ్రహ్మాండంగా పడిపూజ, దేవుడి ప్రసాదంతో పాటు అల్పాహార వితరణ జరిగింది అని అన్నారు హరిహర దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు పి సంపత్ రావు, వేగోలపు ప్రభాకర్ గురు స్వామి, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి తో కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వనవాసం వీడి జనం లోకి వసంత

### - కుటుంబ సభ్యుల చెంతకు చేరిన మావోయిస్టు వసంత...

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజాకలం) :కోరుట్ల,

ముప్పై ఏళ్ల క్రితం అజ్ఞాతంలో ఉండి ఆరు నెలల క్రితం ఛత్తీస్ ఘడ్ పోలీసులకు లొంగిపోయిన ఓ మహిళ మావోయిస్టు ఎట్టకేలకు జగిత్యాల జిల్లా కోరుట్లలోని సొంతింటికి చేరారు. వివరాల్లోకెళ్తే కోరుట్ల పట్టణానికి చెందిన పసుల రాంరెడ్డి అనే వ్యక్తి 1971లో పీపుల్స్ వార్ లో చేరారు. కొంతకాలానికి అరెస్ట్ అయి అతను జైలు జీవితం గడిపారు. జైలునుండి బయటకు వచ్చిన తర్వాత, కథలాపూర్ మండలం సిరికొండకు చెందిన వసంత అనే మహిళను వివాహం చేసుకున్నాడు. వీరికి కుమార్తె జన్మించగా భవాని అని నామకరణం చేశారు. కొంత కాలానికి కుమార్తెను ముంబైలోని బంధువులకు అప్పగించి రామిరెడ్డి తో కలిసి వసంత కూడా పీపుల్స్ వార్ లో చేరి అజ్ఞాతంలోకి వెళ్లారు. రామిరెడ్డి నాటి ఎల్లారెడ్డిపేట మండలం మద్దిమల్ల సమీపంలో 2001 సంవత్సరంలో జరిగిన ఎన్కౌంటర్ లో మృతి చెందాడు. అనంతరం వసంత అలియాస్ శాంతక్క, మమతక్కగా దండకారణ్యంలో బస్తర్ డివిజన్ కమిటీ సభ్యురాలుగా కొనసాగారు. అనారోగ్య సమస్యలతో సెప్టెంబర్ 2024 లో ఆమె ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా పోలీసులకు లొంగిపోయారు. వారిచ్చిన సమాచారంతో ప్రస్తుతం హనుమకొండ జిల్లా పరకాలలో నివసిస్తున్న ఆమె కూతురు భవాని మార్చి 10న కాంకేరి వెళ్లి తన తల్లిని చూసి భావోద్వేగానికి గురైంది, తనకు తన తల్లిని అప్పగించాలని పోలీసులకు దరఖాస్తు చేసుకుంది. కాంకేర్ పోలీసులు, ఎస్పి కృష్ణ ఈనెల 11వ తేదీన తల్లిని బిడ్డ భవానికి అప్పగించారు. భవాని తన తల్లితో కోరుట్ల కు రాగా ఇల్లు పూర్తిగా శిథిలమై పోవడంతో బంధువుల ఇంట్లో ఉన్నారు, భవాని తన భర్త రాజుతో కలిసి ప్రస్తుతం పరకాలలో



నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, తన తల్లిని తమతో పాటు పరకాలకు తీసుకెళ్ళను నట్లు భవాని తెలిపారు. వసంత పేరిట ఎనిమిది లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు కాంకేర్ పోలీసులు తెలిపారని, వసంత పేరిట ఆధార్ కార్డు లేకపోవటంతో రివార్డురావడం కష్టం అనితెలిపారని, ప్రభుత్వం ఆధార్ కార్డు మంజూరు చెయ్యాలని కోరారు. ప్రస్తుతం వసంత మలేరియా జ్వరంతో బాధపడుతున్నట్టు తెలిపారు. మొత్తానికి దండకారణ్యంలో 30 సంవత్సరాలు గడిపిన వసంత ను అమె సోదరుడు, తన కుమార్తె వద్దకు చేరుకోవడంతో తల్లి కూతుర్లు ఎంతో భావోద్వేగానికి గురయ్యారు.



### రాజీవ్ యువ వికాస్ పథకం గడువు

# ఏప్రిల్ 30వరకు పొడిగించాలి

### - సిఎం, డిప్యూటీ సిఎంలను ట్విట్టర్ ద్వారా కోరిన మద్దెల దినేష్

గోదావరిఖని, ఏప్రిల్ 15: (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాస్ పథకం ఆన్లైన్ దరఖాస్తుల గడువు సోమవారంతో ఏప్రిల్ 14న ముగుస్తుండగా మరోసారి పొడిగిస్తున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. కానీ తీరా దరఖాస్తు చేసుకుందామని సంబంధించిన వెబ్ సైట్ ఓపెన్ చేయడంతో దరఖాస్తు గడువు 14వ తేదీతో ముగిసిందని, వెబ్ సైట్ క్లోజ్ చేశామనే సమాచారంతో నిరుద్యోగుల్లో గందరగోళం ఏర్పడిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అర్హులైన ఐదు లక్షల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని,అయితే నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవడంలోని పలుసమస్యలను గుర్తించిన ప్రభుత్వం తొలుత ఈనెల 14 వరకు గడువు పొడిగించినప్పటికీ చివరి మూడు రోజుల నుండి సర్వర్ ప్రాబ్లంతో అనేక మంది నిరుద్యోగులు దరఖాస్తూ చేసుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేసారు. మరోసారి ఈ నెల 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో నిరుద్యోగులు సంతోషించారు. కానీ దరఖాస్తు చేసుకోవడానికి మీ సేవకి వెళ్లి ప్రయత్నించగా సంబంధిత వెబ్ సైట్ లో మాత్రం దరఖాస్తు గడువు ముగిసిందని ఉండడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురయ్యారని ఆయన పేర్కొన్నారు. కావున ఏప్రిల్ 30వ తేది వరకు ప్రభుత్వం పొడగించాలని, ఎలాంటి టెక్నికల్ సమస్యలు లెకుండా చూడాలని తాహసిల్దార్ కార్యాలయాలలో సిబ్బంది నిరద్యోగులను ఇబ్బందులు పేట్టకుండా చూడాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ప్రభుత్వాన్ని ఆదేశాలు జారి చేయాలని డిమాండ్ చేశారు.



## ప్రభుత్వం చిత్ర కళాకారులను ఆదుకోవాలి

### - ఘనంగా ప్రపంచ చిత్రకళా దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి,ఏప్రిల్ 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రపంచ చిత్రకళా దినోత్సవ వేడుకలు మంగళవారం ఉత్సాహంగా జరిగాయి. జిల్లాలోని పలువురు చిత్రకారులు ఈ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు చిప్పకుర్తి సత్యనారాయణ మాట్లాడుతూ చిత్రకళాకారుల యొక్క ప్రాముఖ్యతను,వారి ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. చిత్రకళ అనేది సమాజానికి అద్దం లాంటిదని. కళాకారులు తమ సృజనాత్మకతతో సమాజంలోని అందాలను, సమస్యలను,సంస్కృతిని ప్రతిబింబిస్తారని,అయితే, చాలా మంది చిత్రకారులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని,రాష్ట్ర ప్రభుత్వం చిత్ర కళాకారులను గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు మల్లెబోయిన మోహన్,ఆరెపల్లి దేవరాజ్,కొత్తూరి మోహన్, మాతంగి కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## ఉరేసుకుని మహిళ మృతి..



గోదావరిఖని, ఏప్రిల్ 15 : (ప్రజా కలం ప్రతినిధి)

ఉరేసుకుని మహిళ మృతి చెందిన సంఘటన గోదావరిఖని విఠల్ నగర్ లో జరిగింది. గోదావరిఖని వన్ టౌన్ ఎస్సై టి. శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం అందాద ఉదయం 10 గంటల సమయంలో విఠల్ నగర్ కు చెందిన ఎండీ సాజిదా (42) ఆమె తన కూతురు సానియా తన వద్ద నుండి భర్త వద్దకు వెళ్లనివ్వకుండా తనతోనే ఉండాలని, తనను విడిచిపెట్టి వెళితే ఉరివేసుకొని చనిపోతాను అని చాలాసార్లు బెదిరించింది. తన కూతురు సానియా భర్త వద్దకు వెళ్తానని బ్యాగు తీసుకుని వెళ్లగా సాజీద ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి పై రేకుల పైపుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందనీ ఎస్ఐ టి. శ్రీనివాస్ తెలిపారు. సాజిదా తల్లి మాలాన్ బి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

## ధాన్యం దళారులకమ్మి మోసపోవద్దు..

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 15( ప్రజా కలం ప్రతినిధి )

కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ రైతులకు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం



కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర ను పొందుకోవాలన్నారు. దళారులను విక్రయించి మోసాలకు గురికావద్దని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆయనతోపాటు వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, వూటూరి ప్రదీప్, కంఠం రమేష్, బద్దం గోపి, దశరథ్ రెడ్డి, డబ్బా మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగాన్ని రాసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 15 (ప్రజా కలం ప్రతినిధి)

భారత రాజ్యాంగాన్ని రాసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు జువాడి కృష్ణారావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో మంగళవారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వివరించారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అందరిని ముందుకు తీసుకువెళ్లాలని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినారున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, , సింగల్ విండో చైర్మన్ అంకతి రాజన్న, దేశెట్టి రాజిరెడ్డి, వెంకటాద్రి, పొన్నగంటి వెంకట్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి ఒక మృతి..

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 15 (ప్రజా కలం ప్రతినిధి ) మెట్పల్లి పట్టణానికి చెందిన జక్కం భూమేష్ అను అతడు అతని వద్ద పనిచేసే దగ్గరికి చెందిన చింతల సాయిలు ఇద్దరు ఉన్న ట్రాక్టర్లు తీసుకొని వస్తున్న క్రమంలో ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి జక్కం భూమేష్ అక్కడికక్కడే మృతిచెందగా సాయిలు తీవ్ర గాయాలతో బయటపడినట్లు ఎస్సై అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మెట్పల్లి పట్టణానికి చెందిన ఇరువురు ఇసుక ట్రాక్టర్ లోడ్ చేసుకొని మెట్పల్లి నుండి ఇబ్రహీంపట్నంలో దింపడానికి రేగుంట కెనాల్ నుండి వస్తుండగా ప్రమాదం జరిగి భూమేష్ మృతి చెందగా సాయిలు కుడి కాలికి తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే సాయిల్ ని చికిత్స నిమిత్తం మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుక వెళ్లారు. మృతుడి భార్య జక్కం మాధురి ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.



## అమ్మ కళ్ళు.. ఇద్దరు అందులకు వెలుగులు..

### - దుఃఖంలో కూడా కొడుకులు, కూతురు తల్లి నేత్రాలు దానం

### - ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ కు నేత్రాలు తరలింపు - కుటుంబాన్ని అభినందించిన సదాశయ ప్రతినిధులు

గోదావరిఖని, ఏప్రిల్ 15: (ప్రజాకలం ప్రతినిధి)

అమ్మ మరణించినా.. ఆమె కళ్ళు మాత్రం ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. అమ్మ కళ్ళను మట్టికో నిప్పుకో అర్పించకుండా... దుఃఖంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి మృతురాలి భర్త, కొడుకులు, కూతురు నేత్రదానం చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. గోదావరిఖనికి చెందిన సంద చంద్రకళ(60) అనే గృహిణి అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందగా, ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు మంగళవారం దానం చేసి మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించి ఆదర్శంగా నిలిచారు. స్థానిక మార్కండేయ కాలనీకి చెందిన సంద గోపతి అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి భార్య చంద్రకళ, సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి



చెందింది. ఆమె నేత్రాలను దానం చేస్తే, ఇద్దరికి చూపును ప్రసాదించవచ్చని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియషన్ ప్రదీప్ నాయక్ అవగాహన కల్పించారు. దీంతో మృతురాలి భర్త గోపతి. కొడుకులు, కోడళ్లు సాగర్-జ్యోతి, కుమార్-సౌజన్య, కూతురు, అల్లుడు స్వప్న-మధు స్పందించి ముందుకు వచ్చారు. మృతురాలి నేత్రాలను టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి, హైదరాబాద్ లోని ఎల్వీప్రసాద్ ఐ బ్యాంక్ కు తరలించారు. తల్లిని కోల్పోయిన విషాదంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు పంచడానికి నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కొడుకులు, కూతురును సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు టి. శ్రవణ్ కుమార్, లింగమూర్తి, భీష్మాచారి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, సలహాదారులు నూక రమేశ్, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్డి కవిత అనంతరాములు, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి. మల్లికార్జున్ తో సుధీర్ గౌడ్ తదితరులు అభినందించారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## 25 వసంతాల గులాబీ జాతర విజయవంతం చేయండి

### - రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, ఏప్రిల్ 15: (ప్రజా కలం ప్రతినిధి)

25 వసంతాల గులాబీ జాతరను విజయవంతం చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యుడు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా మంగళవారం 5 ఇంక్లయిన్ పట్టణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి. సగర్వంగా నిలిపింది గులాబీ జెండా అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించి, ప్రజలను కదిలించి ఉద్యమం చేయకుంటే తెలంగాణ వచ్చేది కాదని ఆయన పేర్కొన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారని, కానీ వచ్చిన అవకాశాన్ని ఆ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోక ఆగమాగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా కాపాడిందని, అధికారం కోల్పోయినా ప్రజల వెంటనే ఉంటోందని, తమకు ఓట్లు వేయలేదని ప్రజలను ఏనాడు పట్టించుకోకుండా ఉండలేదన్నారు. కేసీఆర్, బీఆర్ఎస్ ఒక్కటే ఈ రాష్ట్ర ప్రజలకు రక్షణగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి 25 వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భారీ బహిరంగ సభకి రామగుండం నియోజకవర్గం లో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు కూడా వేలాదిగా తరలిరావాలని కోరారు. 5 ఇంక్లైన్ పట్టణ అధ్యక్షులు 12వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రాకం లతా దామోదర్, 34 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జంజర్ల మౌనిక రాజు, 33 డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీష్ కుమార్, మాజీ కార్పొరేటర్ నారాయణదాసు మారుతి,మాజీ కౌన్సిలర్ కుడుదుల శ్రీనివాస్,నాయకులు చీకట్ల లక్ష్మయ్య, లక్ష్మీరాజం,మేకల నవీన్,రాస మల్ల విజేందర్, బుర్రి వెంకటి,బొడ్డు రాజేశం, గాండ్ల సునీల్ ధరణి రాములు పోరండ్ల నారాయణ,దుస్స వెంకటేష్,ఎర్రోళ్ల రాజు, లంక దాసరి హరికృష్ణ, రామరాజు అనుమల శంకర్,గుంషావలి, శ్రీహరి, శ్రీనివాస్, డిష్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### - మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపు




పెద్దపల్లి,ఏప్రిల్ 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

కార్మికలకు వ్యతిరేకంగా ఉన్నా 4 లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని కార్మిక సంఘాల జిల్లా సదస్సు మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కదారి సునీల్,ఐఎన్ టి యుసీ భూమల్ల చందర్,ఐఎఫ్ టీయు నాయకులు కె. విశ్వనాథ్,సిహెచ్ శంకర్,టియుసీఐ నాయకులు వైకుంఠం పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నట్లు ఆరోపించారు. కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని మండిపడ్డారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్ళుగా కార్మికవర్గం చేస్తున్న ఆందోళన,పోరాటాలతో లేబర్ కోడ్ల అమలు 5 ఏళ్లు ఆలస్యమైనా,ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తోందని కేంద్రంపై దుమ్మెత్తిపోశారు. 2025-26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని, సామాజిక సంక్షేమానికి మాత్రం కోతలు పెట్టిందని విమర్శించారు. సామాన్యులపై భారాలు మోపి, కార్పొరేట్ గుత్త సంస్థలకు, పెట్టుబడిదారులకు వేల కోట్ల రాయితీలు ప్రకటించిందని దుయ్యబట్టారు. ఉపాధి,నిరుద్యోగం,అధిక ధరలు,ఆకలి, అసమానతలు,ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా,ఈ సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చే ఆర్థిక విధానాలను కేంద్ర ప్రభుత్వం విచక్షణారహితంగా అమలు చేస్తున్నదని ఆగ్రహించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి నెట్టి భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకొనేందుకు కేంద్ర కార్మిక సంఘాలు,స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని తెలిపారు. ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా సంపూర్ణ మద్దతును ప్రకటించిందన్నారు.

సమ్మె రోజున గ్రామీణ బందుకు పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మికవర్గం మే 20న జరిగే సమ్మెకు సమాయత్తం కావాలని, సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు,ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు,ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్,ఏఐటియుసీ నాయకులు పూసాల రమేష్,ఐఎన్ టి యుసీ నాయకులు జె. సమ్మిరెడ్డి,ఐఎఫ్టియు భీమయ్య,అశోక్,నరేష్,టియుసిఐ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎల్పీ సమావేశంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే..



గోదావరిఖని, ఏప్రిల్ 15: (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్ లోని శంషాబాద్ నోవాటెల్‌లో మంగళవారం జరిగిన సీఎల్పీ సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణ, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పథకం, ఎస్సీ వర్గీకరణ వంటి అనేక కీలక అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు కలిసి చర్చించారు.

## ఆటో డ్రైవర్లను కడుపులో పెట్టుకుని కపాడింది కేసీఆర్..

### - బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభకు ఆటోడ్రైవర్ల 50 వేల విరాళం

### - మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ఏప్రిల్ 15: (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రం లోని ఆటో డ్రైవర్లను కడుపులో పెట్టుకుని కపాడింది మాజీ సీఎం కేసీఆర్ అని రామగుండం మాజీ శాసనసభ్యుడు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ పేర్కొన్నారు. రామగుండం మాజీ



ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు బి ఆర్ టి యు ఆటో యూనియన్ రాష్ట్ర కమిటీ వేముల మారయ్య ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ పరిధిలోని వివిధ అడ్డాల నాయకులు, సభ్యుల సహకారంతో ఈనెల 27వ తేదీన ఎల్కతుర్తి లో జరిగే కెసిఆర్ బహిరంగ సభకు 50వేల రూపాయాలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పాటు అయ్యాకా ఆటోవాలాల పరిస్థితి అగం అయ్యిందన్నారు. కేసీఆర్ నాయకత్వం లో 10 ఎళ్లు సకల వర్గాలు సంతోషంగా జీవించారని గుర్తుచేశారు. రామగుండం నియోజకవర్గం లోని ఆటోవాలాలు అందరు బిఅర్ఎస్ పార్టీ 25 ఎళ్ల పండుగకు హజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు నీలారపు రవి, రేణిగుంట్ల సురేష్,ఆయుధాల సదానందం,పసుపుల విజయ్ కుమార్,మాతంగి సురేష్, కనుకుంట్ల రాజేందర్, రమేష్, నారమళ్ళ అనిల్, నేతగాని శ్రీనివాస్, అన్నారపు నరేందర్, రాచర్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పూరి గుడిసెలలో నివసించే వారికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

### - తహసిల్దార్ కు బిజెపి నాయకుల వినతి పత్రం అందజేత

కాల్వ శ్రీరాంపూర్,ఏప్రిల్15:(ప్రజాకలం ప్రతినిధి) పూరి గుడిసెలలో నివసించే వారికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ ఎంపీటీసీ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడేపు జనార్దన్ రెడ్డి బిజెపి నాయకుల తో కలిసి కోరారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని రేషన్ షాపుల పరిధిలో ఎలాంటి ఆసరా లేని వృద్ధులకు రేషన్ బియ్యం మానవతా దృక్పథంతో ఇంటి వద్దకు వెళ్లి ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. అదేవిధంగా వృద్ధులకు పెన్షన్ మినీ బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇంటి వద్దనే అందించాలని. పూరి గుడిసెలలో నివసించే వారికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని రాజకీయ ప్రమేయం లేకుండా ఎంపిక చేయాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు లేక, మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని,ఉపాధి హామీ కూలీలకు గత రెండు నెలల కాలంగా కూలి వేతనం చెల్లించకుండా ఆలస్యం కావడంతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని,రేషన్ షాపుల ముందు గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన పథకాల ఫ్లెక్సీలను ముందు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు తాహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు ను వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తాము ఇచ్చిన వినతిపత్రంలో ని పలు సమస్యలపై తాహసిల్దార్ జగదీశ్వర్ రావు వెంటనే స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్దన్ రెడ్డి నాయకులు సల్వాల బాలకృష్ణ,ముల్కోజ్ వెంకటేశ్వర్లు,చిక్కుల శివకుమార్,బేతు కుమార్,సల్వాల బాలకృష్ణ,ఓర్పుల శ్రీనివాస్,గడ్డం అనిల్,కూసరాజు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావును అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యే

### - సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఏప్రియల్ 15

ఖమ్మం జిల్లాలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మాస్టర్ టీం ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకుంది. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో కోచ్ జివి రామిరెడ్డి దగ్గర శిక్షణ తీసుకున్న 72 సంవత్సరాల డివి శంకర్రావు గారు, గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకుని కూడా వైద్యుల పర్యవేక్షణ లో మాస్టర్ 4 విభాగంలో 83 కేటగిరీలో 60 కేజీల బరువెత్తి బంగారు పతకం సాధించిన డివి శంకర్రావును భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు మాట్లాడుతూ భద్రాచలం శాసనసభ పరిధిలోకి వచ్చే ప్రజలు అందరూ బైపాస్ సర్జరీ అయినా కానీ గోల్డ్ మెడల్ కొట్టిన డీవీ శంకర్రావు గారిని ఆదర్శంగా తీసుకుని, తమకు అనారోగ్య సమస్యలు వున్నాయి అని చెప్పి వైద్యుల పర్యవేక్షణ లో రోజూ చేసే వ్యాయామానికి దూరంగా ఉండి మరింత అనారోగ్యం కు గురికావొద్దని తెలిపారు.బైపాస్ చేయించుకున్న వ్యక్తితో గోల్డ్ మెడల్ కొట్టించిన జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని మరియు అసోసియేషన్ సభ్యులను కూడా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డా. శివరామకృష్ణ ప్రసాద్, ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ వృత్తి బాధ్యతతో నిర్వహించాలి

### - డా..ఎల్.భాస్కర్, జిల్లా వైద్యశాఖ అధికారి

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఏప్రియల్ 15

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాలలో జరిగిన 'థ్యాంక్స్ గివింగ్' %ఁ% ఫేర్వెల్ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యశాఖ అధికారి డా.ఎల్. భాస్కర్ మాట్లాడుతూ. నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని, అంకిత భావం, బాధ్యతతో నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని, నైపుణ్యత పెంచుకుని విదేశాలకు వెళ్ళుటకు నర్సింగ్ విద్యార్థినులు చొరవ చూపాలని ఆయన తెలియజేశారు. క్యాంపస్ సెలక్షన్స్లు 45 మంది విద్యార్థులు ఎంపికైనారు. ఈ సందర్భంగా మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా౹౹ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ బిఎస్సీ(నర్సింగ్) కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించి, 45 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని, కిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ నందు 22 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనారు. మరియు భాస్కర మెడికల్ హాస్పిటల్ హైదరాబాద్లో 23 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపినారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మేము మారుమూల గిరిజన ప్రాంతంలోని అతి నిరుపేద కుటుంబాల నుండి



వచ్చి నర్సింగ్ విద్యను అభ్యసించి ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా౹౹ఎస్.ఎల్.కాంతారావు గారికి, కళాశాల యాజమాన్యానికి, కిమ్స్ హాస్పిటల్, భాస్కర హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్. ఎల్. కాంతారావు, డా.బి.సుబ్బరాజు, ఎన్.ఎన్వి రామారావు, డా౹౹ఎం.వి. కోటిరెడ్డి, డా౹౹ఎంపుల్లయ్య, డా౹౹ఎ చైతన్య డిప్యూటీ డిఎం %ఁ% హెచ్, డా౹౹ఎ.సంతోష్, డా౹౹ఎ వి. రాజశేఖర్, టి. సిద్ధులు, సీతారామిరెడ్డి, గోళ్ళ భూపతిరావు, చావా లక్ష్మీనారాయణ, వై. సూర్యనారాయణ, పల్లంటి దేశప్ప, వి.కామేశ్వరరావు, రాజు, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుక్కునూరు బాలుడికి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు

### - సంగీతంలో ఒకేసారి 18 దేశాల విద్వాంసులతో పాల్గొన్న ఏజెన్సీ బాలుడు

### - పలువురి ప్రముఖులు ప్రశంసలు

ప్రజాకలం ప్రతినిధి కుక్కునూరు ఏప్రిల్ 15



కొన్ని కొన్ని సంఘటనలు అనుకోకుండా జరిగిపోతాయి. కొన్ని కొన్ని సంఘటనలు ఎన్నో ఏళ్ళు తపస్సు చేసినా అలానే మిగిలిపోయిన చరిత్రలు ఉన్నాయి. గిన్నీస్ బుక్ లో పేరు అంటే అది ఊహకు అందని విషయమని ప్రయత్నాలు కూడా చేయరు కానీ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో మన ఏజెన్సీ చిన్నోడు పేరు నమోదు చేసుకోవడం పలువుర్ని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. విషయానికి వొస్తే ఏలూరు జిల్లా లోని కుక్కునూరు మండలం పెదరావిగూడెం పంచాయితీలోని వెంకటాపురం గ్రామంలో శెట్టి గోపి, మేరీ గ్రేస్ దంపతుల చిన్న కుమారుడు మోక్షిత్ రిషి నిహార్ సంగీతంలో వరల్డ్ రికార్డ్ తో పాటు గిన్నిస్ బుక్ లో పేరు నమోదు చేసుకోవడం జరిగింది. గత 6 నెలల వ్యవధికాలంలో అగస్టీన్ దండంగి సారథ్యంలో సంగీతం (కీ బోర్డ్ )లో మెలకువలు నేర్చుకొని వరల్డ్ గిన్నీస్ బుక్ ఆఫ్ అసోసియేషన్ వారిని సంప్రదించి వారిదగ్గర సమ్మతి పత్రం పొందే అంతవరకు ఓపికతో ఉండి ఒకేసారి ప్రపంచంలో 18 దేశాల సంగీత విద్వాంసులు ఒకేసారి మ్యూజిక్ ప్లే చేసి గిన్నిస్ లో పేరు లిఖించుకోవడం జరిగింది. ఇటువంటి అసాధ్యమైనవి సాధ్యం చేసి పలువురి ప్రశంసలు పొందుతున్న విద్యార్థి మోక్షిత్ రిషి నిహార్.

## ఘనంగా దిశా రిపోర్టర్ జన్మదిన వేడుక

### - కూసుమంచి ప్రెస్ క్లబ్ లో రిపోర్టర్ జన్మదిన వేడుకలు

### - రిపోర్టర్ సతీష్ కు శుభాకాంక్షలు తెలిపిన తోటి విలేకరులు



పాలేరు ఏప్రిల్ 15( ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండల కేంద్రంలోని మంగళవారం కూసుమంచి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో దిశ దినపత్రిక విలేఖరి కొలికపొంగు సతీష్ జన్మదిన వేడుకలను తోటి జర్నలిస్ట్ ఘనంగా జరుపుకున్నారు. ఆయన జన్మదినం పురస్కరించుకొని మండల విలేకరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జర్నలిస్టు కే. సతీష్ కు శాలువాతో సన్మానించి స్వీటు తినిపించారు. ఆయురారోగ్యాలు సిద్ధించాలని నిండు నూరేళ్ళ వర్ధిల్లాలని మండల విలేకరులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య, కోశాధికారి గరికె. నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు సారబుడ్ల గోవిందరెడ్డి, కార్యదర్శులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు, మేడవరపు రాంబ్రహ్మం, ప్రచార కార్యదర్శి కొండా శ్రీనివాసరావు, పోతం నాగార్జున, కమిటీ సభ్యులు మాతంగి భార్గవ్, వేముల జనార్దన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరి వీరభద్రం, ఉమా నాయక్, సతీష్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం భీమిరెడ్డి

### - కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో 76మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పాలేరు ఏప్రిల్ 15(ప్రజా కలం న్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో మండలంలోని 76 మంది లబ్ధిదారులకుసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వెళ్ళి వైద్య సేవలు పొందిన అనంతరం ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ గా ప్రభుత్వం చేయూతను అందిస్తుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలను ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలో వేలాది మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపల్లి సురేష్, కాంగ్రెస్ నాయకులు జుకూరి గోపాల్ రావు, పెండ్ర అంజయ్య, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య, చాట్ల పరశురాం, కొండా శ్రీనివాస్ రావు, కంచర్ల జీవన్ రెడ్డి, లింగారెడ్డి, బానోతు రవి, బీష్మాచారి, మల్యూరు, చందర్, రాంరెడ్డి, బానోతు రాములు నాయక్, శేఖర్ రెడ్డి, ముద్రబోయిన సత్యనారాయణ, ఐతగాని నాగేశ్వరరావు, ఐతగాని రాంగోపాల్, వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

### - కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు రైతులు



తల్లాడ ఏప్రిల్ 15, (ప్రజా కలం న్యూస్):

తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం పర్యటించారు ఇటీవల అకాలంగా సంభవించిన గాలి దుమ్ములు మరియు అకాల వర్షం కారణంగా రైతు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం తడిసి ముద్దయింది.నోటి కాడికి వచ్చిన ధాన్యం ఇలా ఒక్కసారిగా నష్టం వాటిల్లడం చేత రైతులు గగ్గోలు పెడుతున్నారని ,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి,నాయకులు దగ్గిదేవర వెంకట్ లాల్, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,కోడూరి వీర కృష్ణ, దగ్గుల రాజశేఖర్ రెడ్డి,,ఎమ్మార్పీఎస్ నాయకులు ఇస్తపల్లి అశోక్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మరియు హాశీష్ ఆయిల్ తో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసిన హనుమకొండ పోలీసులు

హనుమకొండ ఏప్రిల్ 15 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ ఎస్.ఐ.పరుశురాములు, రెడ్డి కాలనీ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు మరియు ఒక్క ఆటో,బండితో ఉండి పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నం చేయగా పట్టుకొని విచారించగా వారు పేరు:1) కోటగిరి సాయి వినయ్అలియాస్ వినయ్ తండ్రి: శ్రీనివాస్ R/o సుధానగర్,హన్మకొండ,ప్రస్తుతం రెడ్డి కాలనీ హన్మకొండ అని ఇతను 2023 సంవత్సరంలో తన స్నేహితుడు వరుణ్ తో ఆంధ్ర మారేడుమిల్లి టూర్ కి వెళ్లి గంజాయి తీసుకొని తిరిగి వస్తుండగా దొంకరాయి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపగా జైల్ లో లావుడియా రవీందర్ R/o ములుగు పరిచయం అయి తాను గంజాయి అమ్ముతుంటానని తన ఫోన్ నెంబర్ xxxxxxxxx ఇచ్చినాడని,అలాగే గణేష్ నిమజ్జనం జరుగుతున్నప్పుడు గొడవ కాగా హన్మకొండ పోలీస్ స్టేషన్లో హత్యాయత్నం కేసు నమోదు కాగా ఖమ్మం సెంట్రల్ జైలుకు పంపగా అప్పుడు జైలులో హరి, కబీర్ సింగ్ అనే పరిచయం అయి వీరు సాయి ఫోన్ నెంబర్ తీసుకున్నారు.అందుకు 3 వారాల క్రితం హరి,సాయికి ఫోన్ చేసి, తన దగ్గర గంజాయి నుండి తీసిన ఆశిష్ ఆయిల్ ఉంది దీనిని సిగరెట్స్ కు పూసి త్రాగాలి కిక్కు బాగా ఉంటుంది అని చెప్పినాడు ఇది కిలో 12,50,000/- రూపాయలు ఉంటుందని చెప్పి, హరి అన్న రామార్తి హాశీష్ ఆయిల్ ను వరంగల్ రైల్వే స్టేషన్ లో ఇచ్చి వెళ్ళగా సాయి ఇంట్లో పెట్టినాడు,10 రోజుల క్రితం 2) లావుడియా రవీందర్, మరియు 3) గుగులోత్ హరిసింగ్ రవీందర్ ఆటోలో ఒక్క లాగేజ్ బ్యాగును 12 కిలోల ఎండు గంజాయి తీసుకొని సాయికి ఇవ్వగా ఇంట్లో దాచి పెట్టినాడు.ఇందులో నుండి 2.కిలోల గంజాయి ని కుశాల్,హరీష్,జై సింహ,లకు అమ్మి,మిగతాది సాయి ఇంట్లో దాచి పెట్టినాడు.తర్వాత సాయి రవీందర్ కి ఫోన్ చేసి తన దగ్గర ఉన్న ఆశిష్ ఆయిల్ ఉ ందని చెప్పి ఎవరికీ ఐన అమ్ముదామని చెప్పగా ఈరోజు రవీందర్, గుగులోత్ హరిసింగ్ రవీందర్ ఆటో లో సాయి ఇంటికి రాగా సాయి బైక్ పైన తన దగ్గర ఉన్న గంజాయి లాగేజ్ బ్యాగ్ పెట్టుకొని, ఆశిష్ ఆయిల్ ని స్టీల్ డబ్బా రవీందర్,హరి కి ఇవ్వగా వాళ్ళు రవీందర్ ఆటో లో ఇక్కడికి వచ్చి హైదరాబాద్ కి ఎలా వెళ్లాలా అని ఆలోచిస్తుండగా పోలీసు వారు పట్టుకున్నారు అని చెప్పగా వీరిని పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి పిర్యాదు ఇవ్వగా ఇన్స్పెక్టర్ గారు కేసు నమోదు చేసి, అట్టి వ్యక్తుల వద్ద ఉన్న గంజాయిని తీసుకొని ఆ ముగ్గురు వ్యక్తులను ఈ రోజు అరెస్టు చేసి రిమాండ్ పై కోర్టులో హాజరు పరుస్తున్నారని చెప్పారు.




## వీడిసి చర్యలు రాజ్యాంగానికి విరుద్ధం

### బి ఎస్ పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్




నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 15:

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని తాళ్ల రాంపూర్ లో గీత కార్మిక కుటుంబాలపై స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు వారి వృత్తిని అడ్డుకోవడం, మహిళలను ఆలయాల్లోకి రానివ్వకపోవడం చాలా దుర్మార్గమని వీడీసిల పేరుతో కొంతమంది రాజ్యానికి విరుద్ధంగా కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నారని బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ మండిపడ్డారు.

మండలంలోని తాళ్ల రాంపూర్ లో స్థానిక గౌడ సంఘం సంఘ భవనంలో సోమవారం రాత్రి నిర్వహించిన బాధిత గీత కార్మికుల సమావేశంలో ఆయన తన పార్టీ సభ్యులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులకు జరుగుతున్న అన్యాయం గురించి గౌడ సంఘం మహిళలకు జరిగిన అవమానం గురించి వివరణ తెలుసుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బహుజనుల కోసం రాజ్యాంగం రాసి వారు జీవించడానికి హక్కులను రాసివారి కానీ ఆర్మూర్ డివిజన్లోని గ్రామాల్లో విడిసి ల పేరట వృత్తిదారుల హక్కులపై దాడులు నిర్వహిస్తున్నారని, వృత్తి పనులు చేసుకొని సాగిస్తున్న వారి జీవితాన్ని అడ్డుకుంటున్నారని, ఇది సమంజసం కాదని ఆయన అన్నారు. గ్రామంలో వీడిసిలు రద్దు అయ్యేంతవరకు తమ లీగల్ టీం తో పోరాటం చేస్తామని,అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వీడీసీలు రద్దు చేయాలని పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గౌడ సంఘం సభ్యులు బీఎస్పీ పార్టీ ఆయా శాఖల్లో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదీ శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులకు సత్కారం..



హనుమకొండ ఏప్రిల్ 15 ప్రజా కలం ప్రతినిధి

గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలికపై అత్యాచారం కేసులో నిందితుడుకి జీవితఖైదీ శిక్ష పట్టడంలో కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రవికిరణ్ మరి వాసుదేవ రెడ్డి,భరోసా లీగల్ అడ్వైజర్ సీరజ,ఏసీపీ తిరుపతి,ఇన్స్ స్పెక్టర్ బాబూలాల్, మహేందర్,హెడ్ కానిస్టేబుల్ విజేందర్, కానిస్టేబుళ్లు శ్రవణ్,యుగంధర్లను ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ సత్కరించారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

ఏర్గట్ల (ప్రజా కలం): మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు మాజీ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కుసుం సహదేవ్, ఇబ్రహీంపట్నం చిన్న భూమన్న మంగళవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో ప్రజారంజక ప్రజాపాలనకు ఆకర్షితులై నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వంలో పని చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి భాష వేణు యాదవ్, కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివనోళ్ల శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ దేవరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### ఓటు హక్కుతో రాజ్యాధికారమే

# అంబేడ్కర్ కు నిజమైన నివాళి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి(ఏప్రిల్ 15:

దేశంలోని ఎస్సీ ఎస్టీ ఓ/బీసీ రాజ్యాధికారం సాధించడమే డాక్టర్ అంబేడ్కర్ కు నిజమైన నివాళి అంటూ బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) మహారాష్ట్ర ప్రదేశ్ కార్యదర్శి నాగ్




సేన్ మాలజీ పిలుపునిచ్చారు. సోమవారం బీఎస్పీ ఆధ్వర్యంలో ముంబై అంటాప్ హిల్లోని అంబేడ్కర్ భవనంలో భీం జయంతి ఘనంగా జరిపారు. ముఖ్యవక్తగా నాగ్ సేన్ మాట్లాడుతూ దేశంలో మనువాద పార్టీలచే బహుజనులు పీడించ బడుతున్నారని ఆవేదన చెందారు. వీటి నుంచి విముక్తి పొందాలంటే మాన్యవర్ కాన్షిరామ్ బాటలో పయనించాలని కోరారు. బహు సంఖ్యాకులమైన మనం "మన ఓటు మనం" వేసుకొని రాజ్యాధికారం కోసం ఈ రోజు నుంచే కృషి చేద్దామనని అన్నారు. సభకు అంబేడ్కర్ తెలుగు సంఘం నేత దొన్పాల సాయిలు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఆరంభంలో బుద్ధుడు అంబేద్కర్ల పోటోలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పిల్లలకు పుస్తకాల పంపిణీ, చివర్లో అన్నాదానం నిర్వహించారు. ఇందులో దొన్పాల బలరాజ్, ఇస్పోల్ల బవన్న, సంగం రాములు, మేకల సురేష్, బండి మహేష్, రాజేష్ నాయుడు, ప్రశాంత్ బాకేకర్, దినేష్ గౌడ్, నెల్లుట్ల గంగుభాయి, మేకల కిర్తీ, లావణ్య దొన్పాల, ములుగు అపర్ణ, మేకల లక్ష్మి, మేకల మమత, ఉమ బండి, బసంతి భలేకర్ పాల్గొన్నారు.

# ఆంధ్రా మేధావి ముంబైలో అంబేడ్కర్ బోధన

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 15:

సింబాల్ ఆఫ్ నాలెడ్జి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 134వ జయంతోత్సవం ముంబై అంధేరిలోని ఆంధ్రా యువజన సంఘం (ఎవైఎస్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ




సభకు ముఖ్య అతిథిగా ఆంధ్రా ప్రదేశ్ కు చెందిన గ్యాజిటెడ్ ఎచ్.ఎం, అంబేద్కరైట్ మేధావి బి.అర్ చిరంజీవి హాజరై మాట్లాడుతూ అంబేద్కర్ మిషన్ కు సంబంధించి ముఖ్య విషయాలను ప్రస్తావించారు. వేలాది ఏండ్లుగా బడికి గుడికి సమాజానికి దూరం చేయబడిన బహుజన సమాజాన్ని సమానత్వపు దారులలో తీసుకు రావడానికి మహాత్మ జ్యోతిరావు, సావిత్రిమాయి పూలే బడి ఉద్యమాన్ని ప్రారంభించి తమ బ్రతుకుల్లో వెలుగులను నింపిన వారి నిస్వార్థ సేవలను కొనియాడారు. విశేషంగా బాబాసాహెబ్ పోరాటాలు, రాజ్యాంగ రచన, భీమాకోరేగాం, రాజ్యాంగ పరిషత్ ఎన్నిక వంటి చారిత్రాత్మక అంశాలను ఆయన చక్కగా వివరించారు. నేడు క్రైస్తవులు భారత రాజ్యాంగాన్ని ఒన్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. సభకు వడ్డీ సూర్యనారాయణ వ్యాఖ్యాతగా ఉండగా, ఎవైఎస్ అధ్యక్షులు కొలాటి ప్రకాశ్ అధ్యక్షత వహించారు. ముంబై ప్రముఖ నాయకులు వి.జె రావు, మాజీ అధ్యక్షులు సకిలే బాబు, కార్మిక నేత రమేష్ చౌవల్ స్టేజిని అలంకరించారు. చివర్లో ప్రజలందరికీ రుచికరమైన "ప్రత్యేక ఆంధ్రా బోజనాలు" ఏర్పాటు చేశారు.



# తిరిగి సొంత గూటికి చేరిన మాజీ సర్పంచ్ లు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 15:

ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మెండోరా మండలం సొన్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ గోలి ప్రకాష్ ,దూదిగం మాజీ సర్పంచ్ పసుల శ్రీనివాస్ మరియు 50 మంది అనుచరులు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే వేముల.. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి అనేక అబద్ధపు హామీలతో ప్రజలను నమ్మించి గద్దెనెక్కాడు గడిచిన 16 నెలల పరిపాలనలో ఇచ్చిన ఏ ఒక్క హామీ సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పై , కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు పూర్తిగా భ్రమలు తొలిగిపోయాయి .కాంగ్రెస్ ప్రభుత్వ 16 నెలల పరిపాలనలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అందుకే ప్రజలు, నాయకులు ,కార్యకర్తలు మళ్ళీ బిఆర్ఎస్ వైపు చూస్తున్నారు, పార్టీలో చేరుతున్నారు. మళ్ళీ కేసీఆర్ సి.ఎం కావాలని అంటున్నారు పాత వారికి కొత్తగా పార్టీలో చేరుతున్న వారు గ్రామంలో ఒకరికొకరు సమన్వయం చేసుకొని పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలి. అందరం కలిసికట్టుగా పనిచేసి మోసపూరిత కాంగ్రెస్ ను గద్దె దించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తిరిగి మళ్ళీ మనం అందరం భాగస్వామ్యం కావాలి.



# బిఆర్ఎస్ రజతోత్సవని కి బాల్కొండ నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలు పాల్గొని విజయవంతం చెయ్యాలి-ఎమ్మెల్యే వేముల

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 15:

ఈ నెల 27 న వరంగల్ ఎల్కతుర్తి లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలో రాస్తున్న వాల్ రైటింగ్ వద్ద ఆగి కాసేపు వాల్ రైటింగ్ రాసిన మాజి మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి. వరంగల్ సభకు నియోజకవర్గం నుండి వేలాది గా తరలివెళ్తాము అని, ప్రజలు స్వచ్ఛదంగా తరలిరావడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.




# భారత్ లో తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ సహకార కేంద్రంగా కమల హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఎంపిక

## - ఎంపిక చేసిన TIF ప్రత్యేక బృందం



హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాకలం ప్రతినిధి):

హైదరాబాద్‌లోని తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ కింద పనిచేస్తున్న కమల హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ తలసేమియా అండ్ సికిల్ సెల్ డిసీజ్... భారతదేశంలోని ప్రతిష్టాత్మక తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ సహకార కేంద్రాలలో ఒకటిగా అధికారికంగా నియమించబడింది. ఈ గుర్తింపు తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్‌తో సహా హిమోగ్లోబినోపతి రంగంలో సంరక్షణ, విద్య, పరిశోధన ప్రమాణాలను పెంచడానికి కట్టుబడి ఉన్న ప్రపంచవ్యాప్త ఉన్నత కేంద్రాల నెట్‌వర్క్‌లో చేర్చబడుతుంది. ఇది భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగంలో ఒక ముఖ్యమైన విజయంగా నిలిచింది.

ఈ ప్రతిష్టాత్మక ఎంపిక ప్రపంచ ప్రఖ్యాత నిపుణులు నిర్వహించిన కఠినమైన, బహుళ-దశల అంతర్జాతీయ ఎంపిక ప్రక్రియ ఫలితంగా జరిగింది, ఇందులో భాగంగా కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ప్రస్తుతం TIF నేతృత్వంలోని శక్తివంతమైన ప్రపంచ వేదికలో చేరింది. ఇది వ్యాధి తీవ్రత, భారం ఎక్కువగా ఉన్న దేశాలలో సమగ్ర సంరక్షణను మెరుగుపరచడానికి, వైద్య శిక్షణను బలోపేతం చేయడానికి, సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఉద్దేశించబడింది.

ఈ ప్రకటన సందర్భంగా రితేష్ దేవ్దా, శ్రీ శివరతన్, శ్రీ రత్నావళి కొత్తపల్లి - TSCS ఉపాధ్యక్షులు, డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ - TSCS అధ్యక్షులు, డాక్టర్ సుమన్ జైన్ - TSCS కార్యదర్శి & CEO, శ్రీ అలీమ్ బేగ్ - TSCS జాయింట్ సెక్రటరీ, మొహమ్మద్ అమీన్ ఉన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ప్రొఫెసర్ ఆంటోనియో పిగా, ప్రొఫెసర్ డిమిట్రియోస్ ఫార్మాకిస్‌తో కూడిన నిపుణుల బృందం అధికారిక ఆన్-సైట్ పరిశీలన చేసింది. వారి తనిఖీలో హైదరాబాద్‌లోని కమలా హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్ , న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ , పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్, నోయిడా ఉన్నాయి. వారి సందర్శన తర్వాత పరిశీలన అనంతరం - కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ , హైదరాబాద్ - భారతదేశంలోని రెండు TIF సహకార కేంద్రాలలో ఒకటిగా ఎంపికైంది. TIF సహకార కేంద్రాల నెట్‌వర్క్ అనేది తలసేమియా మరియు సికిల్ సెల్ వ్యాధి యొక్క అధిక సమస్యలతో పోరాడుతున్న దేశాలలో సంరక్షణ, విద్య, మానవ వనరులలో నిరంతర సహకారాన్ని అందించడానికి ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక వేదిక.

# ఇండియన్ రైల్వే డే

## (భారత దేశ జీవన రేఖ క్రోనికల్స్)

ఇండియన్ రైల్వే డే: దేశ జీవన రేఖను జరుపుకుంటూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 16న, భారతదేశం "ఇండియన్ రైల్వే డే"ని జరుపుకుంటుంది - ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మరియు చారిత్రక రైల్వే నెట్వర్క్‌లలో ఒకటిగా భారత రైల్వేను గౌరవించే రోజు. 1853, ఏప్రిల్ 16న, మొదటి ప్రయాణికుల రైలు ముంబయి (అప్పటి బాంబే) మరియు థానే మధ్య నడిచిన తేదీకి గుర్తుగా ఈ రోజు జరుపుకుంటారు. గ్రేట్ ఇండియన్ పెనిన్సులా రైల్వే నిర్వహించిన ఈ రైలు, 34 కిలోమీటర్ల దూరాన్ని ప్రయాణించింది. ఈ ఘట్టం భారత రవాణా రంగానికి విప్లవాత్మక ప్రారంభం ఇచ్చింది. దశాబ్దాలుగా భారత రైల్వే దేశ జీవన రేఖగా మారింది -ఇది కేవలం ప్రయాణికులను మాత్రమే కాదు, ఆశలను, కలల్ని, ఆర్థిక పురోగతిని కూడా చేర్చింది.

వారసత్వాన్ని గౌరవిస్తూ: పురోగతికి చక్రాల ప్రాముఖ్యత

1.1 - చారిత్రక ప్రారంభం

1853, ఏప్రిల్ 16న, సుల్తాన్, సింధ్ మరియు సాహెబ్ అనే మూడు స్టీమ్ ఇంజిన్ల ద్వారా తొలిసారి రైలు నడిపి, సుమారు 400 మంది ప్రయాణికులను తీసుకెళ్లారు. ఇది భారతదేశాన్ని ఆధునికీకరణ వైపు నడిపిన ప్రయాణానికి మొదటి అడుగు. ఇది కేవలం రవాణా సాధనమే కాదు %-% దేశ ఆర్థిక సమీకరణానికి బీజం వేసింది.

1.2 - భారత రైల్వే అభివృద్ధి

ఆరంభ కాలం (1850%ం-1900ం):

%బ్రిటిష్ ప్రైవేట్ కంపెనీలు ముడి సరుకులను ఎగుమతికి నడిపేందుకు రైలు మార్గాలను అభివృద్ధి చేశాయి. 1880 నాటికి 14,500 కిలోమీటర్లు పూర్తి అయ్యాయి. ముఖ్యమైన కంపెనీలు: ఈస్ట్ ఇండియన్ రైల్వే, మద్రాస్ రైల్వే, బాంబే బరోడా %డ% సెంట్రల్ ఇండియా (%దీడీడజ×%) మొదలైనవి.

మధ్య దశ (1853%-1947):

%వేర్వేరు గేజ్‌ల వలన అనేక సమస్యలు ఎదురయ్యాయి. బ్రిటిష్ పాలన అన్ని ప్రైవేట్ లైన్లను ఏకీకృతం చేయడం ప్రారంభించింది. 1905లో రైల్వే బోర్డు స్థాపించబడింది. 1925లో బాంబే నుండి కుర్లా వరకు మొదటి ఎలక్ట్రిక్ ట్రెయిన్ నడిపారు. స్వాతంత్ర్యం సమయానికి 55,000 కిలోమీటర్ల నెట్వర్క్ ఉన్నప్పటికీ, అది ప్రైవేట్ కంపెనీల చేతుల్లో ఉండటం వలన విభజన ఎదురైంది.

స్వాతంత్ర్య ఉద్యమంలో రైల్వే పాత్ర:

రైలు మార్గాలు విప్లవకారులకు ప్రయాణం, చైతన్య కలిగించే సాధనంగా మారాయి. 1925లో జరిగిన కాకోరి రైలు దొంగతనం దీనికి ఉదాహరణ. గాంధీజీ రైలు ప్రయాణాల ద్వారా దేశాన్ని చుట్టి, ప్రజలను ప్రభావితం చేశారు.

స్వాతంత్ర్యం తర్వాత (1947%-2000):

%1947 తరువాత fragmented రైల్వే వ్యవస్థను ప్రభుత్వము ఏకీకృతం చేసి, 1951లో పూర్తిగా జాతీయాకరణ జరిగింది. ఆరు జోన్లు ఏర్పాటయ్యాయి. కొత్త లైన్లు నిర్మించడం, డీజిల్/ఎలక్ట్రిక్ ఇంజిన్ల ప్రవేశం, కంప్యూటరైజ్డ్ రిజర్వేషన్లు, మొదటి మెట్రో (కోల్కతా - 1986), రాజధాని/సూపర్ ఫాస్ట్ ట్రైన్లు ఈ దశలో వచ్చాయి.

ఆధునిక భారత రైల్వే (2000%ం-%ప్రస్తుతం):

IRCTC ద్వారా ఆన్‌లైన్ బుకింగ్, సాంకేతిక పురోగతి, స్వచ్ఛ భారత్ ఉద్యమం కింద బయోటాయిలెట్లు, సూర్యశక్తితో నడిచే బోగీలు, వందే భారత్ ఎక్స్‌ప్రెస్, గ్రీన్ ఎనర్జీ లక్ష్యం, 2030 నాటికి నెట్-జీరో ఎమిషన్ టార్గెట్ మొదలైనవి.

2. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్: రైళ్ల రక్షకులు

2.1 - చారిత్రక నేపథ్యం

1872లో బ్రిటిష్ ప్రభుత్వము రైల్వే ఆస్తులను కాపాడటానికి రైల్వే పోలీస్ ఫోర్సును ఏర్పాటు చేసింది. 1957లో %ాఖీ% చట్టం ద్వారా %ాఖీ% అధికారికంగా ఏర్పడింది. 2003లో ప్రయాణికుల భద్రతకు సంబంధించి కీలకమైన మార్పులు చేయబడ్డాయి.

2.2 - RPF విజయాలు

RPF లో 65,000 మంది సభ్యులతో, 68,000 కిమీ రైలు మార్గం, 7,000 స్టేషన్లను రక్షిస్తున్నారు.

2024లో: 8 కోట్లు విలువైన దొంగిలించిన వస్తువులు తిరిగి పొందారు (ఆపరేషన్ రైల్ సురక్ష). 2,614 మానవ అక్రమ రవాణా బాధితులు రక్షించారు.

227 కోట్ల విలువైన మాదకద్రవ్యాలు స్వాధీనం.

2.3 - సేవా సంకల్పం: మానవతా కథలు

ఆపరేషన్ న??? ఫరిష్తే: 2024లో 14,756 పిల్లలను కాపాడారు.

మహిళా సురక్ష: 1 లక్ష మందికి పైగా జరిమానాలు.

మీరి సహబృందాలు: రోజూ 489 ట్రైన్లలో భద్రత.

అపఘాతాల సమయంలో: 2022-24 మధ్య 8,455 ప్రాణాలను రక్షించారు.

ఆపరేషన్ అమానత్: ?71 కోట్ల విలువైన వస్తువులు యజమానులకు తిరిగి ఇచ్చారు.

ముగింపు

భారత రైల్వే చరిత్ర అనేది భారతదేశ కాలనీకాలం, స్వాతంత్ర్య పోరాటం మరియు అభివృద్ధి ప్రయాణం. ఇది ఒక దేశం ఎలా అభివృద్ధి చెందుతుందో చూపించే ప్రయాణం. RPF ఈ ప్రయాణంలో మౌన రక్షకులుగా నిలుస్తోంది. భారత రైల్వే మరియు RPF కలిసి దేశ అభివృద్ధి, భద్రత, సమగ్రతకు ప్రతీకలు. ఈ ఇండియన్ రైల్వే దేనాడు, మనం గతాన్ని జ్ఞాపకం చేసుకుంటూ, భవిష్యత్తు వైపు చూస్తూ, ఒక మాట గుర్తుంచుకోవాలి:

"ప్రతి రైలు నడుస్తోంది, ప్రతి ప్రయాణికుడు ఇంటికి చేరుతున్నాడు ఎందుకంటే ఎక్కడో ఒకచోట, ఎవరో ఒకరు నీడలో కాపలా కాస్తున్నారు." భారత రైల్వేలు కేవలం దేశ జీవన రేఖ కాదు మన గర్వం కూడా!

**రచయిత - అజిత్ కుమార్ బార్వాల్,**
**డీఐజీ-కమ్-సీఎస్‌సీ / రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ / ఉత్తర తూర్పు రైల్వే.**

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి:ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

మంగళవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లకు చెందిన ఇంజనీరింగ్ విభాగం అధికారులతో స్థానిక ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జీహెచ్ఎంసీ పరిధి ఎనిమిది డివిజన్లలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... జంట సర్కిళ్ల పరిధిలో అన్ని డివిజన్లలో పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్డు, ప్రహారీ గోడ నిర్మాణ పనులను చేపట్టేందుకు సర్కిల్ కు 7 కోట్ల రూపాయల చొప్పున దాదాపు 14 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని



వారు అధికారులకు తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వేలకోట్ల రూపాయల నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, ఇంకా అక్కడక్కడ మిగిలిపోయిన పనులను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని తెలియజేశారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి సామాన్య ప్రజలకు ఎటువంటి అసౌకర్యంగా కలగకుండా చూడాలని తద్వారా నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా నిలిపేందుకు అధికారులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి పని చేయాలన్నారు. ఈసమీక్షా సమావేశంలో ఇంజనీరింగ్ ఈఈ లక్ష్మీ గణేష్, డీఈ పాపమ్మ, శిరీష, రూపా దేవి, ఏఈలు కళ్యాణ్, తిరుపతి, అనురాగ్, అశోక్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యంతో పేదల కడుపు తీపిని తీర్చిన కారణజన్ముడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## - కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ లెనిన్ నగర్ లో సన్నబియ్యం లబ్ధిదారులు లక్ష్మమ్మ భాస్కర్ దళిత కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం లబ్ధిదారుని ఇంట్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలువేసి లక్ష్మమ్మ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం లబ్దిదారుని ఇంట్లో మధ్యాహన భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.



ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. గృహజ్యోతి పథకం ద్వారా నిరుపేదల ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా ద్వారా రైతులకు12వేల పెట్టుబడి సహాయం రైతులకు 2 లక్షల రుణమాఫీ, ప్రజా ప్రభుత్వ తొలి ఏడాదిలోనే 50 వేలకు పైన ప్రభుత్వ ఉద్యోగాలు ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం, తెలంగాణ రైతంగానికి రక్షణ కవచంగా భూభారతి పథకం. పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎస్సి వర్గీకరణకు బడుగు బలహీన వర్గాల భావితరాల భవిష్యత్తు కోసం బిసిలకు 42% రిజర్వేషన్. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 5 లక్షల వరకు ఆర్థిక సహాయం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు.

బిజెపి, బిఆర్ఎస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక, జిర్ణించుకోలేక ప్రజను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మన రాష్ట్రం సాంకేతిక, పారిశ్రామిక రంగాల్లో గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, రాజిరెడ్డి, రామ్ నర్సయ్య, రామిరెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, శ్రీదేవి, చంద్రవతి, లత, రవి, మధు, సంతోష్, సతీష్, లాల్ మహమ్మద్, రవీందర్ రెడ్డి, వెంకట్ రాజు, ఆనంద్, రవిచారితో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం

శామీర్ పేట / ఏప్రిల్ 15 ( ప్రజా కలం ప్రతినిధి ) :

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరియంజాల్కి చెందిన భీమిడి రాంరెడ్డి, కళమ్మ దంపతులు, భీమిడి చంద్రశేఖర్ రెడ్డి, రేణుక దంపతులు, భీమిడి నాగిరెడ్డి, స్వప్న దంపతులు, నితిన్ రెడ్డి, రిత్విక్ రెడ్డి, లోహిత, నిక్కీ వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టగా, కనకయ్య కుటుంబ సభ్యులు, శివ బాలరాజు గౌడ్ కుటుంబ సభ్యులు అన్నదానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



# ఫుడ్ పెట్రోలింగ్లో పాల్గొన్న జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలింగ్ లో భాగంగా మంగళవారం చింతల్, అంబేద్కర్ నగర్, అపురూప కాలనీలో జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్, ఎస్సై నాయుడు ఇతర సిబ్బందితో కలిసి కాలనీవాసులతో ఆ కాలనీలో ఫుడ్ పెట్రోలింగ్ చేయడం జరిగింది దీని ద్వారా ఆ కాలంలో ఉన్న సమస్యలు తెలుసుకోవడం శాంతిభద్రతల విషయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి వారితో చర్చించడం సీసీ కెమెరాల వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. ఇందులో దాదాపు 100 మంది కాలనీవాసులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం కొరకు అవినాష్ మహంతి, సిపి ఆదేశాల ప్రకారం బాలనగర్ డిసిపి కె సురేష్ కుమార్ యొక్క మార్గ నిర్దేశంలో ఏసిపి హనుమంతరావు ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమాలు భవిష్యత్తులో నిర్వహించడం జరుగుతుందన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం: ధనావత్ శంకర్ నాయక్

తుర్కపల్లి, ఏప్రిల్ 15(ప్రజాకలం ప్రతినిధి)

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల, ఇంద్రనగర్ గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలను, రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ప్రజలందరికీ గ్రామంలో తిరుగుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ డొంకన వెంకటేష్, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, భూక్య



రాజారామ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, సీనియర్ నాయకులు ఎలగల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు జినుకల ఎల్లేష్ యాదవ్, చాప కిష్టయ్య, ధనుంజయ ,శ్రీశైలం, తిరుపతి బాలరాజు మోత్కుపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల, ఇంద్రనగర్ గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలను, రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ప్రజలందరికీ గ్రామంలో తిరుగుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ డొంకన వెంకటేష్, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, భూక్య రాజారామ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, సీనియర్ నాయకులు ఎలగల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు జినుకల ఎల్లేష్ యాదవ్, చాప కిష్టయ్య, ధనుంజయ ,శ్రీశైలం, తిరుపతి బాలరాజు మోత్కుపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# డివిజన్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి: గుబ్బల



ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో సర్కిల్ ఉప కమిషనర్ నరసింహకి సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్ లో వీధి దీపాలు వెలగడం లేదని ఫిర్యాదు brs నాయకులు మాజీ ఏరియా కమిటీ సభ్యులు గుబ్బల లక్ష్మీనారాయణ మరియు కాలనీ మాజీ అధ్యక్షుడు ఆలూరి వెంకట శేషయ్య చేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో గత కొన్ని రోజులుగా SR నాయక్ నగర్ లో దాదాపుగా 25 లైట్లు వెలగడం లేదని సర్కిల్ ఉప కమిషనర్ నరసింహకి ఫిర్యాదు చేసిన ఆలూరి వెంకట శేషయ్య, గుబ్బల లక్ష్మీనారాయణ చేశారు. ఈసందర్భంగా ఉప కమిషనర్ నరసింహ వెంటనే వారి సిబ్బందితో మాట్లాడి గత కొన్ని రోజులుగా ఎందుకు వెలగడం లేదు అడిగి కారణాలు తెలుసుకున్నారు.

ఇంకెప్పుడు లైట్లు వెలగటం లేదని ఫిర్యాదు రావద్దని వెంటనే వాటిని రిపేర్ చేయాలని ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా లైట్లు వెలిగేటట్టు చూస్తానని సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ హామీ ఇచ్చారు. అలాగే శానిటేషన్ కు చెందిన పలు సమస్యలను పరిష్కరించాలని సర్కిల్ వైద్యాధికారి కవితని కోరడం జరిగిందని గుబ్బల లక్ష్మీనారాయణ తెలిపారు.

# సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి, ఏప్రిల్ 15(ప్రజాకలం ప్రతినిధి)

పిల్లల రక్షణ సంరక్షణ కోసం 10 98 హెల్ప్ లైన్ నెంబర్ను సద్వినియోగం చేసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ తూటి మహిపాల్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఎన్ ఆర్ ఈజీఎస్ సభ్యులకు చైల్డ్ హెల్ప్ లైన్ 10 98 గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల రక్షణ, సంరక్షణ అవసరమైన బాల్య వివాహాలు, వీధి బాలలు, అక్రమ దత్తత జరిగిన ,ఆశ్రయం లేని పిల్లలకు ఆశ్రయం కల్పించాలన్న చైల్డ్ హెల్ప్ లైన్ కి ఫోన్ చేయాలని తెలిపారు. పిల్లలకు ఉన్నత చదువులు అందించాలని, విద్యా తోటి వారు ఉజ్వల భవిష్యత్తు పొందాలని, చైల్డ్ హెల్ప్ లైన్ కు ఫోన్ చేసిన వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని అన్నారు



# యాదాద్రి భువనగిరి జిల్లాలో హెల్త్ కార్డులను అందజేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శిల్పిని

## యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రోగ్రాం

భువనగిరి, ఏప్రిల్ 16 ( ప్రజా కలం ప్రతినిధి )

జిల్లాలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, 99 ఏ. ఏ. ఎం. ఎస్ లో మంగళవారం హెల్త్ మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేళాలో(12ప్యాకేజీస్) ఇమ్యూనిజషన్ సామ్ చిల్డ్రన్, ఈ. ఎన్. టి. ఆప్తాల్ మాలోజి స్క్రీనింగ్, కంటి పరీక్షలు, కంటి అద్దాల పంపిణీ, ఓరల్ డెంటిస్ట్ స్క్రీనింగ్, టీబీ, క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు చేపట్టారని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ కార్డు జారీ చేశారు. ఏ. బి. హెచ్. ఏ (హెల్త్ ఐడి) కార్డులు అంద జేశారు. టీబీ స్క్రీనింగ్, చికిత్స, జనాభా గణన, కమ్యూనిటీ బేస్డ్ అసెస్మెంట్ చెక్లిస్ట్ (సీబీఏసీ) ఆశా ల, ఎన్.సీ.డీ. ల స్క్రీనింగ్ చికిత్స, సికిల్ సెల్ స్క్రీనింగ్ చికిత్సలు అందించారు.యోగా, వ్యక్తిగత పరిశుభ్రత (ఋతు పరిశుభ్రతతో సహా), ఆహార వైవిధ్యం పోషకాహారం (రక్తహీనతతో సహా), పదార్థ దుర్వినియోగం: పొగాకు, ఆల్కహాల్ డ్రగ్స్, మానసిక ఆరోగ్యం సేవలపై ఆరోగ్యవిద్య అందించారు.




# పుట్టినరోజున అన్నదాన వితరణ

## ఆకలిని తీర్చినప్పుడే అసలైన ఆనందం సామాజిక సేవకులు పృధ్వినాథ్

కంటోన్మెంట్ ఏప్రిల్ 15 (ప్రజాకలం ప్రతినిధి):

ఆకలితో అలమటించే వాడికి భోజనం పెట్టితే,ఆ సంతోషం వేరు. కడుపునిండా భోజనం తిన్న ఆ వ్యక్తులకు ఆనందం కలుగుతుంది. అటువంటి సంతోషాన్ని డబ్బులతో కొనలేమని సేవ చేయడంతోనే పొందగలుగుతామని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రముఖ సమాజ సేవకులు పృథ్వినాథ్ స్పష్టం చేశారు.ఆయన పుట్టిన రోజు పురస్కరించుకొని న్యూ బోయిన్పల్లి బాపూజీనగర్ లోని శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయం వద్ద అన్న దాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకవైపు వ్యాపారంలో ముందుకు దూసుకుపోతున్న ఆయన, రాజశేఖరులో సైతం తన దాతృత్వాన్ని చాటుతూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అన్నదాన వితరణ కార్యక్రమంలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని కడుపునిండా భోజనం చేసి ఆకలిని తీర్చుకున్నారు.ఆహార వితరణ కార్యక్రమానికి ఆలయ ఫౌండర్ చైర్మన్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, ఆహార వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అజిత్, నర్సింహా,రామారావు,శ్రీకాంత్, వితరణ దాత పృథ్వినాధ్ అయన కుటుంబసభ్యులు అనిల్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.




# వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి, ఏప్రిల్ 15(ప్రజాకలం ప్రతినిధి)

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎమ్మెన్నార్ గార్డెన్ లో సుశ్రుత గ్రామీణ వైద్యుల జిల్లా ఎనిమిదో వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. గ్రామీణ వైద్యుల్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిసికె నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజ్ కుమార్, సీనియర్ గ్రామీణ వైద్యులు ఆకుల దేవయ్య, కృష్ణ, శివయ్య, నాగేష్ ,నరేష్ సిల్వేరు రవి, మహేష్, సత్యం, ఎల్లేష్, బాలచందర్, లక్ష్మణ్, సత్యం, శేఖర్, దుర్గయ్య ,రంగరాజు, షరీఫ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు



# అమరావతిలో మళ్లీ భూ సేకరణ

అమరావతి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. రాజధాని అమరావతి పనులు పునః ప్రారంభం అయ్యాయి. కీలక పనులకు టెండర్లను పిలవడానికి సీఆర్డీఏ అధికారులు కసరత్తు చేస్తున్నారు. అటు కేంద్రం సహకారం, ఇటు బ్యాంకుల రుణాలు, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అమరావతి విస్తరణకు మరో 30 ఎకరాలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. జధాని అమరావతి రైతులపై మరో పిడుగు పడింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం మరో ముప్ఫయి వేల ఎకరాలను సేకరించాలని నిర్ణయించింది. కోర్ కాపిటల్ బయట మరో ముప్ఫయివేల ఎకరాలను భూమిని సేకరించాలని భావిస్తుంది. రాజధాని భవిష్యత్ అవసరాల కోసం ఈ ముప్ఫయి వేల ఎకరాలను సేకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. ప్రస్తుతమున్న భూములకు అదనంగా మరో ముప్ఫయి వేల ఎకరాల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుంది.రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డు, విమానాశ్రయం, రైల్వే లైన్, పారిశ్రామిక సంస్థల కోసం ఈ ముప్ఫయివేల ఎకరాలను సేకరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇందుకోసం రైతులను ఒప్పించి ముప్ఫయి వేల ఎకరాలను సేకరించాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఇప్పటికే రాజధాని రైతులు 29 గ్రామాల పరిధిలో 32 వేల ఎకరాలను ప్రభుత్వానికి ఇచ్చారు. అందులో మొదటి దశ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఈ పనుల కోసం టెండర్లను పిలిచి ఖరారు చేశారు.

. 1.అమరావతి విస్తరణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనంగా 30 వేల ఎకరాలను సేకరించాలని యోచిస్తోంది. ఇది అంతర్జాతీయ విమానాశ్రయం, రింగ్ రోడ్లు వంటి భవిష్యత్ ప్రాజెక్టులకు తోడ్పడుతుంది. రాజధాని చుట్టూ భూ సేకరణపై సీఆర్డీఏ కసరత్తు చేస్తోంది.

2.అమరావతి కోర్ క్యాపిటల్ వెలుపల ఉన్న 20కి పైగా గ్రామాల్లో ఈ భూసేకరణ చేపట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన సాధ్యాసాధ్యాలను అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

3.అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు టెక్నో-ఫీజిబిలిటీ నివేదిక కోసం ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. సాంకేతిక నివేదికను త్వరగా రూపొందించి కేంద్ర పౌర విమానయాన శాఖకు పంపనున్నారు. కేంద్రం నుంచి అనుమతి వచ్చాక తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఎయిర్‌పోర్ట్ కోసం కొత్త సేకరించే భూమిలో స్థలాన్ని కేటాయించే అవకాశం ఉంది.

4.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిలో ప్రపంచ స్థాయి రైల్వే స్టేషన్‌ను నిర్మించాలని యోచిస్తోంది. ఇది దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్‌లలో ఒకటిగా ఉంటుందని చెబుతున్నారు. దాదాపు 1500 ఎకరాల్లో దీన్ని నిర్మించే అవకాశం ఉంది. భవిష్యత్తు అవసరాల కోసం దీనికి అదనంగా భూమిని కేటాయించే అవకాశం ఉంది.

5.రాజధాని అమరావతిలో ఇప్పటికే ప్రముఖ విద్యాసంస్థలు ఉన్నాయి. భవిష్యత్తులో మరిన్నింటిని స్థాపించే అవకాశం ఉంది. వాటి స్థాపనకు ఇబ్బంది లేకుండా భూసేకరణ చేసి ఉంచాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది.

6.అమరావతి ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు కోసం రాయితీ ధరలకు భూమిని కేటాయించే అవకాశం ఉంది. ఇందుకోసం ప్రస్తుతం ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూమిని కాకుండా.. కొత్తగా సేకరించిన దాంట్లో ఇవ్వాలని సర్కారు యోచిస్తున్నట్టు సమాచారం.

7.రాష్ట్ర ప్రభుత్వం కూడా అమరావతిలో కొన్ని కొత్త నిర్మాణాలు చేపట్టాలని భావిస్తోంది. అందుకోసం చాలా భూమి అవసరం. అందుకే కొత్తగా భూసేకరణ చేపట్టనున్నట్టు తెలుస్తోంది.

8.అమరావతిని ఒక ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అనేక ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు ఇక్కడ అవకాశాలు ఉన్నాయి. వాటికి కూడా భూమి కొరత లేకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది.

9.కొన్ని నివేదికల ప్రకారం.. అమరావతిలో భూముల ధరలు పెరుగుతున్నాయి. పెట్టుబడిదారులు మళ్లీ ఆసక్తి చూపుతున్నారు. రాబోయే కొద్ది సంవత్సరాలలో ఇక్కడ మరిన్ని కంపెనీలు తమ కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన తర్వాత పనులు వేగం అందుకున్నాయి. అయితే ప్రస్తుతం ఉన్న 32 ఎకరాలు సరిపోదని భావించిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కోర్ కాపిటల్ బయట వైపు మరో ముప్ఫయి వేల ఎకరాలను సేకరించేందుకు సిద్ధమయింది. దీంతో రైతుల గుండెల్లో పిడుగు పడినట్లయింది. రైతులను ఒప్పించే బాధ్యత ప్రస్తుతానికి అధికారులపై ఉంచారు. వారికి నచ్చ చెప్పి రాజధాని అమరావతి ప్రాంతంలో ప్లాట్లు ఇస్తామని చెప్పడంతో పాటు రాజధాని అభివృద్ధికి సహకరించాలని కోరనున్నారు. మరి రైతులు ఏ మేరకు సహకరిస్తారన్నది చూడాల్సి ఉంది.

# రాజకీయాల్లోకి ఏబీవీ

రాజమండ్రి : ఏపీ మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సంచలన ప్రకటన చేశారు. తాను రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. రాజకీయాల్లోకి రావాలని అనిపించిందని, అందుకే రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు. మెరుగైన సమాజం కోసం పాటు పడేందుకే వస్తున్నట్లు తెలిపారు. అంతేకానీ పదవులు ఆశించి మాత్రం కాదన్నారు.మాజీ సీఎం జగన్‌తో తనకు ఎలాంటి విభేదాలు, వ్యక్తిగత కక్షలు అస్సలు లేవన్నది ఆయన మాట. జగన్ అక్రమాలను కచ్చితంగా బయటకు తెస్తానని కుండబద్దలు కొట్టేశారు. కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కోడికత్తి శ్రీను కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఐపీఎస్ అధికారి మాట్లాడారు. ఊహించలేని విధంగా విధ్వంసం జరిగిందన్నారు. గడిచిన ఐదేళ్లు ఊహించని డ్యామేజ్ జరిగిందన్నారు.జగన్ పార్టీ, పునాదులు నేరాలు, హత్యలు, అవినీతి, అరాచకం,అణిచివేత పునాదులపై నిర్మించారన్నారు. రాజకీయాలంటే కేవలం సంపాదన, అడ్డు వచ్చినవారిని అణిచివేయడమేన్నారు. ప్రజల గురించి ఆయనకు ఏమాత్రం పట్టలేదన్నారు. వయస్సు వచ్చిన దగ్గర నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వరకు ఆయన చేసిన పనులన్నీ ఇవేనన్నారు.ఆయనలాంటి మనసత్వం ఉన్నవారిని, సభ్యత సంస్కారం లేని వారిని పెంచి పోషిస్తారని, అలాంటి వారికే ప్రమోషన్లు సైతం ఇస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నేతలు ఇళు ్ల, ఆఫీసులపై దాడి చేసిన వారికి మాత్రమే ప్రమోషన్ ఆయన ఇస్తారని గుర్తు చేశారు. ప్రజాలను కుల, మత వర్గాలుగా విభజించి తన దోపిడీని సాగించాలనే ఆలోచనున్న వ్యక్తిని అన్నారు. ఆయన్ని అనుసరిస్తే సమాజం ఎటువైపు వెళ్తుందో ఊహించలేమన్నారు.జగన్ అధికారంలోకి రాకముందు బలైన వ్యక్తి కోడి కత్తి శ్రీను అని చెప్పారు ఏబీవీ. దళిత యువకుడి జీవితాన్ని చిదిమేసిన వ్యక్తి జగన అని అన్నారు. ఆ కేసుకు సంబంధించి ముఖ్యమైన పత్రాలు ఆయన మీడియాకు అందజేశారు. కోడికత్తి శ్రీను వ్యవహారం మాత్రమే కాదని, ఎన్నో విషయాల్లో ఆయన స్వభావం బయటపెట్టుకున్నారని వివరించారు. సమయం వచ్చినప్పుడు ప్రజలు, మీడియా ముందు చెబుతానని వెల్లడించారు. ఆయన మాటల వ్యవహారశైలిని గమనించినవాళ్లు మాత్రం అయితే జనసేన, లేకుంటే బీజేపీలో చేరడం ఖాయమని అంటున్నారు.2014-19 మధ్యకాలంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా వ్యవహారించారు ఏబీ వెంకటేశ్వరరావు. అయితే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక ఆరోపణలతో ఆయన్ని సస్పెండ్ చేసింది. గడిచిన ఐదేళ్లు జగన్ ప్రభుత్వంపై పోరాటం చేశారు ఆయన. పదవీ విరమణకు ముందు ఉదయం డ్యూటీలో జాయిన్ అయి సాయంత్రం రిటైర్ తీసుకున్నారు.

# మళ్లీ కీలకంగా సజ్జల

విజయవాడ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీ రాజకీయ వ్యవవహారాల కమిటీని పునర్ వ్యవస్థీకరించారు. కీలక నేతగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డిని చైర్మన్ గా ప్రకటించారు. మరో 33 మంది సభ్యులను ప్రకటించారు. ఈ కమిటీ నిర్ణయాల ద్వారా పార్టీ కార్యక్రమాలు ఖరారు అవుతాయి. నిజానికి వైసీపీలో పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ మొదటి నుంచి ఉంది. ఇది ఓ రకంగా పొలిట్ బ్యూరో లాంటిది. కానీ సమావేశాలు జరిగినట్లుగా పెద్దగా సమాచారం బయటకు రాదు. పార్టీ పదవులు ఇవ్వాలనుకున్న సీనియర్లకు ఇందులో సభ్యులుగా నియమించేవారు. అయితే అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డితో పాటు సజ్జల రామకృష్ణారెడ్డి తీసుకునే నిర్ణయాలతో పార్టీ కార్యక్రమాలు నడిచిపోయేవి. ఇప్పుడు పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో పీఏసీని ఏర్పాటు చేసినట్లుగా వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.పార్టీని నడిపించే ఈ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీకి సజ్జల రామకృష్ణారెడ్డిని ఇంచార్జ్ గా నియమించడం ఆసక్తికరంగా మారింది. జగన్మోహన్ రెడ్డి ఓ కోటరీలో ఉండిపోయారని.. ఆ కోటరీకి సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వం వహిస్తారన్న ఆరోపణలు కొంత కాలంగా వస్తున్నాయి. అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకోలేదు. మళ్లీ సజ్జల రామకృష్ణారెడ్డికే ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు పార్టీలోని ఆయన వ్యతిరేకులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగళూరుకే పరిమితమవుతున్నారు. వారంలో రెండు, మూడు రోజులు మాత్రమే తాడేపల్లి నివాసానికి వస్తున్నారు. పార్టీ వ్యవహారాల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డినే మిగతా అన్ని విషయాలు చూసుకునేందుకు వీలుగా పీఏసీకి కన్వీనర్ పదవి ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రధాన సలహాదారుగా సజ్జల ఉన్నారు. పార్టీని, ప్రభుత్వాన్ని నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించేవారు.

అయితే ఆయన తీరు వల్లనే పార్టీ ఓడిపోయిందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. కోటరీ పేరుతో జగన్ కు అత్యంత సన్నిహితుడు అయిన విజయసాయిరెడ్డి పార్టీ వీడటంతో సజ్జల రామకృష్ణారెడ్డికి ఎదురు లేకుండా పోయింది. ఆయన పార్టీలో కీలక నేతగా ఉన్నారు. ఆయన చెప్పిందే వేదమని.. జగన్మోహన్ రెడ్డి కూడా ఆయనను కాదనలేని పరిస్థితి వచ్చిందన్న అభిప్రాయం వైసీపీలో వినిపిస్తోంది.

విజయసాయిరెడ్డి ఉక్కపోత తట్టుకోలేక బయటకు వచ్చారు.. ఇప్పుడు సజ్జలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఇష్టం లేని మరికొంత మంది నేతలు కూడా బయటకు వస్తారన్న ప్రచారం జరుగుతోంది. జగన్ ను నేరుగా కలవడానికి నేతలకు అవకాశం లేదు. సజ్జల ద్వారానే జరగాలి. ఆయన తమను జగన్ వద్దకు పోనివ్వడం లేదని చాలా మంది ఫీలవుతున్నారు. వీరు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# 6 లైన్ రోడ్డుగా నేషనల్ హైవే 65

విజయవాడ : హార్బర్లను నేషనల్ హైవేలకు అనుసంధానం చేయాలనే ప్రతిపాదనలు ఇటీవల తెరపైకి వచ్చాయి. దీంట్లో భాగంగా.. విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదానిరి విస్తరించనున్నారు. దీంతో ఈ మార్గంలో ఉన్న ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

విజయవాడ- మచిలీపట్నం నేషనల్ హైవే 65ని ఆరు వరుసలుగా విస్తరించేందుకు.. ఎన్‌హెచ్ఏఐ కార్యాచరణ ప్రారంభించింది. జాతీయ రహదారులను నౌకాశ్రయాలకు అనుసంధానం చేసే ప్రాజెక్టులో భాగంగా.. ఈ రహదారిని మచిలీపట్నం పోర్టు వరకూ విస్తరిస్తారు. ఇందుకోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేస్తున్నారు. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు జాతీయ రహదారి 63 కిలో మీటర్ల మేర ఉంది. దీంట్లో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కంకిపాడు- ఉయ్యూరు మధ్య చలివేంద్రపాలెం సమీపంలో క్రాస్ అవుతుంది. 2.చలివేంద్రపాలెం నుంచి మచిలీపట్నం వరకు 44 కిలోమీటర్ల మేర ప్రస్తుతమున్న 4 వరుసల రోడ్డును ఆరు వరుసలుగా విస్తరిస్తారు. మచిలీపట్నం సమీపంలో ఒంగోలు- కత్తిపూడి జాతీయ రహదారి రెండు వరుసలుతో ఉంది. దీన్ని మాచవరం రైస్‌మిల్లు వరకు 4 కిలోమీటర్లు నాలుగు వరుసలుగా విస్తరిస్తారు.మాచవరం రైస్ మిల్లు వద్ద నుంచి పోర్టుకు 3.7 కిలోమీటర్లను నాలుగు వరుసలతో కొత్తగా రహదారిని నిర్మిస్తారు. వీటిలో ఆరు వరుసలుగా విస్తరించనున్న 44 కి.మీలతోపాటు 3.7 కి.మీ. మేర నాలుగు వరుసల హైవే నిర్మాణాన్ని ఎన్‌హెచ్ఏఐ చేపడుతుంది.ఒంగోలు- కత్తిపూడి హైవేలో 4 కిలోమీటర్ల మేర విస్తరించే పనులను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) పర్యవేక్షిస్తుంది. ఈ రహదారికి చెందిన డీపీఆర్ తయారీ బాధ్యత చైతన్య, ఎంఎస్ పార్క్ జేవీ సంస్థకు అప్పగించారు.విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఉన్న హైవేలో.. ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే ప్రాంతం నుంచి మాత్రమే రహదారిని విస్తరించనున్నారు..విజయవాడలోని బెంజ్ సర్కిల్ నుంచి పోరంకి, పెనమలూరు కూడలి, కంకిపాడు మీదుగా చలివేంద్రపాలెం వరకు 19 కిలోమీటర్ల మేర ఉన్న మార్గాన్ని ఆరు వరుసలుగా విస్తరించడంపై ఇంకా స్పష్టత లేదు.విజయవాడ నగర పరిధిలో వాహన రద్దీ ఈ పరిధిలోనే ఎక్కువగా ఉంటుంది. హైవే నుంచి పోర్టు కనెక్టివిటీకి ఎన్‌హెచ్ఏఐ ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే ప్రాంతం నుంచే పోర్టుకు అనుసంధానంపై ప్రస్తుతం దృష్టిపెట్టినట్టు అధికారులు చెబుతున్నారు.హైవే విస్తరణతో రోడ్డు వెడల్పు అవుతుంది. దీనివల్ల ట్రాఫిక్ సాఫీగా సాగుతుంది. వాహనాల రాకపోకలు సులువుగా ఉండటం వల్ల ప్రయాణ సమయం తగ్గుతుంది.విజయవాడ - మచిలీపట్నం మధ్య వాణిజ్య సంబంధాలు మెరుగుపడతాయి. సరుకు రవాణా సులువుగా, త్వరగా జరుగుతుంది ఇది వ్యాపారాలకు లాభదాయకం.మచిలీపట్నం సమీపంలోని మంగినపూడి బీచ్ వంటి పర్యాటక ప్రాంతాలకు వెళ్లడం సులభమవుతుంది. మంచి రోడ్డు సౌకర్యం పర్యాటకులను ఆకర్షిస్తుంది.

# మంత్రుల పేషీలపై అవే కళ్లు

## వారిని వదిలించుకోవాలని వార్నింగ్

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రుల పేషీలపై ఒక కన్నేసి ఉంచారు. నిరంతరం నిఘా పెట్టారు. మంత్రుల పేషీల్లోని ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లపై ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతో వారిపై చర్యలకు దిగుతున్నారు. నేరుగా ఆయన రంగంలోకి దిగి వారిని తొలగించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే మంత్రి కొల్లు రవీంద్ర ఓఎస్డీపై అవినీతి అరోపణలు రావడంతో అతనిని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇంటలిజెన్స్ నివేదికలను ఎప్పటికప్పుడు తెప్పించుకుంటూ మంత్రుల పేషీల్లో ఏమాత్రం అవినీతి జరుగుతున్నప్పటికీ వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. అవినీతిని సహించేది లేదని, అవినీతికి పాల్పడితే ఎవరిని ఉపేక్షించేది లేదని చంద్రబాబు తరుచూ హెచ్చరిస్తూనే ఉన్నారు. అధికారిక వర్గాల్లో అవినీతి జాడ్యం అధికంగా ఉందని, వైసీపీ హయాంలో ఈ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు మారాలన్నారు. అయినా, కొంతమంది అధికారులు మారినట్లు కనిపించడం లేదు. ఈ క్రమంలోనే ఆ అధికారుల తీరుపై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది.కొంతమంది మంత్రుల ఓఎస్డీ, పీఎస్ , పీఏలపై అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై నిఘా వర్గాల నుంచి ఎప్పటికప్పుడు చంద్రబాబు నివేదిక తెప్పించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే మంగళవారం ఏపీ కేబినేట్ సమావేశం జరగనున్న నేపథ్యంలో మంత్రుల పేషిలో కొనసాగుతున్న అవినీతి వ్యవహారంపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.ముఖ్యమంత్రి హెచ్చరించినా కొంతమంది మంత్రుల సిబ్బంది ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రి కొల్లు రవీంద్ర ఓఎస్డీపై అవినీతి ఆరోపణలు రావడంతో అతని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గతంలోనూ హోంమంత్రి అనిత పీఏపై ఫిర్యాదులు రాగానే విధుల నుంచి తొలగించాలని ఆదేశించారు. మరికొంతమంది మంత్రుల సిబ్బందిపై ఆరోపణలు వస్తుండటంతో కేబినేట్ భేటీ సందర్భంగా సిబ్బందిపై నిఘా ఉంచడం, అవినీతిని అరికట్టే చర్యలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.కొందరు మంత్రులు హెచ్చరించినా వినకపోవడంతో వారిపై నేరుగా చర్యలకు దిగుతున్నారు.గతంలోనూ హోంమంత్రి వంగలపూడి అనిత పీఏపై ఫిర్యాదులు రావడంతో వెంటనే విధుల నుంచి తొలగించాలని చంద్రబాబు ఆదేశించారు. ఇంకా అనేక మంది మంత్రుల పేషీల్లో ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లు చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న నిఘా సంస్థల నివేదికలతో చంద్రబాబు నాయుడు మంత్రులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. గుడ్డిగా వారిని నమ్మవద్దని, వారిపై ఒక కన్నేసి ఉంచాలని చెబుతున్నప్పటికీ వారిపై ఎక్కువగా ఆధారపడుతున్న మంత్రుల పేషీల్లోనే ఈ రకమైన తతంగం జరుగుతుందని గుర్తించారు. దీంతో మంత్రులకు తెలియకుండానే వారి పేషీల్లోని సిబ్బందిని తొలగిస్తున్నట్లు జీఏడీ నుంచి ఆదేశాలు అందతుండం విశేషం. ఈ విషయంపై మంగళవారం జరిగే మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు మరోసారి మంత్రులకు క్లాస్ పీకే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంత్రులు కేవలం తమ శాఖపైన దృష్టి పెట్టడమే కాకుండా తన పేషీలో ఏ: జరుగుతుందన్నది ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ జాగ్రత్తగా లేకపోతే వారు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తారని చంద్రబాబు కేబినెట్ మీటింగ్ లో గట్టిగా చెప్పనున్నారు. ఇప్పటికే కొందరు మంత్రుల ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన నివేదికలను కూడా మంత్రుల ముందు ఉంచనున్నారు. ఇలా ఉపేక్షించుకుంటూ వెళితే మంత్రులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్న హెచ్చరికలు చంద్రబాబు జారీ చేయనున్నారు. దీంతో ఏ మంత్రులకు క్లాస్ పీకుతారన్నది ఉత్కంఠగా మారింది.

# జూన్ 12 న టిడ్కో ఇళ్లలో గృహప్రవేశాలు

కాకినాడ : ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి సంస్థ (ఏపీ టిడ్కో) పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు నిర్మిస్తున్న గృహ సముదాయాలు త్వరలోనే లబ్ధిదారులకు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 12వ తేదీ నాటికి ఈ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని గట్టిగా ఆదేశించడంతో పనులు వేగవంతమయ్యాయి. వాస్తవానికి.. ఈ గృహ నిర్మాణ ప్రాజెక్టు 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజల కోసం 2,592 ఇళ్లను మంజూరు చేయడంతో ప్రారంభమైంది. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం , బయ్యపురెడ్డిపాలెం ప్రాంతాల్లో ఈ నిర్మాణాలు చేపట్టారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే 1,824 ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాగా, దాదాపు 80 శాతం పనులు అప్పుడే పూర్తయ్యాయి. అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రాజెక్టుకు తగిన ప్రాధాన్యం లభించలేదు. మౌలిక సదుపాయాలు కల్పించి.. మిగిలిన పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించాల్సినప్పటికీ.. పనులు మాత్రం అసంపూర్తిగానే ఉండిపోయాయి. ఆ సమయంలో.. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో హడావుడిగా 1,156 మంది లబ్ధిదారులకు కేవలం తాళాలు మాత్రమే అందజేశారు. కనీస మౌలిక వసతులు కూడా లేని ఇళ్లకు తాళాలు ఇస్తే ఎలా నివసించగలమని లబ్ధిదారులు తీవ్రంగా ప్రశ్నించారు. కొద్ది రోజుల్లోనే అన్ని పనులు పూర్తి చేస్తామని అప్పటి పాలకులు హామీ ఇచ్చినా అది కార్యరూపం దాల్చలేదు.రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించింది. లబ్ధిదారుల ఆవేదనను గుర్తించిన ప్రభుత్వం, వెంటనే చర్యలు చేపట్టింది. మూడు రోజుల క్రితం రాష్ట్ర స్థాయి అధికారులు మున్సిపల్ కమిషనర్లతో ఆన్‌లైన్‌లో సమావేశం నిర్వహించి.. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. దీంతో మున్సిపల్ అధికారులు ఇప్పుడు యుద్ధ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణ పనులపై దృష్టి సారించారు.గృహ సముదాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా.. తాగునీటి సరఫరా వ్యవస్థ పూర్తిగా ఏర్పాటు చేయలేదు. సర్వీసు రిజర్వాయర్ల నిర్మాణం పూర్తి చేసి.. పైపులైన్లు వేసి నీటిని అందించాల్సి ఉంది. సీసీ రోడ్ల నిర్మాణం కేవలం పది శాతం మాత్రమే పూర్తయింది. డ్రైనేజీ వ్యవస్థ పనులు సగం వరకే జరిగాయి. సెప్టిక్ ట్యాంకుల నిర్మాణం 60 శాతం, విద్యుత్ పనులు కేవలం 25 శాతం మాత్రమే పూర్తయ్యాయి. ప్రస్తుతం ఈ పనులన్నింటినీ నూరు శాతం పూర్తి చేయడానికి అధికారులు ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారుగతంలో బ్యాంకుల నుండి రుణాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో రుణ వాయిదాలు సకాలంలో చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అద్దె ఇళ్లలో నివసిస్తూ, మరోవైపు సిద్ధంకాని ఇళ్లకు బ్యాంకు వాయిదాలు చెల్లించడం వారికి భారంగా మారింది.

ఈ సమస్యను నర్సీపట్నం శాసన సభ్యులు, శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. బ్యాంకులకు చెల్లించాల్సిన అపరాధ రుసుమును ప్రభుత్వమే భరించి లబ్ధిదారులకు ఆర్థికంగా ఊరట కలిగించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి నుండి సానుకూల స్పందన వస్తుందని లబ్ధిదారులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

మరోవైపు.. ఇళ్లు మంజూరైనప్పటికీ వివిధ కారణాల వల్ల 341 మంది లబ్ధిదారులకు బ్యాంకుల నుండి రుణాలు మంజూరు కాలేదు. వారిలో కొందరు రుణ అర్హత కోల్పోవడం, వయో పరిమితి దాటడం లేదా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వంటి కారణాలను అధికారులు గుర్తించారు. వీరందరికీ అధికారులు నోటీసులు జారీ చేసి.. 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.సొంతంగా డబ్బులు వెచ్చించి ఇళ్లు పూర్తి చేసుకుంటారా.. కుటుంబంలో సంపాదన కలిగిన మరొకరిని చేర్చుకుంటారా లేదా ఇల్లు వద్దనుకుంటున్నారా అని అధికారులు ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. వారి సమాధానాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఒకవేళ ఏమైనా ఇళ్లు మిగిలిపోతే.. అర్హులైన కొత్త లబ్ధిదారులను గుర్తించి వారికి కేటాయించే అవకాశం కూడా ఉంది. ఈ చర్యల ద్వారా ప్రభుత్వం పేదల సొంతింటి కలను త్వరలోనే నిజం చేస్తుందని లబ్ధిదారులు విశ్వసిస్తున్నారు.

# జనసేన ఖాతాలోకి నిడదవోలు మున్సిపాలిటీ

రాజమండ్రి : ఏపీలో జనసేన ఖాతాలో తొలి మున్సిపాలిటీ చేరింది. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీని జనసేన కైవసం చేసుకుంది. నిడదవోలు మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం వీగింది. 13 మంది వైసీపీ కౌన్సిలర్లు జనసేనకు మద్దతు తెలిపారు. టీడీపీతో కలిపి ఆ పార్టీ బలం 15కు చేరింది. దీంతో నిడదవోలు మున్సిపాలిటీని జనసేన కైవసం చేసుకుంది. జనసేన పార్టీకి ఒక్క కౌన్సిలర్ లేకపోయినా మున్సిపాలిటీని దక్కించుకోవడం విశేషం.జీరో సభ్యుల నుంచి మున్సిపాలిటీ జనసేన పరం అయ్యేలా స్థానిక ఎమ్మెల్యే మంత్రి కందుల దుర్గేష్ చక్రం తిప్పారు. మంత్రి కందుల దుర్గేష్ రాజకీయ చతురతతో నిడదవోలు మున్సిపాలిటీ పీఠం జనసేన కైవసమైందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కాగా, కూటమి ప్రభుత్వం పాలన నచ్చి వైసీపీ కౌన్సిలర్లు జనసేనకు మద్దతు తెలిపారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు.మున్సిపాలిటీలో మొత్తం 25 మంది కౌన్సిలర్లు ఉన్నారు. జనసేనకు ఇక్కడ ఒక్క కౌన్సిలర్ కూడా లేరు. గత ఎన్నికల్లో 28 స్థానాలకు గాను 27 స్థానాల్లో వైఎస్ఆర్ సీసీ కౌన్సిలర్లు విజయం సాధించారు. ఒక్క స్థానంలో టీడీపీ కౌన్సిలర్ గెలుపొందారు. కందుల దుర్గేశ్ ఇక్కడ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం, మంత్రి కావడం జరిగింది.మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మొత్తం 13 మంది వైసీపీ కౌన్సిలర్లు పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరారు. మిగతా కౌన్సిలర్లు ఏప్రిల్ 3న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించి కౌన్సిలర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్స్ అఫీషియోగా మంత్రి కందుల దుర్గేశ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఓటుతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. దీంతో నిడదవోలు మున్సిపాలిటీ జనసేన కైవసమైంది.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జనసేన ఖాతాలోకి నిడదవోలు మున్సిపాలిటీ చేరింది. మంత్రి కందుల దుర్గేశ్ రాజకీయ చతురతతో జనసేన ఈ విజయం సాధించిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. 9 నెలల నుంచి నిడదవోలు మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన నచ్చి 13 మంది వైసీపీ కౌన్సిలర్లు జనసేనలో చేరినట్లు స్పష్టం చేశారు.

వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఎంతో ప్రయత్నం చేసినప్పటికీ.. 13 మంది కౌన్సిలర్లు జనసేనకు మద్దతు తెలిపారు. ఇకపై నిడదవోలు మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో పయనించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు అభివృద్ధి పనులకు మంత్రి కందుల దుర్గేశ్ నిధులు తీసుకొచ్చారని చెప్పారు.

# ఎంబీబీఎస్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్

విజయవాడ : ఎంబీబీఎస్ పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్ చోటు చేసుకుంది. విజయవాడ సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో వారంలోనే రెండోసారి మాల్‌ప్రాక్టీస్ బయటపడింది. దీంతో పరీక్షల నిర్వహణలో జరిగిన లోపంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే డబ్బులు కూడా చేతులు మారాయని ఆరోపణలు వస్తున్నాయి.విజయవాడలోని సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో జరిగిన ఎంబీబీఎస్ మూడో సంవత్సరం పార్ట్-1 కమ్యూనిటీ మెడిసిన్ పరీక్షలో మాల్ ప్రాక్టీస్ జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు పట్టుపడ్డారు. వారి హాల్ టిక్కెట్లు, గుర్తింపు కార్డులు, సమాధానాల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని మాల్ ప్రాక్టీస్ కమిటీకి పంపారు. వారు మాల్ ప్రాక్టీస్ కమిటీ ముందు విచారణకు హాజరుకానున్నారు.సరిగ్గా మూడు రోజుల క్రితమే సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలోనే ఎంబీబీఎస్ చివరి సంవత్సరం జనరల్ మెడిసిన్ పరీక్షలో మాల్ ప్రాక్టీస్ చోటు చేసుకుంది. పరీక్షలు రాస్తున్న సమయంలో ముగ్గురు విద్యార్థులు జేబుల్లో స్లిప్పులు ఉన్నాయి. వాటిని గుర్తించిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఉన్నతాధికారులు హాల్ టికెట్లు, గుర్తింపు కార్డులు, సమాధానాల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని మాల్ ప్రాక్టీస్ కమిటీకి పంపారు. ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీకి చెందిన ఇద్దరు, నిమ్రా మెడికల్ కాలేజీకి చెందిన ఒకరు స్లిప్‌లతో మాల్ ప్రాక్టీస్ చేశారు. ఆ ముగ్గురు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ కమిటీ ముందు హాజరయ్యారు. ఇంకా ఈ ఘటన మరవకముందే తాజాగా శనివారం మరో ఘటన చోటు చేసుకుంది. విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది.రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీకి అనుబంధంగా ఉన్న అన్ని గవర్నమెంట్ మెడికల్ కాలేజీల్లో పరీక్షలు జరుగుతున్నాయి. అయితే విజయవాడలోని సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో వరుసగా మాల్‌ప్రాక్టీస్ ఘటనలు వెలుగు చూస్తున్నాయి. అయితే పరీక్షలకు ఎగ్జామినర్లు, పరిశీలకులు, ఇన్విజిలేటర్లుగా వైద్యులు కానివారిని నియమించారని ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. శనివారం జరిగిన ఎంబీబీఎస్ మూడో సంవత్సరం పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడ్డారు. సెల్‌ఫోన్‌లు పరీక్ష కేంద్రంలోకి తీసుకెళ్లడంతోనే మాల్ ప్రాక్టీస్ జరుగుతుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పరీక్షల నిర్వహణలో కూడా లోపాలు ఉన్నాయని కొందరు అంటున్నారు. దీనిపై స్పందించిన రిజిస్ట్రార్ రాధికారెడ్డి మాల్ ప్రాక్టీస్ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తామని, ఎగ్జామినర్లకు మెమోలు ఇస్తామని అన్నారు. ఇక నుంచి యూనివర్శిటీ నుంచి డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు పంపి ప్రశ్నాపత్రాలు లీక్ కాకుండా చూస్తామని అన్నారు. బాధ్యుతలపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

**బాలాపూర్, ఏప్రిల్ 15,(ప్రజా కలం)**
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అల్మస్ గూడ కమాన్ నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ గారి శాంతి సందేశం అంబేద్కర్ గారి సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం, మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రాయపోలు మండల కేంద్రంలో దుబ్బాక ఎమ్మెల్యే దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 15.
దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ లు అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు కాంగ్రెస్ పాలనలో విసుకు చెందుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని, అవసరమైతే ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని కూలగొట్టాలని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

ఎమ్మెల్యే వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక ఎమ్మెల్యేను అడ్డుకుంటారన్నారు.

దౌల్తాబాద్ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు లాలు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం ముబారస్ పూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో నీలిరంగు జెండాను కింద పడవేసి అంబేద్కర్ ను అవమానించారన్నారు. వెంటనే ఎమ్మెల్యే పై చర్యలు తీసుకొని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు.

దుబ్బాకలో ప్రజలకు డబ్బులను పంపిణీ చేసి గెలిచిన ఎమ్మెల్యేకు ఏలాంటి విలువలు తెలియవన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి విజయ భాస్కర్ రెడ్డి, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు, గోపాల్, కిష్టారెడ్డి, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, స్వామి, నాగులు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పాపని నరేష్, ప్రశాంత్, ఇప్ప మల్లేశం, దుర్గ ప్రసాద్, చందు, సతీష్, ఆంజనేయులు, రాజు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లారిటీ... ఆ భూమంతా సర్కారుదే

హైదరాబాద్ : కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారులు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలతోపాటు.. హెచ్‌సీయూకి కేటాయించిన భూములన్నీ రాష్ట్ర ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు నియమించిన కమి టీకి నివేదిక ఇచ్చారు. ఇప్పటివరకూ ప్రభుత్వ రికార్డులలో హెచ్‌సీయూ పేరుతో పట్టాలేదని.. అవన్నీ ప్రభుత్వ భూములుగా రికార్డుల్లో ఉన్నాయంటూ నివేదికలో పేర్కొన్నారు. 50 ఏళ్ల కిం దట అప్పటి ప్రభుత్వం వర్సిటీ ఏర్పాటు కు అడ్వాన్స్ పొజిషన్ పద్దతిలో 2 వేల 375 ఎకరాలు ఇచ్చిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై ప్రభుత్వం, పలు సంఘాలు, రాజకీయ నేతలతో వేర్వేరుగా భేటీ అయిన కమిటీ సభ్యులు చివరగా రెవెన్యూ అధికారు లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రెవెన్యూ రికార్డుల పరంగా అన్ని వివరా లు సమర్పించాలని అడగడంతో రెవె న్యూ అధికారులు నివేదిక సిద్ధం చేసి కమిటీకి అందజేశారు. ఊఅజకు కేటా యించిన భూముల్లో ప్రభుత్వ, ప్రజా అవసరాల కోసం అప్పుడప్పుడూ అవస రమైన మేరకు తీసుకున్నామని రెవెన్యూ అధికారులు నివేదికలో తెలిపారు. ఇలా తీసుకున్న ప్రతిసారీ వర్సిటీ పరిపాలనా విభాగం అధికారులకు సమాచారం ఇచ్చామని చెప్పారు.క్రీడల అభివృద్ధి, ఇతర అవసరాలకు 2002, 2003 సంవత్సరాల్లో 534 ఎకరాలు ఊఅజ నుంచి తీసుకున్నామని రెవెన్యూ అధికా రులు నివేదికలో పేర్కొన్నట్టు సమా చారం. ఇందులో ఎఓఉ అకాడమీస్ భారత్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కంచ గచ్చి బౌలిలోని 400 ఎకరాలు, ప్రస్తుత ఎఔఊకు 134 ఎకరాలు అప్పటి ప్రభుత్వం కేటాయించింది. ఐఎంజీ సంస్థ ఒప్పం దం ప్రకారం క్రీడల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో 2006లో 400 ఎకరాలను వెనక్కి



తీసుకుంటూ అప్పటి ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసిందని నివేదికలో పేర్కొన్నారు. 534 ఎకరాలకు బదులుగా గోపన్‌పల్లిలో 397 ఎకరాలు ఊఅజకు తిరిగిచ్చామం టూ.. వాటికి సంబంధించిన ధ్రువ పత్రాలను నివేదికతో పాటు పొందుపరిచారు.తమకు కేటాయించిన 400 ఎకరాల భూములను తిరిగివ్వాల ంటూ ఐఎంజీ భారత్ సంస్థ 2006లో వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. స్టే విధించిందని, అప్పటి నుంచి ఆ భూములను ఎవరూ పట్టించుకోకపోవడంతో చెట్లు, పొదలు పెరిగా యని అధికారులు నివేదికలో వెల్లడిం చారు. ఆ భూములు ప్రభుత్వానివేనని 2024 మార్చిలో హైకోర్టు, 2024 జూన్‌లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాయని తెలిపారు.ఇదిలా ఉంటే.. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వివాదం పరిష్కార మార్గాలపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ చేసింది. ఇందులో భాగంగా చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెకర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియల్, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు శనివారం రాత్రి ఢిల్లీకి వెళ్లారు. సుప్రీం కోర్టుకు చీఫ్ సెక్రటరీ సమర్పించాల్సిన కౌంటర్ అఫిడవిట్, ఈ నెల 16న జరగనున్న విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫున వినిపించాల్సిన వాదనలపై సీనియర్ న్యాయవాదులతో రెండు మూడు రోజుల పాటు సంప్రదింపులు జరుపనున్నారు. తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకు పనులన్నింటినీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయి. దీనికి తోడు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీని ఏర్పాటు చేసిన సుప్రీంకోర్టు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది ముగ్గురు సభ్యుల బృందం ఆభూముల్లో పర్యటించి, అక్కడి జీవ వైవిధ్యాన్ని, చెట్లు నరికివేసిన దృశ్యాలను, వన్యప్రాణుల సంచారాన్ని, పర్యావరణానికి జరుగు తున్న నష్టాన్ని అధ్యయనం చేసింది. సెంట్రల్ వర్సిటీ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులతో కమిటీ విడివిడిగా సమావేశమైంది. ఈ భూముల్లో ప్రభుత్వం చేపట్టిన పనులపై చీఫ్ సెక్రటరీ సహా వివిధ విభాగాల అధికారులతో రివ్యూ నిర్వహించారు. చెట్ల నరికివేతకు అవసరమైన అనుమతులు పొందిన విషయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 16న విచారణ జరిగే సమయానికి మధ్యంతర రిపోర్టును సుప్రీంకోర్టుకు సమర్పించనుంది.మరోవైపు చీఫ్ సెక్రటరీపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ కౌంటర్ అఫిడవిట్‌లో పూర్తి వివరాలు వెల్లడించాలని ఆదేశించింది. దీంతో పొందుపర్చాల్సిన అంశాలపై రెవెన్యూ, అటవీ, పరిశ్రమల శాఖ అధికారులతో పలుమార్లు సమావేశమైన చీఫ్ సెక్రటరీ .. ఆ భూమితో సెంట్రల్ వర్సిటీకి సంబంధం లేకపోవడం, పూర్తిగా రెవెన్యూశాఖకు చెందినదేనని ధృవీకరించే రికార్డులు, ఉమ్మడి రాష్ట్రంలో ఆ భూమిని ప్రైవేటు సంస్థకు అప్పజెప్పూ తీసుకున్న నిర్ణయం.. వీటన్నింటినీ ఆ అఫిడవిట్‌లో పొందు పర్చాలని సీఎస్ భావిస్తున్నారు.జీవ వైవి ధ్యం, పర్యావరణ పరిరక్షణ, చెట్ల నరికివేత, వన్యప్రాణుల సంచారం, భూ యాజమాన్య హక్కులు తదితర లీగల్ అంశాలపై సీనియర్ న్యాయవాదులతో సంప్రదింపుల తర్వాత అఫిడవిట్‌కు తుది రూపు ఇచ్చే అవకాశముంది. ప్రభుత్వ ఉద్దేశాలన్నింటినీ న్యాయవాదులకు వివరించి ఈ నెల 16న దీటుగా వాదనలను వినిపించాలన్నదే సీఎస్ టీమ్ ఢిల్లీ టూర్ ప్రధాన లక్ష్యం.

# కొత్తగూడ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కందుకూరు పోలీసులు

కందుకూరు, ఏప్రిల్ 15,(ప్రజా కలం)
కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని కొత్తగూడ పంచాయతి సెక్రేటరి అయిన రాథోడ్ ఉమాదేవి, వైఫ్ ఆఫ్ వెంకటేశ్వర్ నాయక్ ఒక గుర్తు తెలియని వ్యక్తి పిర్యాదు ప్రకారం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మరణం గురించి కేసు నమోదు జరిగింది. ఫిర్యాదు వివరాలు కందుకూర్ గెట్ నుండి



హైదరాబాద్ వెళ్ళే దారిలో ఏడమ వైపున కొత్తగూడ గ్రామ పరిధిలో బాలాజీ వెంచర్ వద్ద ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి చనిపోయి పడి ఉన్నాడు అని ఉమాదేవి కి సమాచారం రాగా ఆమె, కొత్తగూడ గ్రామ పంచాయితీ సిబ్బంది కలిసి అక్కడకు వెళ్ళి చూడగా, అక్కడ పొలంలో ఒక మగ వ్యక్తి సుమారు 40-45 సవత్సరాల వయస్సు కలిగి, శరీరానికి నూనె అంటి ఉంది. అతను 5.6 అడుగుల ఏత్తు ఉండి, నలుపు రంగులో కోలా మొహం కలిగి, శరీరం మీద లోదుస్తువులు తప్ప ఏటువంటి దుస్తువులు లేకుండా విగతజీవిగా పడి ఉన్నాడు. అయితే అతనిని పరిశీలించి చూడగా వంటి పైన ఎలాంటి గాయాలు లేవు. చుట్టుపక్కల వారి ద్వారా తెలిసింది ఏమనగా అట్టి వ్యక్తి కొన్ని రోజులనుండి పరిసర ప్రాంతాలలో తిరుగుతూ భిక్షాటన చేసేవాడని తెలిసింది. అట్టి వ్యక్తికి వంటిపైన బట్టలు లేకపోవడంతో ఎండలో తిరుగుతూ సరైన ఆహారం లేకపోవడంతో వడదెబ్బ వల్లనో లేక అనారోగ్యం వల్లనో చనిపోయినట్లు అనిపిస్తున్నది. ఫిర్యాదుపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, ఆ మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కి తరలించారు. అతని వివరాలు ఎవరికైనా తెలిసినచో పిఎస్ నంబర్ కు 8712662687 కి తెలియజేయాలని కోరారు.

# వేసవి ఎండల దృష్ట్యా నర్సరీ లోని మొక్కలను జాగ్రత్తగా కాపాడాలి

ఎల్లారెడ్డి ఏప్రిల్ 15 ప్రజా కలం ప్రతినిధి : ప్రస్తుత వేసవి ఎండల దృష్ట్యా నర్సరీలోని మొక్కలకు సరిపడ నీరు అందిస్తూ జాగ్రత్తగా కాపాడాలని ఎల్లారెడ్డి ఎంపీడీవో ప్రకాష్ అన్నారు. మంగళవారం




ఆయన మండలంలోని మీసాన్ పల్లి గ్రామ పంచాయతీని తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా స్మశాన వాటిక, కంపోస్ట్ షెడ్, పల్లె ప్రకృతి వనం,నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబంధించిన ఆస్తులను పరిరక్షించడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు, కారోబార్ అనిల్, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

# చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్, ఏప్రిల్ 15, (ప్రజా కలం)
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్‌లో టీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏప్రిల్ 27న వరంగల్‌లో జరగబోయే భారీ బహిరంగ సభ “చలో వరంగల్”ను ఘనవిజయంగా నిర్వహించాలనీ, ప్రతీ కార్యకర్త తన పాత్ర



పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని మరింత పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె స్పష్టం చేశారు.నియోజకవర్గం మొత్తం నుండి కార్యకర్తలు భారీగా తరలివచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలియజేశారు. ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి బలమైన కండగా నిలవాలని, వరంగల్ సభ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా టీఆర్ఎస్ శక్తిని ప్రతిపాదించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ సమావేశంలో టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీఆర్‌లో ఎంత మార్పో?

హైదరాబాద్ : జై శ్రీరామ్. జైజై శ్రీరామ్. హనుమాన్ జయంతి ధూంధాంగా జరి గింది. శోభయాత్రతో మారుమోగింది. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు.. మాలధారులకు సామూహిక భోజనాల తో పండగ వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. తన సొంత నియోజకవర్గం సిరిసిల్లలో హనుమాన్ జయంతి వేడుకలకు హాజరయ్యారు. పూజలు నిర్వహించి.. భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. జై శ్రీరామ్.. జై హనుమాన్.. అంటూ గొంతెత్తి నినదించారు. ఆ వీడి యోను బీజేపీ శ్రేణులు ఇప్పుడు విపరీతంగా ట్రోల్ చేస్తున్నారు. గతంలో శ్రీరాముడి గురించి కేటీఆర్ చేసిన కామెంట్స్‌ను, ఇప్పటి విజువల్స్‌ను ఎడిట్ చేసి.. మీమ్స్‌తో సోషల్ మీడియాలో దుమ్ము రేపుతున్నారు.జై శ్రీరామ్ నినాదంపై గతంలో కేటీఆర్ కాంట్రవర్సీ వ్యాఖ్యలు చేశారు. బీజేపీని, మోదీని విమర్శించే క్రమంలో.. జై శ్రీరామ్ నినాదం ఏమైనా కడుపు నింపుతుందా? అని అన్నారు. ఎవరైనా పిల్లలు జై శ్రీరామ్ అంటే వారిని కూడా సంజాయించాలే.. అని కేటీఆర్ అన డం అప్పట్లో వివాదంగా మారింది. కాలం గిర్రున తిరిగి.. అధికారం తిరగ బడటంతో.. కేటీఆర్‌లోనూ మార్పు వచ్చిందంటూ కామెంట్లు వినిపిస్తు న్నాయి. జై శ్రీరామ్ నినాదంతో కడుపు నిండుతుందా? అన్న నాయకుడే ఇప్పుడు హనుమాన్ జయంతి వేడుకల్లో ఉత్సాహంగా భాగస్వామి కావడంపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. తానూ హిందువునేనని, దేవుడిని మొక్కుతానని, పూజలు చేస్తానని.. అనడమే కానీ కేటీఆర్ ఇలా బహి రంగంగా దైవకార్యక్రమంలో పాల్గొనడం అరుదనే చెబుతున్నారు. ఎమ్మెల్సీ కవిత మాత్రం తరుచూ కొండగట్టు అంజన్న ఆలయానికి వెళ్తుంటారు కానీ.. కేటీఆర్ అలా గుళ్లకు, ఇలా పూజలు అటెండైన సందర్భాలు తక్కువే.

# ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడీ

## జె బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 15, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం దుబ్బచర్ల ,లిల్లీ పూర్,కళ్లెం చెరువు తండా గ్రామాలలో నిర్వహించిన జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ సమావేశనికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. జై భీమ్ జై బాబు జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని అన్నారు.



ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వం విధానాలను ప్రజలు వివరించాలని పార్టీ నేతలు కార్యకర్తలుకు పిలుపునిచ్చారు.రాహుల్ గాంధీ భారత్ జోడయాత్ర ద్వారా దేశ ప్రజలను సమనత్వం చైతన్యవంతం చేశారని అన్నారు. 11 ఏళ్లగా రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని మండిపడ్డారు. జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాక్యాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు రాజ్యాంగ విలువలని గౌరవిస్తూ రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ తీసుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆవుల యాదయ్య, కాకిశ్వర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ,హరికృష్ణ గౌడ్ బ్లాక్ ప్రెసిడెంట్, ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ, లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ కొల్లపడ్కల్ యాదయ్య, జాల కృష్ణ,హనుమంతు రెడ్డి,కుమార్ యాదవ్,నర్రా శేఖర్, డీలర్ జంగయ్య,మాజీ ఎంపీటీసీ కొమురయ్య, రాజు నాయక్ అధ్యక్షులు శివ,మహేశ్వరం గ్రామీణ పట్టణ అధ్యక్షులు లాజర్,పోరండ్ల పాండు, ,మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గులూరి రాజు, చేపంగి మల్లేష్, అమీర్‌పేట్ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ ,చేపంగి ప్రవీణ్,మాజీ ఎంపిటిసి పాండు నాయక్,దుబ్బచెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు పాపయ్య, పాండు, దయాకర్,రవీందర్, యాదయ్య, సుభాష్ బాలరాజు రాజశేఖర్, మందుల శామ్యూల్, సుధాకర్ వెంకటయ్య , దయాకర్ గ్రామ శాఖ అధ్యక్షులు,జగదీష్,జాను నాయక్,రాజు నాయక్,గట్టుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సదత్, బుల్లి పాక గోవర్ధన్, పాపయ్య, బాల్రెడ్డి విజయరెడ్డి సంజీవరెడ్డి రమేష్ విష్ణు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్ట్ మీసాల ఎల్లేష్ కు దళిత రత్న అవార్డు

## - దళిత రత్న అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది

కాంటోన్మెంట్ ఏప్రిల్ 15 ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఎస్సీ షెడ్యూల్ కులాలు సంయుక్తంగా 2025 ఏడాది గాను మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా, జర్నలిస్ట్ మీసాల ఎల్లేష్ దళిత రత్న అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రవీంద్రభారతిలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.దళిత జాతి కోసం కృషి చేస్తున్న వారికి ఈ అవార్డు అందజేయడం అనవాయితీగా వస్తుంది.ఈ సందర్భంగా దళితరత్న అవార్డు అందుకున్న మీసాల ఎల్లేష్ మాట్లాడుతూ తనకు దళిత రత్న అవార్డు రావడంపై తనతో బాధ్యత మరింత పెరిగిందని, దళిత జాతిని చైతన్యం చేసి రాజ్యాధికారం సాధించే దిశగా కృషి చేస్తానని అన్నారు. గత 15 సంవత్సరాలుగా గురుకులాలలో నాణ్యమైన విద్య, దళితులకు కేటాయించిన పరంపోగు, ఇనాం భూములకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు అంటరానితనం, కులవివక్షత నిర్మూలన కోసం పోరాటం చేస్తున్నారు.2009 విద్య హక్కు చట్టం అమలు చేయాల ఎస్సీలో 59 కులాలకు జనాభా దమాష ప్రకారం ఎవరి వాటా వారికి అందించాలని డిమాండ్ చేశారు. దళిత సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమం,ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకుడిగా, తెలంగాణ దండోరా రాష్ట్ర కోఆర్డినేటర్ గా అనేక విభాగల్లో పని చేసి దళితుల కోసం ఎల్లేష్ పోరాటం చేసశారు.తాజాగా దళిత జాతినీ చైతన్యం చేయడంలో ఎన్నో కార్యక్రమాలు ఉద్యమాలు చేపట్టారు. తెలంగాణ దండోరా సంఘంలో మీసాల రామన్న నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టి తనతో పాటు మరో ఆరుగురికి దళిత రత్న అవార్డులు రావదానికి కృషి చేశారు.దళిత రత్న అవార్డులకు ఎంపిక చేసి, అవార్డు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, మహనీయుల జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ,చెరుకు రామచందర్,తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న,తనకు సహకరించిన దళిత సంఘాల నాయకులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



# సంగారెడ్డి జీవిత బీమా సంస్థ లియాఫీ నూతన సంగం సభ్యుల ఎన్నిక



ప్రజా కలం ప్రతినిధి సంగారెడ్డి ఏప్రిల్ 15 సంగారెడ్డి జీవిత బీమా సంస్థ ఏజెంట్ల సంఘం లియాఫీ సంగారెడ్డి బ్రాంచ్ అధ్యక్షులు స్వరూప్ చంద్ర అధ్యక్షులు రామస్వామి జనరల్ సెక్రటరీ సునీల్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఏజెంట్ల సంఘాన్ని నూతన బాడీని ఎన్నుకోవడం జరిగింది

అధ్యక్షునిగా గున్న ప్రభాకర్ సెక్రటరీ గా లక్ష్మణ్ యాదవ్ ట్రెజరర్ గా గౌత సురేష్ ఏజెంట్లు ఓట్లు వేసి గెలిపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఎన్నుకున్నటువంటి బాధ్యతను నిరంతరంగా పనిచేస్తూ మంచి పేరును తెస్తామని వారు చెప్పారు

ఈ కార్యక్రమంలో బీమా ఏజెంట్లు ఉన్నారు

# అడవి పంది దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు

## - ఆస్పత్రిలో బాధితుడిని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కే ఎస్ ఎన్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 15 ప్రజా కలం ప్రతినిధి : మండలం లోని అన్నా సాగర్ గ్రామానికి చెందిన కొనగోళ్ల సాయిబాబా అనే వ్యక్తి మంగళవారం తన పొలం వద్దకు వెళుతుండగా అడవి పంది





దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. అనంతరం అతన్ని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆసుపత్రికి వెళ్లి అడవి పంది దాడిలో గాయపడిన సాయిబాబాను పరామర్శించారు. అనంతరం ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అలాగే ఫారెస్ట్ అధికారి పృథ్వీరాజ్ తో ఫోన్లో మాట్లాడి సాయిబాబాకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి సామెల్, అన్నా సాగర్ గ్రామ మాజీ సర్పంచ్ గురు ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామా గౌడ్, తదితరులు ఉన్నారు.

# రాష్టానికే తలా మాణికంగా కంటోన్మెంట్ అభివృద్ధి- ఎమ్మెల్యే శ్రీ గణేష్

## ప్రత్యేక నిధులు కోసం మంత్రి పొన్నంకు లిఖిత పూర్వక విజ్ఞప్తి

కాంటోన్మెంట్ ఏప్రిల్ 15 ప్రజాకలం ప్రతినిధి

కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ జిల్లా ఇంచార్జ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీకువెళ్లారు.మంత్రి నివాసంలో ఆయన్ని కలిసిన ఎమ్మెల్యే శ్రీగణేష్ వినతిపత్రాన్ని అందించారు. నియోజకవర్గంలో నిర్మాణం చేపట్టి నిలిచి పోయిన కమ్యూనిటి హాల్స్ పూర్తి చేయాలని,మరిన్ని హాల్స్ నిర్మించాలని కోరారు.మహిళా సంఘాల కోసం మహిళా భవనాలు ఏర్పాటు చేయాలని, ప్రజల ఆరోగ్యం కోసం పచ్చదనం తో కూడా ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. నియోజకవర్గం లోని పార్కుల అభివృద్ధి చేయాలని, వాటిలో వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేసి పిల్లలకు క్రీడా పరికరాలు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు.నియోజకవర్గం లో గ్రేవ్ యార్డ్స్ ను అభివృద్ధి చేయుడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని వినతిపత్రంలో పొందూరిచారు.నియోజకవర్గ అభివృద్దే తన ముందున్న లక్ష్యమని,అందుకు కావల్సిన నిధులు తీసుకువస్తాని స్పష్టం చేశారు.కంటోన్మెంట్ ను సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చి దిద్ది రాష్టానికే ఆదర్శంగా చేయడమే తన లక్ష్యం అన్నారు.



# రాజేంద్రనగర్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




రాజేంద్రనగర్, ఏప్రిల్ 15, (ప్రజా కలం)

రాజేంద్రనగర్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మరియు సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు. మంగళవారం నాడు ఆయన కొత్వల్గుడా వద్ద హెచ్ఎం డబ్ల్యూ ఎస్ వారి ఆధ్వర్యంలో రూ. 82.16 కోట్లతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ వద్ద నిర్మించనున్న 20ఏంఎల్డి సామర్థ్యం గల ఎస్ టి పి సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు మరియు రూ. 21.86 కోట్ల తో 6 ఏంఎల్డి సామర్థ్యం గల ఎస్ టి పి నిర్మాణలకు ఆయన శంకుస్థాపన చేశారు.

మౌలిక సదుపాయాలను పెంపొందించడానికి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, తాగు నీటి వసతులు మరియు వీధి లైట్స్ ఏర్పాట్లులలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసే బాధ్యత తనకుందన్నారు. కాంట్రాక్టర్లు ఉన్నత ప్రమాణాలను పాటించాలని ఆయన కోరారు,

నియోజకవర్గం మోడల్గా మార్చడానికి ప్రతి ఒక్కరూసహకరించాలని అన్నారు.

# లింగంపేట ఘటనపై ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేసిన దళిత సంఘ నేతలు

## - విచారణ జరిపించి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని వినతి

ఎల్లారెడ్డి ఏప్రిల్ 15 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి రోజు జరిగిన ఫ్లెక్సీ వివాదంలో దళిత నాయకుడు, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు ను బట్టలూడదీసి అర్ధ నగ్నంగా పోలీసులు ఈడ్చుకుపోయి అరెస్టు చేసిన ఘటనపై దళిత సంఘాల నేతలు మంగళవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ నాంపల్లి లోని ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ బక్కి వెంకటయ్యతో భేటీ అయి జరిగిన సంఘటనగురించి వివరించారు. ఈ సందర్భంగా దళిత నాయకుడి బట్టలు ఊడదీసి అరెస్ట్ చేసి అవమానించిన సంఘటనకు కారకులైన పోలీసు అధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఫిర్యాదును పరిశీలించిన చైర్మన్ బక్కి వెంకటయ్య వెంటనే కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో మాట్లాడి దళితులను అవమానించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్, రాష్ట్ర, జిల్లా దళిత సంఘాల నాయకులు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.





### మల్కాజిగిరి స్టేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అగ్నిమాపాక వారోత్సవాలు

# చిన్నతప్పు కూడా ప్రాణాంతక కావచ్చు

## అగ్ని మాపాక వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం

## పలు సూచనలు చేసిన ఎస్ఎఫ్ఓ గణేష్

**మల్లాపూర్,ఏప్రిల్ 15(ప్రజాకలం)**

అగ్ని మాపాక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉప్పల్ బస్టాప్, ఉప్పల్ మెట్రో, మౌలాలి రైల్వేస్టేషన్ పలు ఏరియాలలో అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మల్కాజిగిరి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎస్. గణేష్ తన సిబ్బంది తో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఓ గణేష్ మాట్లాడుతూ.. ప్రమాదం జరిగినప్పుడు గావరపడకుండా వారు ఉంటున్న భవనాన్ని వెంటనే కాళీ చేసి సురక్షితమని చెప్పేవరకు భవనంలోకి ప్రవేశించవద్దని ప్రమాదం సంభవించకుండా సమీపంలోని ఫైర్అల్లారాన్ని మ్రోగించి అప్రమత్తం చేయాలని తెలిపారు. ప్రమాదం సంబవించినప్పుడు క్రిందికి రావడానికి ఎల్లప్పుడు మెట్లను వాడాలని సూచించారు ప్రమాదం సంబవించినప్పుడు సమయాన్ని వృధా చేయవద్దని తెలిపారు. ఇవే కాకుండా ప్రమాదం జరిగిన తర్వాత చేయకూడని విషయాల గురించి కూడా వారు వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే 101 కి సమాచారం అందించాలని కోరారు.




# మినీ ట్యాంక్ బండ్ పై మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలి

## - మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత

ఎల్లారెడ్డి ఏప్రిల్ 15 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ పై మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే ల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ కు పలువురు బహుజన నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని మహిళలకు విద్య అందించాలని పోరాడిన సావిత్రిబాయి పూలే, కుల వివక్ష, సామాజిక రుగ్మతులపై పోరాడిన మహాత్మ జ్యోతి బాపూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఎల్లారెడ్డి అధ్యక్షులు మర్లు సాయిబాబా, బీసీ విద్యార్థి విభాగం కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు సతీష్ పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్

**- కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు..**

**- గులాబి జెండనే మా బలం అంటున్న జనం - 27న వరంగల్ సభకు లక్షలాదిగా తరలిరావాలి**

**- శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద పాదయాత్రను ప్రారంభించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి,**





**వలిగొండ ఏప్రిల్ 15 (ప్రజాకలం ప్రతినిధి):** దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.వరంగల్ జిల్లా వేదికగా జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రను తిరగరాయబోతుందని,నేడు అన్ని రంగాల నోట కేసీఆర్ మాటే వినిపిస్తున్నదని,పదేండ్ల ఆయన పాలనలో అందిన ఫలాలనే అంతా గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ నిజమైన సైనికులుగా ఊళ్లకు ఊళ్లను కలుపుకొని ఈ నెల 27న రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభ నేపథ్యంలో మంగళవారం మండల పరిధిలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వేములకొండ గుట్ట నుండి శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం వరకు 27 వ తేదిన వరంగల్ నగరంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించనున్న రజతోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వల్లమాల కృష్ణ,బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన మహాపాదయాత్ర ప్రారంభానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పాదయాత్రను మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వోసపు వాగ్దానాలను నమ్మి ఓట్లు వేసిన తెలంగాణలో వ్యవసాయం నాశనమైపోయి రైతులకు ఎడుపే మిగింలిందని,మహిళలు, కూలీలు,ఆటో కార్మికులు, యువజనులతోపాటు యావత్ తెలంగాణ సమాజం మోసపోయి గోసపడుతున్నదని,కేసీఆర్ పాలనే బాగుందని,కేసీఆర్ ఉంటే బాగుందని తెలంగాణ సమాజం చర్చించుకుంటుందన్నారు. 27వ తేదిన నిర్వహించే రజతోత్స మహసభ జయప్రదం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం,బీఆర్ఎస్ యువజన విభాగం చేపట్టిన మహాపాద యాత్ర విజయవంతం కావాలని,వరంగల్ మహాసభకు లక్షలాదిగా ప్రజలు,యువకులు, విద్యార్థులు తరలి వచ్చి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కు మరింత శక్తిని అందించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ అధ్యక్షుడు గొంగడి మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,బూడిద బిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి,చింతల వెంకటేశ్వర్ రెడ్డి,క్యామ మల్లేశం,పైళ్ల రాజవర్ధన్రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి,పనుమటి మమత నరేందర్ రెడ్డి,ముద్దసాని కిరణ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఆఫ్రోజ్, కొమిరెలి సంజీవరెడ్డి,దేగల పాండరి,కునపూరి కవిత, మద్దెల మంజుల, పల్సం రమేష్, గూడూరు శేఖర్ రెడ్డి,నాగారం ప్రశాంత్,తొట స్వామి,జానీ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు రాష్ట్ర ప్రభుత్వం దళితరత్న అవార్డు ప్రధానం




**హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాకలం ప్రతినిధి):** అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవ కమిటీ నేతృత్వంలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకి దళితరత్న అవార్డు ఇవ్వడం జరిగింది.

తను చేసిన సేవలు దళిత సంఘాలలో చేస్తున్న సేవలు గుర్తించి మరియు డాక్టర్ గా ఉచిత సేవలు మరియు తోలు పరిశ్రమ పై ఆయన చేస్తున్న పోరాటం దళితులకు మంచి చేయాలన్న ఆయన ఆశయాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని ఆయన చేసే మంచి మంచి కార్యక్రమాలు ఇంకా కొనసాగాలని దళితులకు మరెన్నో సేవలు చేస్తూ హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన మంచి గుర్తింపు పొందినరు అంబేద్కర్ 134వ ఉత్సవంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఉత్సవ కమిటీ చైర్మన్ శాలువాతో సత్కరించి దళిత రత్న అవార్డును బహుకరించారు అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ నేను చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి దళితరత్న అవార్డు ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు . ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎస్సీ వర్గీకరణ చేసి జీవో విడుదల చేసి దళితుల జీవితాలలో వెలుగులో నింపుతున్న ముఖ్య మంత్రి గారికి ధన్యవాదాలు అని అన్నారు. ఇంకా భవిష్యత్తులో మంచి మంచి సేవలు చేస్తూ ముందుకు వెళ్తానని దళిత రత్న అవార్డు రావడం ఇంకా బాధ్యతను పెంచిందని రామకృష్ణ అన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికీ అందించడమే లక్ష్యం

**ఎస్సీ వర్గీకరణ చేసి అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ దే**

**జైబాపు-జైభీమ్ అంటూ గడపగడపకు ప్రచారం చేసిన మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం, ఏప్రిల్ 15,(ప్రజా కలం)**

పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం నాడు కందుకూరు మండల కేంద్రంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంచి ప్రజలకు అవగాహన కల్పించారు కేఎల్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రూ.500 గ్యాస్ సిలెండర్ సహా కొత్తగా రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు.గత ప్రభుత్వంలో 10ఏళ్లు రేషన్ కార్డులు, ఇళ్ల కోసం ఎదురు చూశారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ప్రకారమే రిజర్వేషన్లు వచ్చి సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులుగా బడుగు, బలహీన వర్గాల వారు ఎన్నిక అవుతున్నారని కిచ్చెన్న హర్షం వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలియజేయాలని మనువాద సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు కేంద్ర సర్కార్ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు.సమసమాజ నిర్మాణం జరిగినప్పుడే బీద, ధనిక, కుల, మత, వర్గ వివక్ష తేడా పోతుందన్నారు. కులగణనన చేసి బీసీలకు 42శాతం, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత చేసి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ సామాజిక న్యాయం చేసిందన్నారు. బాపుజీ, అంబేద్కర్, రాజ్యాంగం గురించి అందరికీ తెలియజేయాలని కాంగ్రెస్ శ్రేణులకు లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సహా అన్ని విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రావిరాల గ్రామంలో హనుమాన్ చాలీసా పారాయణం



**- గత 27 సంవత్సరాలుగా కొనసాగుతున్న హనుమాన్ చాలీసా పారాయణం**

**-ప్రతి మంగళవారం రాత్రి 8 నుంచి 9 గంటల వరకు హనుమాన్ చాలీసా పారాయణం**

**-హనుమాన్ చాలీసా పారాయణంతో మనసు బుద్ధి ఆరోగ్యం**

**-ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి**

**-విశ్వహేంద్ పరిషత్ రాంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సౌకుంట్ల శ్రీనివాస్**

**మహేశ్వరం, ఏప్రిల్ 15, (ప్రజా కలం)**

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆధ్యాత్మిక వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి మనసు ప్రశాంతత ఏర్పడుతుందని విశ్వహేంద్ పరిషత్ రాంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సౌకుంట్ల శ్రీనివాస్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో పాత హనుమాన్ దేవాలయం వద్ద గత 27 సంవత్సరాలుగా నిర్విరామంగా హనుమాన్ చాలీసా పారాయణం కొనసాగుతుంది. ఎవరు వచ్చినా రాకపోయినా కచ్చితంగా ప్రతి మంగళవారం రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు హనుమాన్ చాలీసా పారాయణం కొనసాగుతుంది. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సత్సంగ భాగంగా హ్యాపీ మంగళవారం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరుగుతుంది. హనుమాన్ చాలీసా పారాయణానికి గ్రామస్తులు భక్తులు చిన్నపిల్లలు పెద్దవారు ఉత్సాహంగా పాల్గొని పారాయణం నిర్వహించడం జరుగుతుంది. ప్రతి మంగళవారం ప్రతి ఒక్కరు పారాయణం పాల్గొని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సౌకుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక



చింతనతో ప్రతి ఒక్కరికి మనసు ప్రశాంతత ఏర్పడుతుందని హనుమాన్ చాలీసా పారాయణంతో మనలో మంచితనం మానవత్వం తోపాటు ధైర్యం ఆరోగ్యం బుద్ధి మంచి అలవాట్లు పెరుగుతాయని అన్నారు. నేటి ఆధునిక సమాజంలో చరవాణి కి బలవుతున్న పిల్లలు పెద్దలు హనుమాన్ చాలీసా పారాయణంతో ఆరోగ్యంతో పాటు ఆనందం మంచి అలవాట్లు పెరుగుతాయని ప్రతి ఒక్కరు హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని సౌకుంట శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

**జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆకలి తీరుస్తుంది

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య యాదవ్**




సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 15.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా పాలన కొనసాగుతుందని రాష్ట్ర ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయమని రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య అన్నారు. మంగళవారం రాయపోల్ మండల పరిధిలోని సయ్యద్ నగర్, రామారం, గొల్లపల్లి, ఉదయపూర్ గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాలలో పాదయాత్ర నిర్వహిస్తూ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదయపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలియోల్ల స్వామి ఇంటిలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో భోజనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడం కోసం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలను ఆదుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని, మోడీ ప్రభుత్వం పేదలపై మోపుతున్న భారాన్ని ఎండగట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ విజయభాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పావని నరేష్, దుర్గ ప్రసాద్, ఆంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సన్నబియ్యం - సహపంక్తి భోజనం చేసిన మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 15,(ప్రజా కలం)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.రేషన్ దుకాణం ద్వారా సన్నబియ్యం పొందిన బీసీ నాయకులు ఎడ్ల మహేందర్ ముదిరాజ్, రాములు ముదిరాజ్ ఇంట్లో మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ ధనికుడు తినే అన్నం పేదోడు సైతం కడుపు నిండా తినాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్నబియ్యం పథకాన్ని తెచ్చారని కొనియాడారు.సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేసేలా కాంగ్రెస్ నేతలు కృషి చేయాలని లక్ష్మారెడ్డి కోరారు.ఈకార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు సహా అన్ని విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com